17-09Pg1exHMNWJQEBPR:Layout 1 1/1/02 6:48 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

17-9-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 229, పేజీలు : 10+6 వెల : 8.00

सत्यमेव जयते
राजस्थान सरकार

Rajasthan ranks second in the country with GDP growth rate of 11.04%

- In the 5 years of our government, the state GDP will increase by approximately Rs 6 lakh crores and touch Rs 15 lakh crores by the end of the financial year 2023-24.
- Our target is to take it by more than Rs 30 lakh crore by 2030.
- Till 25 years ago there were only 6 universities in Rajasthan. Today there are 92 universities and educational institutions such as IIT, IIM, IIIT, AIIMS, NIFT, FDDI are available for students.
- Our goal is to ensure the availability of remaining world class educational institutions by 2030, so that the students of Rajasthan can easily get all kinds of best education.

Our rate of progress is going 4 times faster

Till now more than 2 crore people have given their suggestions to accelerate it 10 times in every sector by 2030

You also share your important thoughts, so as to increase the pace of our progress

RAJASTHAN MISSION 2030

Pragati Ki Gati Ab 10 Guna

SCAN

Log on here

mission2030.rajasthan.gov.in





శనివారం నిడదవోలులో కాపునేస్తం కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సిఎం జగన్

# చట్టం అందరికీ ఒక్కటే

≫ వరకు, సుమారు రూ. 2029 కోట్ల ఆర్థికసాయం చేసినట్లైయ్యింది. ఈ ఒక్క పథకం ద్వారానే, ఇప్పటివరకు ప్రయోజనం పొందిన నా అక్క చెల్లెమ్మలు దాదాపు 4లక్షల మంది ఈ అక్క చెల్లెమ్మలు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడాలని, ఆర్థిక స్వావలంబన రావాలని, నాలుగో దఫా కూడా ఇవ్వడంతో ఇప్పటివరకు ఈ కార్యక్రమం ద్వారా రూ. 60వేలు ఇచ్చినట్లు అయ్యిందని తెలిపారు. రాష్ట్రంలో 45 సంవత్సరాల నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సులో అక్క చెల్లెమ్మల కోసం అమలు చేస్తున్న వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఇబిసి నేస్తం, వైఎస్సార్ కాపు నేస్తం.. కేవలం ఈ మూడు పథకాల ద్వారానే వారిలో 34.37 లక్షల మందికి ఈ పథకాలతో తోడుగా ఉన్నామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో ఏకంగా 12 శాతం కాపు సోదరులకు, అక్క చెల్లెమ్మలకే ఇచ్చామన్నారు. రాష్ట్రంలో మనందరి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు నవరత్నాల్లోని వివిధ పథకాలకు సంబంధించి, డిబిటి ద్వారా నా అక్క చెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతున్నాయన్నారు. ఎక్కడా లంచాలకు చోటు లేదన్నారు. వివక్షకు తావులేదన్నారు. కులం, మతం, రాజకీయాలు చివరకు ఏ పార్టీకి ఓటు వేశారన్నది కూడా చూడ్డం లేదని అన్నారు. నేరుగా బటన్ నొక్కి నా అక్క చెల్లెమ్మల ఖాతాల్లో నేరుగా రూ.2.31 లక్షల కోట్లు జమ చేయగా.. అందులో కాపులకు అందిన మొత్తం రూ. 22,333 కోట్లని జగన్ వివరించారు. ఇవే కాకుండా నాన్ డిబిటి పథకాలు, జగనన్న తోడు, గోరుముద్ద, సంపూర్ణ పోషణ, విద్యాకానుక, 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌ల పంపిణీ, అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు విలువ, ఒక్కో ప్రాంతాన్ని బట్టి ఇంటి స్థలం విలువ మారుతుందన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఒక్కో ఇంటి స్థలం విలువ కనీసం రూ. 5లక్షలు అనుకుంటే.. ఈ నాన్ డిబిటి పథకాలను కూడా పరిగణలోకి తీసుకుంటే, కేవలం వీటి ద్వారా నా కాపు అక్క చెల్లెమ్మలు, వారి కుటుంబాలకు కలిగిన లబ్ధి మరో రూ. 16,914 కోట్లన్నారు. ఆలోచన చేయండి మరి, గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో మనం ఖర్చు చేసిన రూ. 39,247 కోట్లలో కనీసం 10శాతం కూడా ఇచ్చిన పరిస్థితులు లేవన్నారు. గత ప్రభుత్వం కాపుల్ని మంజునాథ కమీషన్ పేరిట చేసినది ఒక మోసమైతే.. కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఈబీసీ రిజర్వేషన్లలో భాగాన్ని పంచడం సాధ్యం కాదని తెలిసి కూడా చేసినది మరో మోసమన్నారు. అలాంటి మోసాలు మన ప్రభుత్వం చేయలేదన్నారు. మీ బిడ్డ ఎప్పుడూ మోసం చేయబోదన్నారు.

**చట్టం ఎవరికైనా ఒక్కటే..**

ఆలోచన చేయమని మిమ్మల్ని కోరుతున్నాను. దురదృష్టమేమిటంటే.. ఎన్నో దొంగతనాలు చేసినా, ఎంత దోపిడీ చేసినా, ఎన్ని వెన్నుపోట్లు పొడిచినా చంద్రబాబు నాయుడు అనే వ్యక్తిని రక్షించుకునేందుకు పలుకుబడి కల్గిన తన దొంగల ముఠా సభ్యులు ఉన్నారు కానీ.. చట్టం ఎవరికైనా ఒకటే అని చెప్పే వారు మాత్రం ఇంతకాలం లేరన్నారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'జమిలి'ని ఒప్పుకోం!

≫ కాశ్మీర్‌లో పరిస్థితులు నానాటికి దిగజారిపోతున్నాయని ఆవేదన చెందారు. చైనా దళాలు భారతభూభాగాల్లో తిష్టవేసి వెనక్కి పోవడంలేదని ఆవేదన చెందారు. 2020 జూన్ 19న మోదీ వ్యాఖ్యలతో చైనా మరింత రెచ్చిపోతున్నదని ఆయన వ్యాఖ్యానించారు. ద్రవ్యోల్బణం,నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి దేశ వృద్ధిరేటు తగ్గిపోయిందని ఆయన తెలిపారు. ఏడునెలలుగా ఎగుమతులు భారీగా తగ్గిపోయి తీవ్ర ఆర్థిక సంక్షోభం నెలకొనే పరిస్థితులు దాపురిస్తున్నాయని ఆయన ఆవేదన చెందారు. ఇండియా కూటమి బలోపేతం చేయడానికి చర్చ జరిగిందని తెలిపారు. సీట్ల సర్దుబాటు అంశం కూడా ఆలోచనలు చేశామని తెలిపారు. ఐదు రాష్ట్రాలలో జరుగబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌కు అనుకూల వాతావర్ణం వుందని ఆయన తెలిపారు. సనాతన ధర్మంపై ఏలాంటి చర్చ జరగలేదని చిదంబరం తెలిపారు. ఎలాంటి వివాదాల జోలికి కాంగ్రెస్ వెళ్ళడానికి సిద్దంగాలేదని మేం అన్ని మతాలను గౌరవిస్తాం అని ఆయన సమాధానం ఇచ్చారు.

**సిడబ్ల్యుసిలో మూడు సంతాప తీర్మానాలు**

సిడబ్ల్యుసిలో కేరళ కాంగ్రెస్ నేత ఊమెన్‌చాందీ మృతికి సంతాపంగా తీర్మానం చేయడంతో పాటు మణిపూర్ హిమాచల్ ప్రదేశ్ లో చనిపోయిన సాధారణ ప్రజలకు సంతాపంతెలియజేస్తూ తీర్మానాలు చేశారు. హిమాచల్ ప్రదేశ్ ప్రకృతి విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిడబ్ల్యుసి తీర్మానం చేసింది. మణిపూర్ జాతుల వైషమ్యాలతో మృతి చెందిన వందలాది మంది సాధారణ పౌరుల మృతి బాధకరమని కాంగ్రెస్ అభిప్రాయపడింది.

మే నెల నుంచి నేటికి మణిపూర్‌లో తీవ్రంగా జాతివైషమ్యాలతో రాజ్యాంగ సంక్షోభంలో వుందని ఆవేదన చిదంబరం వ్యక్తం చేశారు. మణిపూర్‌కు ప్రధానమంత్రి వచ్చేందుకు కనీసం కొన్ని గంటలు కూడా సమయం దొరకడంలేదని ఎద్దేవచేశారు.

# నేడు అంకురార్పణ

≫ సాయంత్రం ఆలయం నుంచి సేనాధిపతి విశ్వక్సేనులవారు ఛత్రఛామర మంగళవాయిద్యాల నడుమ బయలుదేరి ఆలయా నికి నైరుతిదిశలో వసంతమండపంలో అర్చకులు భూదేవిని పూజించి,మృత్తికను సేకరించి మళ్లీ ఊరే గింపుగా ఆలయానికి చేరుకుంటారు. "మృత్సం గ్రహణం"తో అలా తెచ్చిన మట్టిలో నవధాన్యాలను ఆరోపింప జేస్తారు. దీన్నే 'అంకురార్పణ'అంటారు.

**రేపు ధ్వజారోహణం:**

'నభూతోనభవిష్యతి' అనేలా తొమ్మిదిరోజులు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు సకలదేవతలనూ ఆహ్వానిస్తూ, స్వామివారి వాహనం గరుడుని చిత్రాన్ని కొత్త పసుపు వస్త్రంపై చిత్రీకరి స్తారు. దీన్ని ధ్వజస్తంభంమీదకు కట్టేందుకు నూలుతో చేసిన కొడితాడును సిద్ధంచేస్తారు. ఉత్సవమూర్తులు శ్రీదేవి భూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో మీనలగ్నంలో కొడితాడుకట్టి నూతన కేతాన్ని వేదపండితులు, ఆలయ అర్చకులు వేదమంత్రాలతో, మంగళవాయిద్యాల నడుమ బంగారుధ్వజ స్తంభంపై ఎగురవేస్తారు. ఈ ధ్వజారోహణం సందర్భంగా ముద్గలాన్నం (పెసరపులగం)నివేదిస్తారు. ఈ ప్రసాదాన్ని స్వీకరిస్తే సంతానాన్ని కోరేవారికి సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. బంగారుధ్వజంపై ఆకాశానికెగసిన గరుడుడు బ్రహ్మోత్సవాలకు రావాలంటూ సకలసపరివార దేవతలను, భక్తులను ఆహ్వానిస్తారు.

# బిజెపికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలి

## ఇండియా కూటమితో పనిచేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సోనియా పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 16,ప్రభాతవార్త:** బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమితో కలిసి ఐక్యంగా పోరాడాలని మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ అన్నారు. శనివారం తాజ్‌కృష్ణ హోటల్ జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికలు, ఇండియా కూటమిలో సీట్ల సర్దు బాటు అంశంలో అంతర్గత సమావేశంలో నిర్ణయించుకుందామని తెలిపారు. పార్లమెంటు సమావేశంలో తాను సూచించిన తొమ్మిది అంశాలపై ప్రధాని ముందుగా పరిగణ తీసుకొని చర్చ జరుపాలని ఆమెకోరారు. దేశంలో సమాఖ్య స్ఫూర్తి పూర్తిగా దెబ్బతింటుందని ఇది దేశ సమగ్రతకు ఇబ్బంది కలిగించుతుందని అన్నారు. కాశ్మీర్‌లో పరిస్థితులు దుర్భరంగా మారినాయని అన్నారు. ఎన్నికల సంస్కరణ పేరుతో దేశంలో కేంద్రీకరణ రాజకీయాలకు ఆజ్యంపోస్తున్నారని రాష్ట్రాల హక్కులు హరించడం సరికాదని అన్నారు.



శనివారం హైదరాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు. చిత్రంలో కిషన్ రెడ్డి ఉన్నారు.

# అందుబాటులోకి వచ్చిన ఐదు నూతన వైద్య కళాశాలలు

**విజయవాడ,సెప్టెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో వైద్యవిద్యరంగ చరి త్రలో అద్భుతాన్నిసాధించింది.నూతనంగా ప్రభుత్వ పరంగా 17 వైద్య కళాశాలలను ఏర్పాటుకు కార్యచరణ చేపట్టింది.ఇందుకోసం రూ.8480కోట్లు వ్యయం చేసేందుకు కార్యచరణ ప్రణాళికను ప్రక టించారు సిఎం జగన్మోహనరెడ్డి ఆదిశలో జిల్లాకు ఒక్కటి అంటే పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో తప్పనరిగా ఒక వైద్యకళాశాల,అనుసంధాన బోధనా స్పత్రి ఉండే విధంగా చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా 12 కళాశాలలు నిర్మాణం దాదాపు పూర్తి కావొచ్చింది.అయిదు కళాశాలలు నిర్మాణం పూర్తి చేసుకుని ఈ ఏడాది అంటే 2023-24 విద్యాసంవత్సరం నుంచి తరగతులు అందుబాటులోకి వచ్చాయి.వచ్చే విద్యాసంవత్సరం నుంచి మరో 7 కళాశాలలు అందుబాటులోకి వస్తాయి.వీటి ప్రారంభానికి సాంకేతిక అనుమతి మాత్రమే రావాల్సివుంది.ప్రస్తుతమున్న 11 వైద్య కళాశాలతో కలిపి వచ్చిన 5 కళాశాలలు అందుబాటులోకి వచ్చాయి.దీంతో 16 వైద్యకళాశాలలు విద్యార్దులకు అందుబాటులో ఉంటాయి.విజయనగరం మెడికల్ కాలేజీ సీఎం జగన్ నిన్న ప్రారంభించారు. అదే ప్రాంగణం నుంచి రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్టణం, నంద్యాలలో వైద్యకళాశాలలును వర్చువల్ తరహాలో ప్రారంభించారు.ఇప్పటి వరకు ఏపీలోని వైద్య కళాశాలల్లో 2185 సీట్లు అందుబాటులో ఉన్నాయి,కొత్త కాలేజీల రాకతో వైద్యకళాశాలల సీట్ల సంఖ్య 4735కిచేరుతుందని సిఎం జగన్ తెలిపారు.ఈ వైద్యకళాశాలలతో మారుమూల ప్రాంతాలతో పాటు గిరిజన ఆవాశితాలకు వైద్య, ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.వైద్య కళాశాలతో పాటు 18 నర్సింగ్ కాలేజీలు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం సర్వంసన్నద్ధం చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపిన వివరాలను అనుసరించి రాష్ట్రంలో రానున్న రోజుల్లో మరో 2737పీజీ సీట్లు వైద్య కళాశాలల్లో అందుబాటులోకి వస్తాయి.10,032 గ్రామీణ ఆరోగ్యకేంద్రాలు(విలేజీ క్లినిక్కులు) కుడా ఏర్పాటు చేసారు.గ్రామ స్దాయిలో ఆశా వర్కర్లతో వైద్యసేవలు విస్తృతం చేసారు.ప్రతి మండలానికి ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటు గ్రామాల్లోనే ఉచిత వైద్యం అందించేలా సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చారు.గ్రామస్దాయిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి వచ్చింది.గతంతో పోలిస్తే వైద్యానికి ప్రభుత్వం భారీగా వ్యయం చేస్తోంది. ఆరోగ్యశ్రీ సేవలు 3,255 ప్రొసిజర్స్‌కు విస్తరించామన్నారు. పేద వారికి మంచి వైద్యం అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాలను అమలు చేస్తోంది.ఇక ప్రతి దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు అందే విధంగా ఏపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షణను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఇలా సర్వే నివేదికలను అందించిన రోగులకు ఈ నెల 30 నుంచి జరిగే జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాల్లో తగిన వైద్యసేవలు,ఆరోగ్యశ్రీపథకం వర్తింపు,ఆరోగ్య ఆసరా వర్తింపు వంటి కార్యక్ర

# రూ.1153.2 కోట్లు

≫ కర్మాగారాల్లో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు.దానిపై ఆధారపడిన వారికి ఉపాధి కూడా లభిస్తోందన్నారు.అంతేకాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సమగ్ర సర్వేకోసం తీసుకుని వస్తున్న శాండ్ స్టోన్స్‌ను కూడా నిలిపివేస్తున్నామన్నారు.దీనితో పాటు బయట నుంచి ట్రేడర్ల ద్వారా సర్వే రాళ్ల కొనుగోళ్లను కూడా నిలిపివేస్తున్నామన్నారు. ఈ యూనిట్లు నుంచి ఇప్పటి వరకు 45,03 లక్షల సర్వేరాళ్లను సరఫరా చేసారన్నారు. ఇందుకుగాను రూ.1153.2 కోట్లు సంఫరాదారులకు చెల్లించామన్నారు. రాళ్ల రవాణా కోసం రూ.63.8కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.అలాగే 7.22లక్షల శాండ్‌స్టోన్‌ల కొనుగోలుకు రూ.35.7 కోట్లును చెల్లించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మైన్స్ ప్రత్యేక గోపాలకృష్ణ దివ్వేది,డీఎంజీ విజి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తుల ర్యాలీ

≫ అభివృద్ధి చేసిన విజనరీ, భారతదేశానికి ఐటీని తెచ్చిన దార్శనికుడు, నీతి నిజాయితీగా రాష్ట్ర ప్రజల కోసం కష్టపడిన చంద్రబాబు లాంటి సీనియర్ నాయకుడిని ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేయడం అక్రమమన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చంద్రబాబు తప్పు చేయలేదని యావత్ దేశం నమ్ముతోందన్నారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు రోడ్ల మీదకు వచ్చి చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తున్నారని బ్రాహ్మణి అన్నారు. మీడియాతో మాట్లాడిన అనంతరం శ్యామలాపురం రామాలయం జంక్షన్ వద్ద నున్న సీతారాముల దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి ర్యాలీని ముగించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, గన్ని కృష్ణ, ఆదిరెడ్డి వాసు, ఆదిరెడ్డి అప్పారావు, రాజమహేంద్రవరం టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి గుర్తింపు

≫ భారతదేశ చరిత్రలో ఇప్పటి వరకు దేశంలోని ఏ గ్రామంలోను పూర్తి స్థాయి రీసర్వే జరుగలేదన్నారు.ఇప్పటికి అన్ని రాష్ట్రాల్లోని గ్రామాలు, పట్టణాల్లో బ్రిటీష్ వాళ్ల రూపొందించిన రికార్డులే ఉన్నాయి. తొలిసారిగా మన రాష్ట్రంలోనే నాలుగువేల గ్రామాల్లో రీసర్వే పూర్తవడంతో అక్కడ డిజిటల్ రెవెన్యూ రికార్డులు అందుబాటులోకి వచ్చాయి. ఈ కొత్త రికార్డులు ఆధారంగానే ఇకపై భూములు వ్యవహారాలు జరుగనున్నాయి. రీసర్వేలో భాగంగా ఆర్థో రెక్టిఫైడ్ ఇమేజ్‌లు తయారు చేయడానికి విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లు వినియోగిస్తున్న మొదటి రాష్ట్రం మనదే కావడం విశేషం. ఎన్టీఆర్(కృష్ణా) జిల్లా జగ్గయ్యపేట మండలంలో అనుమంచిపల్లి దగ్గరలో జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష పథకాన్ని 2020 డిసెంబరు 21 ప్రారంభించారు.ఆ తరువాత కరోనా రావడంతో కొంత ఆలస్యమైనా ఆ తరువాత శరవేగంగా ఈ కార్యక్రమం జరుగుతుంది. విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లు, కంటిన్యూయస్లీ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్లు,రోవర్లు వంటి అత్యాధునిక సర్వే టెక్నాలజీలను ఉపయోగించి దాదాపు 100 ఏళ్ల తరువాత సమగ్ర రీసర్వేను చేపట్టారు.సర్వే తరువాత రైతులకు భూహక్కు పత్రాలివ్వడం, ఆ భూములకు భద్రత నిర్ధారించడం, భూరక్ష సర్వే రాళ్ల ఖర్చు మొత్తాన్నీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది.సర్వే తరువాత భూముల రికార్డులను 10 సెంటీమీటర్లు కచ్చితత్వంతో కొలచి తయారు చేస్తారు.భూయాజమానులకు భూకమత పటం, గ్రామపటం,భూహక్కు పత్రం వంటి రికార్డులను జిపిఎస్ కో-ఆర్డినేటర్లు, ఐడీ నెంబరు, క్యూఆర్‌కోడ్‌తో ఇస్తారు. గ్రామంలోని స్థలాలు, అర్బన్ ప్రాంతాల్లోని భూములను కుడా మొదటిసారి సర్వేచేసి యాజమానులకు యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నారు.భూమి రికార్డులు ట్యాంపరింగ్‌కి అవకాశం ఉండదు,భూ యాజమానికి తెలియకుండా భూమి రికార్డులో ఏ మార్పులు జరిగే అవకాశం ఉండదు. డబుల్ రిజిస్ట్రేషన్లుకు ఆస్కారం ఉండదు. గ్రామ సచివాలయాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా పనిచేస్తాయి. ఎప్పటికప్పుడు భూమి రికార్డులు అప్‌డేట్ అవుతాయి. రిజిస్ట్రేషన్‌కు ముందే మ్యూటేషన్,పట్టా సబ్ డివిజన్ జరుగుతుంది.రీ సర్వేకు హాజరుకాలేని వారికి వాట్సాప్ వీడియోకాలన్, జూమ ఇతర వీడియో ఇంటరాక్టివ్ టెక్నాలజీల ద్వారా రీసర్వే బృందాలు వారి స్టేట్‌మెంట్లును రికార్డు చేస్తున్నాయి.

# పార్లమెంటులో నినదించండి

≫ సమావేశం నిర్వహించారు. టిడిపి ఎంపీలు కేశినేని శ్రీనివాస్(నాని), కింజరపు రామ్మోహన్‌నాయుడు, గల్లా జయదేవ్.కనకమేడల రవీంద్రకుమార్ పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముందు లోకేష్ మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ చంద్రబాబునాయుడిపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయించడం ద్వారా తన పతనాన్ని తానే ఆహ్వానించుకున్నాడన్నారు.ఆయన సైకోయిజానికి జనం గట్టిగా బుద్ధిచెబుతారన్నారు.వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ,లోక్‌సభ స్థానాల్లో విజయం తమదేనన్నారు.జగన్ పార్టీని వ్యతిరేకించే పార్టీలు టిడిపి-జనసేనతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.తమతో కలిసి వచ్చే ప్రతి పార్టీకి స్వాగతం పలుకుతున్నామన్నారు. సిఎం జగన్ అవినీతిపై ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదన్నారు. ఆయనపై ఉన్న సిబిఐ, ఇడి కేసులు విచారణ చాలా నిధానంగా సాగుతొందన్నారు. చంద్రబాబు అరెస్ట్ టిడిపి ప్రచారంలో ఓ స్పీడ్ బ్రేకరుగా పరిగణిస్తున్నామన్నారు. జగన్ గద్దె దిగడం ఖాయమన్నారు.ప్రజా ఉద్యమాలను నియంత్రించాలని జగన్ ప్రయత్నిస్తే తమ ప్రతిఘటన అనుహ్యంగా ఉంటుందన్నారు.ఎన్నికలకు ముందే జగన్‌కు గట్టి గుణపాఠం చెబుతామన్నారు.చంద్రబాబుపై ఆధారాలు లేకుండా కేసు పెట్టిన అంశాన్ని జాతీయ పార్టీల దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.

## వారం - వర్జ్యం

**17-9-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
విదియ ఉ.11.09; హస్త ఉ.10.02
వర్జ్యం: సా.6.43-8.28
దుర్ముహూర్తం: సా.4.29-5.18
శుభ సమయం: ఉ.7.30-8.30
రాహుకాలం: సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఉద్యోగులు హోదాలు పొందుతారు.

**వృషభం:** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. వ్యవహారాలు సకాలంలో పూర్తి.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు. రుణ వత్తిడులు తొలగి ఊరట చెందుతారు.

**కర్కాటకం:** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**సింహం:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు.

**కన్య:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. ఆదాయం తగ్గుతుంది.

**తుల:** చిన్ననాటి మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విరోధాలు తొలగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. కొత్త విషయాలు తెలుసుకుంటారు.

**మకరం:** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**కుంభం:** దూర ప్రయాణాలు లాభిస్తాయి. వివాదాలకు దూరంగా ఉండండి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:16/09/23

| DAY - SINGAM SERIES Dr No:204 | DAY - KUIL SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 689927 | 1st Prize Rs.100000/- 219492 |
| 2nd Prize Rs.7000/- 08879 | 2nd Prize Rs.7000/- 76706 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00258 15615 46755 47705 58638 | 04879 20861 35593 40513 43806 |
| 73339 75356 79273 80665 88124 | 63854 78750 81091 88522 95289 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0649 1694 2148 2230 2826 6112 6153 | 0882 2156 2565 3290 4385 4690 8094 |
| 8222 8315 8671 | 8382 9509 9902 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0473 0680 2624 3925 4103 5149 7387 | 0454 0783 2030 4189 4842 5752 5805 |
| 8199 8725 8958 | 6544 7602 8804 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0081 1474 4088 4903 6285 8154 9652 | 0168 1486 3244 4709 6174 7367 9175 |
| 0196 1841 4090 4911 6374 8217 9681 | 0202 1579 3347 4844 6197 7677 9193 |
| 0327 1859 4211 5466 6414 8472 9688 | 0249 1658 3430 4904 6375 7717 9338 |
| 0328 1900 4215 5514 6502 8526 9713 | 0252 1675 3447 4990 6391 7904 9382 |
| 0340 2010 4341 5648 6571 8719 9721 | 0283 1683 3599 5071 6450 8217 9412 |
| 0454 2244 4426 5669 6580 8912 9723 | 0299 2158 3625 5075 6559 8227 9427 |
| 0459 2367 4456 5749 6690 8956 9764 | 0406 2271 3722 5157 6569 8319 9547 |
| 0569 2831 4555 5769 6821 8991 9794 | 0506 2296 3740 5288 6594 8465 9656 |
| 0736 3021 4592 5772 6834 9007 9836 | 0903 2605 3811 5391 6662 8467 9772 |
| 0869 3168 4612 5870 6998 9050 9906 | 0991 2793 3945 5510 6826 8473 9952 |
| 0891 3187 4643 5987 7051 9126 | 1041 2933 4201 5513 6869 8502 |
| 0939 3472 4690 5990 7346 9412 | 1059 2957 4222 5600 6945 8684 |
| 1093 3531 4704 6143 7577 9440 | 1312 3031 4260 5650 6986 8989 |
| 1375 3857 4739 6149 7753 9552 | 1385 3092 4267 5669 7105 8990 |
| 1472 4062 4785 6248 7857 9560 | 1437 3203 4282 6097 7184 9082 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:16/09/23

| DAY - ROSA SERIES Dr No:204 | DAY - DEAR SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 163610 | 1st Prize Rs.100000/- 248213 |
| 2nd Prize Rs.7000/- 85053 | 2nd Prize Rs.7000/- 36269 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22821 26614 41973 42724 46332 | 01507 03099 13792 26117 40653 |
| 48354 67658 75920 76587 97409 | 65918 77734 83848 92931 98259 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0029 1424 1784 2245 4585 4643 5399 | 0357 0787 0980 0985 0994 2030 6466 |
| 7266 7803 9199 | 7445 8164 9729 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0111 1890 1917 2424 3298 3938 4328 | 0474 0881 1744 4894 5821 5850 6417 |
| 7010 8579 9711 | 6830 8217 9159 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1240 3231 4298 6006 7616 8843 | 0259 2110 3498 5121 6489 7473 9036 |
| 0064 1291 3273 4312 6058 7627 8894 | 0315 2161 3578 5127 6495 7514 9086 |
| 0153 1322 3291 4323 6070 7761 8954 | 0332 2171 3805 5219 6832 7533 9163 |
| 0161 1352 3359 4439 6101 7787 8989 | 0363 2264 3944 5251 6915 7649 9347 |
| 0192 1395 3398 4857 6261 7797 9279 | 0621 2346 4024 5281 6971 7713 9367 |
| 0274 1497 3423 4861 6414 7798 9570 | 0793 2440 4162 5366 7194 7764 9439 |
| 0472 1756 3479 4949 6625 7812 9758 | 0828 2474 4248 5470 7195 7883 9742 |
| 0490 1904 3732 5180 6790 8036 9806 | 1287 2480 4272 5509 7284 7926 9791 |
| 0676 2182 3802 5301 6823 8181 9815 | 1381 2526 4360 5557 7294 7947 9814 |
| 0714 2234 3833 5461 7031 8237 9915 | 1701 2544 4361 5715 7333 8111 9943 |
| 0835 2642 3917 5481 7048 8246 | 1939 2628 4391 5899 7366 8150 |
| 0907 2680 4196 5755 7106 8320 | 1941 2853 4485 6064 7388 8245 |
| 0976 2693 4231 5796 7314 8338 | 1962 2907 4559 6106 7390 8811 |
| 1013 2808 4235 5901 7445 8401 | 2013 3125 5024 6141 7395 8992 |
| 1182 3205 4238 5940 7497 8640 | 2035 3226 5043 6218 7400 9011 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:16/09/23

| DAY - THANGAM SERIES Dr No:204 | DAY - VAIRAM SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.100000/- 827100 | 1st Prize Rs.50000/- 728299 |
| 2nd Prize Rs.7000/- 60453 | 2nd Prize Rs.7000/- 46122 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10212 13445 19694 29705 35688 | 01306 27231 39248 43172 54996 |
| 46692 50330 80107 83850 91058 | 57142 65199 75615 79966 81111 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0738 1583 1632 2134 4689 5020 6717 | 0214 0378 0924 3652 4913 6039 7002 |
| 7443 8021 8956 | 8692 8897 9822 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0222 0290 2234 3364 3571 4041 4336 | 0119 1341 1465 2795 4673 5057 5627 |
| 5416 7444 8873 | 7972 8496 9899 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 2102 3863 5559 6769 8344 9176 | 0082 1261 3122 4727 6269 7639 8826 |
| 0123 2396 3890 5716 6790 8514 9226 | 0101 1319 3147 4758 6320 7721 8941 |
| 0467 2401 3939 5826 7062 8609 9265 | 0108 1362 3467 5023 6417 7736 9016 |
| 0570 2428 4011 5854 7075 8622 9319 | 0139 1895 3547 5094 6542 7750 9146 |
| 0727 2482 4023 5894 7076 8637 9402 | 0146 1936 3580 5097 6750 7769 9194 |
| 0730 2664 4030 6060 7274 8705 9493 | 0266 1999 3694 5098 6891 7789 9271 |
| 1174 2686 4081 6067 7290 8713 9503 | 0364 2066 3712 5406 6897 7883 9299 |
| 1289 2701 4635 6105 7430 8767 9589 | 0535 2198 3755 5423 6920 7932 9542 |
| 1335 2730 4724 6324 7631 8782 9728 | 0549 2251 3796 5424 6921 7963 9766 |
| 1378 2760 4905 6332 7639 8892 9953 | 0557 2339 3991 5441 7049 7983 9940 |
| 1394 3086 4917 6549 7708 8926 | 0723 2491 4022 5576 7233 8237 |
| 1526 3221 5233 6554 7710 8975 | 0769 2651 4109 5577 7386 8594 |
| 1932 3454 5447 6704 7822 9100 | 0780 2715 4417 5803 7530 8653 |
| 1937 3679 5492 6731 8079 9109 | 0987 2902 4657 5892 7578 8718 |
| 1984 3770 5514 6739 8294 9119 | 1228 3016 4679 6216 7632 8720 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:16/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:204 | DAY - MANI SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 782925 | 1st Prize Rs.50000/- 396870 |
| 2nd Prize Rs.7000/- 56393 | 2nd Prize Rs.7000/- 35101 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28690 33558 60571 73217 73803 | 00231 09262 25222 38511 53660 |
| 73978 76446 79243 82661 98010 | 61678 72034 78165 80845 88506 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0045 0866 3291 3532 3559 3693 5931 | 0086 0131 0546 2055 3332 4369 4605 |
| 6738 6907 9541 | 6025 8171 9074 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0279 0336 1997 2045 3476 4642 5073 | 1917 2078 2183 2251 7492 7606 7716 |
| 5738 5948 9734 | 8549 8612 9948 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0046 2139 3760 5304 6268 7453 8929 | 0111 2212 3762 4993 6723 8071 8956 |
| 0160 2195 4010 5370 6445 7508 9164 | 0202 2257 4010 5080 6821 8083 9068 |
| 0178 2275 4112 5375 6570 7528 9327 | 0223 2286 4045 5293 6950 8123 9093 |
| 0367 2448 4150 5393 6649 7610 9402 | 0230 2412 4154 5296 6999 8222 9147 |
| 0441 2733 4165 5438 6659 7617 9759 | 0375 2424 4269 5367 7015 8274 9499 |
| 0535 2815 4230 5606 6785 7642 9795 | 0691 2541 4279 5664 7173 8397 9627 |
| 0593 2816 4419 5619 6853 7658 9835 | 0908 2559 4416 5726 7238 8399 9655 |
| 0608 2821 4503 5699 6874 7706 9860 | 1341 2905 4458 5849 7632 8453 9916 |
| 0828 2959 4543 5701 6932 7749 9904 | 1406 2938 4482 5872 7718 8522 9949 |
| 0924 3175 4822 5757 6975 8013 9913 | 1489 2958 4692 6049 7737 8536 9985 |
| 1402 3306 5065 5902 6996 8140 | 1667 3284 4811 6077 7803 8645 |
| 1832 3506 5132 5904 6998 8218 | 1689 3317 4828 6168 7811 8760 |
| 1891 3721 5152 6000 7019 8234 | 1782 3522 4843 6200 7864 8811 |
| 1980 3740 5186 6057 7057 8430 | 2094 3609 4875 6390 7879 8833 |
| 2059 3756 5231 6193 7141 8646 | 2170 3616 4899 6407 7945 8875 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:16/09/23

| DAY - KUMARAN SERIES Dr No:204 | DAY - VISHNU SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.50000/- 172207 | 1st Prize Rs.50000/- 843418 |
| 2nd Prize Rs.7000/- 79309 | 2nd Prize Rs.7000/- 65532 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10546 58186 61985 63034 63615 | 12862 20844 26876 27669 27870 |
| 65812 74191 85611 89634 96134 | 58937 59578 62966 72454 88047 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2747 3152 4406 5087 5658 5928 6480 | 0896 1602 1604 3504 4054 6538 7419 |
| 7201 7375 7630 | 8026 8993 9077 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0285 1349 1735 1873 3180 3851 3874 | 0798 2080 3288 3907 4141 4339 4378 |
| 4504 6330 6599 | 5939 8133 9109 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0080 1337 2804 4364 6086 7221 9545 | 0017 1334 3486 4641 6102 7183 9094 |
| 0102 1387 2940 4399 6161 7295 9550 | 0176 1418 3522 4686 6153 7644 9096 |
| 0156 1391 2949 4583 6248 7720 9564 | 0232 1659 3542 4698 6327 7697 9198 |
| 0299 1496 3043 4597 6357 7730 9697 | 0495 1772 3565 4832 6375 7736 9207 |
| 0438 1629 3157 4829 6566 8034 9791 | 0561 1942 3664 4991 6417 7780 9344 |
| 0832 1793 3232 4846 6613 8354 9808 | 0716 2033 3671 5306 6447 8097 9514 |
| 0897 1965 3350 5034 6665 8589 9852 | 0818 2129 3672 5334 6492 8198 9565 |
| 0954 2113 3478 5072 6831 8939 9865 | 0880 2201 3746 5466 6524 8204 9858 |
| 0984 2127 3705 5392 6873 8973 9890 | 0981 2390 3835 5602 6551 8399 9871 |
| 1006 2159 3739 5529 6881 9002 9984 | 1058 2396 3850 5799 6678 8472 9964 |
| 1155 2162 3864 5637 7044 9071 | 1062 2402 4097 5831 6814 8483 |
| 1211 2189 3912 5663 7057 9110 | 1130 2514 4360 5841 6986 8568 |
| 1245 2277 3933 5685 7172 9300 | 1193 2516 4399 6041 7009 8680 |
| 1278 2704 4010 5952 7207 9392 | 1233 2939 4494 6068 7017 8753 |
| 1327 2777 4084 5962 7214 9418 | 1270 3449 4598 6099 7126 8897 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:16/09/23

| SWARNALAXMI SERIES Dr No:204 | DAY - LION SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 153142 | 1st Prize Rs.50000/- 417134 |
| 2nd Prize Rs.7000/- 75789 | 2nd Prize Rs.7000/- 52973 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18224 29266 31321 31948 42723 | 17566 28287 28935 39521 41770 |
| 53409 64528 75406 86524 97306 | 63404 74595 85258 85556 96487 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0756 1543 2416 3732 5079 6917 7545 | 0133 1312 2623 3001 4116 4170 5612 |
| 7790 8251 8947 | 5898 7529 9975 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0365 0604 1457 4200 4343 4995 5155 | 1046 1499 2669 2777 4574 6758 6778 |
| 5681 8612 9068 | 7211 7785 8612 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1799 3743 5850 6711 7623 8556 | 0042 1297 3030 4073 6229 6834 8316 |
| 0379 1967 3774 5957 6743 7668 8837 | 0180 1311 3041 4147 6285 6919 8324 |
| 0383 2025 3824 6118 6887 7782 8908 | 0190 1533 3121 4191 6298 6960 8655 |
| 0392 2337 3837 6124 6936 7874 9033 | 0201 1565 3187 4382 6327 7003 8698 |
| 0451 2383 4171 6138 7106 8037 9105 | 0416 1744 3266 4593 6371 7045 8906 |
| 0457 2510 4229 6241 7168 8051 9172 | 0528 1821 3287 4696 6405 7140 9369 |
| 0639 2550 4385 6246 7201 8059 9355 | 0541 1857 3423 4739 6457 7141 9541 |
| 0707 2630 4387 6435 7285 8109 9364 | 0655 1977 3431 4755 6458 7187 9664 |
| 0882 2980 4517 6439 7408 8225 9542 | 0681 2008 3550 4771 6528 7497 9667 |
| 1062 3137 4731 6533 7411 8329 9802 | 0768 2538 3560 4816 6562 7635 9723 |
| 1091 3195 4826 6574 7443 8400 | 0893 2897 3624 4898 6578 7640 |
| 1233 3428 5036 6627 7474 8407 | 1079 2901 3665 5084 6706 7767 |
| 1303 3540 5088 6648 7554 8489 | 1190 2928 3695 5141 6771 7968 |
| 1438 3549 5097 6684 7565 8514 | 1261 2988 3747 5225 6790 7976 |
| 1621 3675 5224 6697 7602 8541 | 1276 3012 3910 5710 6828 7980 |

వాణిజ్ గత వారం పుస్తకాలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,

17-9-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 229, పేజీలు : 10+4 వెల : 8.00


బిజెపికి వ్యతిరేకంగా పోరాడాలి: సోనియా 2లో

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఖాయం: జిఎస్ చౌదరి 6లో

# చట్టం అందరికీ ఒక్కటే

## ● నిడదవోలు సభలో సిఎం జగన్ ● రాష్ట్ర వ్యాప్తంగా 3.57 లక్షల మందికి కాపునేస్తం కింద రూ. 537 కోట్లు ● నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి



శనివారం నిడదవోలులో కాపునేస్తం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా కాపు, ఒంటరి, బలిజ, తెలగ కులాలకు చెందిన అర్హులైన 3,57,844 మంది పేద అక్కచెల్లెమ్మలకు రూ.536.77 కోట్ల ఆర్థిక సాయాన్ని తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జూమ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు. మీ అందరి అప్యాయతలు, చక్కటి చిరునవ్వుల మధ్య ఈ రోజు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమానికి ఇక్కడ నుంచి శ్రీకారం చుడుతున్నామని, ఈ సందర్భంగా ఇక్కడకు వచ్చిన ప్రతీ అక్క, ప్రతీ చెల్లెమ్మకు, ప్రతీ సోదరుడికి, ప్రతీ స్నేహితుడికి, ప్రతీ అవ్వాతాతకు, మీ అందరి ప్రేమానురాగాలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ రోజు నా అక్క చెల్లెమ్మల కోసం ఇంకో మంచి కార్యక్రమం జరుగుతుంది. కాపు, తెలగ, ఒంటరి, బలిజ కులాలకు చెందిన నా అక్క చెల్లెమ్మల్లో, 45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల మధ్య ఉన్న పేదలైన వారికి ఏటా రూ.15వేలు చొప్పున, అదే అక్క చెల్లెమ్మలకు వరుసగా 5 ఏళ్ల పాటు మొత్తంగా రూ.75వేల ఆర్థిక సాయం చేసే వైఎస్సార్ కాపు నేస్తం పథకం అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకంలో వరుసగా నాలుగో ఏడాది ఈ రోజు ఈ కార్యక్రమంతో నేరుగా బటన్ నొక్కి, 3,57,844 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో రూ. 536.77 కోట్లు నేరుగా జమ చేస్తున్నామన్నారు.
ఎక్కడా లంచాలు లేవని, వివక్ష లేదని, మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడన్నారు. నా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ అవుతున్నాయన్నారు. ఈరోజు ఇస్తున్న మొత్తంతో కలిపి వైఎస్సార్ కాపు నేస్తం పథకంలో ఇప్పటి ≫2



శనివారం ఢిల్లీలో జరిగిన టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నారా లోకేష్, రామ్మోహన్ నాయుడు తదితరులు

# జగన్ అరాచక పాలనపై పార్లమెంటులో నినదించండి

## టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో లోకేష్

### చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించడాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లండి

**విజయవాడ,సెప్టెంబరు16, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో జగన్ అరాచక పాలన, రాజకీయ కక్ష సాధింపు చర్యలు,విపక్షనేత చంద్రబాబుపై అక్రమ కేసు బనాయింపు,అరెస్ట్,రిమాండ్ తదితరంశాలపై పార్లమెంటు ఉభయ సభలో కీలకంగా ప్రస్తావించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆదేశించారు. ఢిల్లీలో శనివారం ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎపిలో అత్యంత దారుణంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. నేరాభియోగాలకు ఆధారాలు లేకుండా స్కిల్స్ స్కామ్‌లో తమనేత చంద్రబాబును ఇరికించి జైలుకు పంపినతీరు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. బాబు అరెస్ట్ అనంతర పరిణామాలు,ప్రజా నిరసనను రాష్ట్ర ప్రభుత్వం అణచివేస్తోందన్నారు.ఈ వ్యవహారాన్ని తీవ్ర స్థాయిలో పార్లమెంట్‌లో ప్రస్తావించాలన్నారు. పార్లమెంటులో ఇతర పక్షాల మద్దతును కూడగట్టుకుని ఈ అంశంపై చర్చించాలని ఎంపీలకు మార్గదర్శనం చేసారు. సెప్టెంబరు 18 నుంచి 22 వరకు పార్లమెంటు సమావేశాలు అయిదు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి,ఈ నేపథ్యంలో లోకేష్ టిడిపి పార్లమెంటరీ పార్టీ ≫2



శనివారం హైదరాబాద్‌లో జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్, వేణుగోపాల్ తదితరులు

# 'జమిలి'ని ఒప్పుకోం!

ఒకే దేశం-ఒకే ఎన్నికతో రాష్ట్రహక్కులు హరించడమే

తూర్పునుంచి పశ్చిమ దిశగా భారత్ జోడో యాత్ర-2

నానాటికి దిగజారుతున్న కాశ్మీర్ పరిస్థితి

సనాతన ధర్మానికి వ్యతిరేకం కాదు, వివాదాలకు వెళ్లం

సిడబ్ల్యుసి నిర్ణయాలను వెల్లడించిన చిదంబరం, జైరాం రమేష్

**హైదరాబాద్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** 'ఒకే దేశం- ఒకే ఎన్నిక'(జమిలి)తో రాష్ట్రాల హక్కుల అణిచివేసి హరించడమే అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి. చిదంబరం తెలిపారు. హైదరాబాద్ సిడబ్ల్యుసి వేదిక నుంచి విలేఖరులతో మాట్లాడుతూ 'ఒకే దేశం ఒకే ఎన్నిక 'ను కాంగ్రెస్ నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తుందని ఆయన ఖరాఖండిగా చెప్పారు. సమాఖ్య స్ఫూర్తిపై దాడి అని ఆయన అన్నారు. జమిలి ఎన్నికలు ఒక ఎండమావి అని ఆయన సూత్రీకరించారు. ఒకే దేశం ఒకే ఎన్నికల నిర్వహణ కోసం అనేక రాజ్యాంగ సవరణలు చేయాల్సి వుంటుందని ఇందుకు తగిన సంఖ్యాబలం అధికార పక్షంకు లేదని ఆయన వెల్లడించారు. దేశంలో సమాఖ్య స్ఫూర్తి ఒక క్రమపద్ధతిలో బలహీన పరిచే కుట్రలు జరుగుతున్నాయని రాష్ట్రాల అధికారులకు బాధ్యతలకు అడ్డకులు కల్పించి వాటి ఆదాయమార్గాలను ధ్వంసం చేసి వికేంద్రీకరణ నుంచి కేంద్రీకరణవైపు తీసుకెళ్లడానికి బిజెపి ఎత్తుగడ వేస్తున్నదని ఆరోపించారు. రాజ్యాంగలో పొందు పరిచిన సమాఖ్య స్ఫూర్తికి పెనుసవాలు ఉందని దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదపుటంచులో వుందని అన్నారు. చిదంబరం సిడబ్ల్యుసి ముసాయిదా తీర్మానాలపై జరుగుతున్న చర్చల సారాంశం వివరిస్తూ భారత్ జోడో యాత్ర -2 తూర్పు భారత దేశం నుంచి పశ్చిమ దిశగా రాహుల్ గాంధీ చేయాలనే అభ్యర్థన వచ్చిందని ఆ విషయం పరిశీలనలో వుందని చిదంబరం తెలిపారు. బిజెపి కేంద్రప్రభుత్వం కర్ణాటకలో బియ్యం పంపిణీకి సంబందించిన వాగ్దానం అమలు కాకుండా ఎఫ్‌సిఐ ద్వారా అడ్డంకులు కల్పిస్తున్నదని ఆరోపించారు. ≫2

# 45,03 లక్షల సర్వేరాళ్ల కోసం రూ.1153.2 కోట్లు

- మంత్రి పెద్దిరెడ్డి



**విజయవాడ.సెప్టెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని 305 కట్టింగ్, పాలిషింగ్ యూనిట్లకే జగనన్న భూహక్కు- భూరక్ష పథకం కోసం వినియోగించే సర్వేరాళ్లు ఆర్డర్లను ఇస్తున్నామని గనులు,ఇందన.పర్యావరణ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రకటించారు.సర్వేరాళ్ల సరఫరాపై గ్రానైట్ ఫ్యాక్టరీ నిర్వహకులతో మంత్రి పెద్దిరెడ్డి సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో గ్రానైట్ ఫ్యాక్టరీలకు అండగా నిలిచేందుకు సిఎం వైఎస్ జగన్ ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. సంక్షోభంలో కూరుకునిపోయిన గ్రానైట్ ఫ్యాక్టరీలకు చేయూతగా స్లాబ్ సిస్టమ్‌ను తీసుకుని వచ్చామన్నారు. వారికి విద్యుత్తు రాయితీలను కల్పించడం చేసామన్నారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన జగనన్న భూహక్కు-భూరక్షణ పథకం కోసం అవసరమైన సర్వేరాళ్లను కుడా గ్రానైట్ ఫ్యాక్టరీల నుంచే కొనుగోలు చేస్తున్నామన్నారు.తద్వారా నిరంతరం గ్రానైట్ ఫ్యాక్టరీలకు పని ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.సర్వేరాళ్ల తయారీ ఆర్డర్లును గ్రానైట్ ఫ్యాక్టరీలకే ఇవ్వడం వల్ల ఆయా ≫2

# హైదరాబాద్‌లో అమిత్‌షా

## పివి సింధు, బిజెపి నేతల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 16:** హైదరాబాద్ విమోచన దినోత్సవంలో పాల్గొనేందుకు బిజెపి అగ్ర నేత,కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా శనివారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దిగిన ఆయనకు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపీలు బండి సంజయ్, అర్వింద్, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి ఇతర బిజెపి నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్టు నుంచి జూబ్లీహిల్స్‌లోని గాయత్రిహిల్స్ సిఆర్‌పిఎఫ్ హెడ్ క్వార్టర్స్‌కు బయల్దేరారు. రాత్రికి సిఆర్‌పిఎఫ్ హెడ్ క్వార్టర్స్‌లో బస చేశారు. కాగా, సిఆర్‌పిఎఫ్ ఆఫీసర్స్ మెస్‌లోనే అమిత్‌షాతో ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ మేరకు అమిత్‌షా ట్వీట్ చేశారు. సింధు క్రీడాప్రతిభనుచూసి దేశం గర్విస్తోందన్నారు. ఆమె నిబద్ధత,కృషి అంకితభావం యువతరానికి స్ఫూర్తి అని అమిత్‌షా కొనియాడారు. తర్వాత తెలంగాణలోని బిజెపి ముఖ్య నేతలను తన వద్దకు పిలుపించుకున్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి,తరుణ్‌చుగ్ తదితరులు పాల్గొన్నారు. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

## పాఠకులకు గమనిక



నేడు ఆదివారం అనుబంధం బదులుగా వినాయక వ్రతకల్పం ప్రత్యేక సంచిక అందుకోండి.

-సర్క్యులేషన్ మేనేజర్



# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు నేడు అంకురార్పణ

**తిరుమల,సెప్టెంబరు16 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరునికి తొమ్మిదిరోజులు పాటు జరగన్నున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తొలి ఘట్టంగా అంకురార్పణ జరగనుంది. ఆదివారంసాయంత్రం 6గంటలకు స్వామివారి సేనాధిపతి విష్వక్సేనుడు ఆలయం లోపలనుంచి వెలుపలకు వస్తారు. అక్కడ నుండి సేనాధిపతి పర్యవేక్షణలో అంకురార్పణ కార్యక్రమం అరంభమవుతుంది. బ్రహ్మోత్సవాలు ప్రారంభానికి ముందురోజు ≫2



శనివారం రాత్రి రాజమహేంద్రవరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

# బాబుకు మద్దతుగా భారీ కొవ్వొత్తుల ర్యాలీ

## రాజమండ్రిలో తరలి వచ్చిన ప్రజలు

### ర్యాలీలో పాల్గొన్న భువనేశ్వరి, బ్రాహ్మణి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మహిళలు శనివారం సాయంత్రం భారీ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. రాజమహేంద్రవరం తిలక్ రోడ్డులోని సాయి బాబా ఆలయం నుండి శ్యామలానగర్ రామాలయం జంక్షన్ వరకు నిర్వహించిన ప్రదర్శనకు నగరం నలుమూలల నుంచి వేలాది మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. నగరానికి చెందిన మహిళలు, ప్రముఖులు, సామన్య ప్రజలు పెద్ద ఎత్తున హాజరై చంద్రబాబు నాయుడుకు సంఘీభావం తెలిపారు. చంద్రబాబు నాయుడుని తక్షణం విడుదల చేయాలంటూ నినాదాలతో నగర వీధులు హోరెత్తాయి. ర్యాలీ అనంతరం శ్యామలానగర్ రామాలయం వద్ద నారా బ్రాహ్మణి విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసిన రోజు భారతదేశ ప్రజాస్వామ్యానికి చీకటి రోజని అన్నారు. ఆయన 42సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన తెలుగు రాష్ట్రాలను ≫2

# భూముల సర్వేలో ఎపికి జాతీయ స్థాయి గుర్తింపు

## 4వేల గ్రామాల్లో అన్ని దశల సర్వే పూర్తి


### సర్వే పూర్తవడంతో 13 నోటిఫికేషన్లు జారీ



**విజయవాడ,సెప్టెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూముల సర్వేలో జాతీయ స్థాయిలో గుర్తింపును పొందింది. ఎపి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి(జగన్) కీలకాదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలో భూముల సమగ్ర సర్వే, భూరక్ష కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో అంతర్భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4వేల గ్రామాల్లో అన్ని దశలు సర్వే పూర్తయింది, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా రెండు దశల్లో నాలుగువేల గ్రామాల్లో సర్వే చేసారు. ఎక్కడిక్కడ సంచార న్యాయవిభాగాల ద్వారా భూవివాదాలను పరిష్కరిస్తూ, సచివాలయాల స్థాయిలో రిజిస్ట్రేషన్‌సేవలు అందుబాటులోకి తెచ్చారు. విస్తృతంగా డ్రోనుల సర్వే నిర్వహించారు. ఈ గ్రామాల్లో సర్వే పూర్తయినట్లు ల్యాండ్ సెటిల్మెంట్ శాఖ కమిషనర్ సిద్దార్థ జైన్ తెలిపారు. రాష్ట్రంలో రీసర్వే విజయవంతంగా జరుగుతుందన్నారు. భూమికి సంబంధించిన అన్ని సేవలు ఏకీకృతమై ఒకే డెస్క్ వ్యవస్థలోకి వస్తున్నాయి, గ్రామ సచివాలయంలో సమీకృత సర్వే, రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ సేవలను దేశంలోనే మొదటి సారి అందిస్తున్నామన్నారు. మన రీసర్వే ప్రాజెక్ట్ అనేక రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తోంది. ముస్సోరిలోని లల్‌బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ మన అధికారులతో ఇతర రాష్ట్రాల్లో రీసర్వే శిక్షణలు ఏర్పాటు చేస్తోందన్నారు.నాలుగువేల గ్రామాల్లో సర్వే పూర్తవడంతో 13 నోటిఫికేషన్లు కూడా జారీ చేసారు.ఆయా గ్రామాల్లో అక్కడ కొత్త రెవెన్యూ రికార్డులు అందుబాటులోకి వచ్చాయి. ≫2

## అందుబాటులోకి వచ్చిన ఐదు నూతన వైద్య కళాశాలలు 2లో

కొత్త ఆయుధాలైతే వచ్చాయిగానీ... వాటిని ఎలా వాడాలో నిజాం సైన్యానికి తెలియ లేదు. శిక్షణ ఇచ్చే సమయంకూడా లేకపోయింది. అప్పటికే భారత సైన్యం ముప్పేట దూసుకు రావటం వల్ల నిజాం సైన్యంస్వల్ప ప్రతిఘటనతో లొంగిపోయింది. 1948 ఆగస్టు 9నటైమ్స్ ఆఫ్ లండన్‌లో వచ్చిన వార్త ప్రకారం హైదరాబాద్ నిజాం రాజు 40వేల సైన్యాన్ని, ఆయుధాలను సమకూర్చుకుంది. దీంతో నిజాంపై భారత ప్రభుత్వం సైనిక చర్యకుదిగింది. కేంద్ర ప్రభుత్వం నడుం కట్టింది. 1948 సెప్టెంబర్ 13న హైదరాబాద్‌పై పోలీస్ చర్య మొదలైంది. దీనికి ఆపరేషన్ పోలో అని పేరు పెట్టారు. గోడ్డాన్ ప్లాన్ అని కూడా అంటారు. మేజర్ జనరల్ జెఎన్ చౌదరి నాయ కత్వంలో భారత సైన్యం మూడు వైపులనుంచి హైదరాబాద్‌ను ముట్టడించింది. 1948 సెప్టెంబర్ 17న నిజాం





లొంగిపోయాడు. పోలీసు చర్య ఐదు రోజుల్లో ముగిసింది. 1373 మంది రజాకార్లు హతమయ్యారు. మరో 1911 మంది బందీలుగా పట్టుబడ్డారు. హైదరాబాద్ సైన్యంలో 807 మంది చనిపోగా, 1647 మంది పట్టుబట్టారు. భారత సైన్యం10మందిసైనికులను కోల్పోయింది. రజాకార్ల నాయకుడు ఖాసింరజ్వీ అరెస్ట్ అయ్యారు. తర్వాత కొన్నాళ్లు భారతదేశంలో జైలు జీవితం గడిపి, విడుదలయ్యాక పాకిస్థాన్‌వెళ్లి స్థిరపడ్డారు. కొన్నాళ్లకుఅక్కడే అనామకుడిలా మరణించాడు. సెప్టెంబర్ 23న భద్రతాసమితిలో తనఫిర్యాదును నిజాం ఉపసంహరించుకున్నాడు. హైదరాబాద్ భారతదేశంలో విలీనం అయినట్లుగా ప్రకటించాడు. మేజర్ జనరల్ జెఎన్‌చౌదరి హైదరాబాద్ సైనిక గవర్నరుగా బాధ్యతలు స్వీకరించి, 1949 చివరి వరకు ఆ పదవిలో ఉన్నాడు.

# తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన సెప్టెంబర్ 17

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

సెప్టెంబర్ 17... తెలంగాణ చరిత్ర కీలక మలుపు తిరిగిన రోజు. శతాబ్దాల బానిస సంకెళ్లను తుంచేసిన ఉద్విగ్న సందర్భం. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడాది అయినా ఇంకా స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తున్న జాతి చేసిన పోరాటం ఫలించిన క్షణం. రాజరికం పరిసమాప్తమై ప్రజాస్వామ్యం పరిఢవిల్లిన అద్భుత పరిణామం. సెప్టెంబర్ 17 తెలంగాణ సమాజం నిజాం కబంధ హస్తాల నుంచి విమోచన పొందిన రోజు. ఇదే సమయంలో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిన రోజు కూడా. 1948 సెప్టెంబర్ 17న పోలీస్ చర్యతో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయాడు. దీంతో స్వతంత్ర రాజ్యంగా ఉన్న తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైంది. హైదరాబాద్ రాష్ట్రానికి కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలకు సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చింది. కాగా, సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచనమా... విలీనమా లేక విద్రోహమా అన్న దానిపై ఇప్పటికీ ఏకాభిప్రాయం లేదు. ఒక్కో రాజకీయ పార్టీ దీన్ని ఒక్కోలా అభివర్ణిస్తున్నాయి. బిజెపి దీన్ని విమోచన దినంగా పాటిస్తుంటే, కాంగ్రెస్ విలీనదినంగా, కమ్యూనిస్టులు విద్రోహం దినగా పాటిస్తున్నారు. రాష్ట్రంలోని అధికార బిఆర్ఎస్ దీనిని జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తూ అధికారికంగా జాతీయ జెండాలను ఎగురవేస్తోంది. ఎంఐఎం కూడా జాతీయ సమైక్యదినంగా పాటిస్తూ హైదరాబాద్‌లో ర్యాలీలు నిర్వహించేందుకు సన్నద్ధమైంది. ఈ చరిత్రను ఎవరి కోణంలో వారు విశ్లేషిస్తున్నారు. రాజకీయ పార్టీలు ఒక్కో వైఖరి అవలంభిస్తున్నాయి. బిజెపి తొలి నుంచి ఇది విమోచనా దినోత్సవమేనని చెబుతోంది. కొంతమంది కమ్యూనిస్టులు అతివాద దృక్పథంతో చరిత్రను వామపక్ష పక్షపాత సైద్ధాంతిక ధోరణికి అనుకూలంగా వక్రీకరించాలని ఆరోపిస్తోంది. కమ్యూనిస్టు పార్టీలు ఇప్పటికే అది విద్రోహ దినమే అని వాదిస్తున్నాయి. దేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం కోసం పోరాటం చేసింది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు స్పష్టం చేశారు. పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని బిజెపి చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు. ఇక కాంగ్రెస్, టిజెఎస్ తదితర పార్టీలు మధ్యేమార్గంగా దీన్ని విలీన దినోత్సవంగా పాటిస్తున్నాయి. అధికార బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మొదట్లో సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగానే పార్టీ పరంగా జరిపింది. ఉద్యమ కాలంలో కూడా సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా జరిపింది. అంతకు ముందు ఓ సందర్భంలో విమోచనా దినోత్సవంగా జరుపుతామని కెసిఆర్ ప్రకటించారు, కానీ జేఏసీ చర్చల ఫలితంగా విలీనం అనే స్టాండ్ తీసుకున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి బిఆర్ఎస్



ప్రభుత్వం సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్యతా దినోత్సవంగా నిర్వహిస్తోంది. హైదరాబాద్ స్టేట్ భారత యూనియన్‌లో కలిసిన సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ జాతీయ సమైక్యతా దినంగా పాటించాలని ఈ సారి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించే వేడుకల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. జిల్లా కేంద్రాల్లోకూడా అదే రోజు ఉదయం 9 గంటలకు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ చీఫ్ విప్‌లు, విప్‌లు జాతీయ జెండాలను ఎగురవేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 1948 సెప్టెంబర్ 17న సువిశాల దేశంలో. తెలంగాణ అంతర్భాగంగా మారిన రోజు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ గుర్తు చేశారు. రాచరిక పాలన పరిపాలన నుంచి ప్రజాస్వామిక దశలోకి పరివర్తన చెందిన రోజు అని అన్నారు. జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచే సెప్టెంబర్ 17ను సైతం వక్రీకరించి తమ సంకుచిత స్వార్ధ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలనే ఎత్తుగడలను విచ్ఛిన్నకర శక్తులు పాల్పడుతున్నాయని ఆయన ఆరోపించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రెండోసారి నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన వేడులకు సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్ సిద్ధమైంది. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హాజరై మువ్వన్నెల జెండాను ఎగురవేయనున్నారు. గతేడాది మొదటిసారి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న వచ్చిందంటే చాలు హైదరాబాద్ విమోచనం, విలీనాల వాదన తెరపైకి వస్తుంది. హైదరాబాద్‌ను 13 నెలలపాటు స్వతంత్ర్య భారత్‌లో కలప కుండా ఉంచిన నిజాం రాజు... ఈ ఏడాదంతా ఏం చేశాడు? 1947 ఆగస్టు 15 నుంచి 1948 సెప్టెంబర్ మధ్యం ఏం జరిగింది? అనేది ఆసక్తికరమైన అంశం. ఆపరేషన్ పోలో, ఆపరేషన్ క్యాటర్ పిల్లర్ హైదరాబాద్ సంస్థాన్ని భారత్‌లో విలీనం చేయటానికి భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు పెట్టిన పేర్లివి. సరిగ్గా 109 గంటల్లో భారత సేన విజయం సాధించింది. అయితే మైదానంలో పోరు కంటే కూడా తెరవెనుక తీవ్రమైన దౌత్య యుద్ధమే జరిగింది. భారత్ చకచకా పావులు కదపకపోయుంటే ఆపరేషన్ పోలో కాస్త సుదీర్ఘంగా సాగేదే! విలైతే హైదరాబాద్‌ను స్వతంత్ర దేశంగా ఉంచటం, లేదంటే పాకిస్థాన్‌లో కలపాలనే ఉద్దేశంతో నిజాంరాజు ఉస్మాన్ మీర్ అలీఖాన్-7 ఎత్తులు వేశారు. బ్రిటీష్ ప్రభుత్వంతో ఉన్నట్లే భారత ప్రభుత్వంతో కూడా యథాతథ స్థితి కొనసాగించేలా ఒప్పందానికి సిద్ధమయ్యాడు. బ్రిటీష్ సైన్యాలు హైదరాబాద్‌లో ఉన్నట్లే భారత సైన్యం హైదరాబాద్‌లో ఉండేందుకు దీనివల్ల వీలవుతుంది. కానీ దీన్ని మజ్లిస్ ఎ ఇత్తెహాదుల్ ముస్లిమీన్(ఇత్తెహాద్), రజాకార్ల అధినేత ఖాసీం రజ్వీ వ్యతిరేకించారు. నిజాం నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళన చేశారు. ఒకరకంగా నిజాంపై రజ్వీ తిరుగుబాటు చేసినంత పని చేశాడు. దీంతో ఒత్తిడికి తలొగ్గిన నిజాం- హైదరాబాద్‌లో భారత సైన్యం ఉండకుండా షరతు విధించి 1947 నవంబర్ 29న భారత గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్‌తో స్టాండ్‌స్టిల్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం ఏడాది పాటు విదేశాంగ, రక్షణ, కమ్యూనికేషన్ వ్యవహారాల్లో తప్పిస్తే హైదరాబాద్‌పై నిజాంకే పూర్తి అధికారాలు ఉంటాయి. ఒప్పందాన్ని నిజాం వెంటనే ఉల్లంఘించటం మొదలెట్టాడు. భారత్‌తో సుదీర్ఘ యుద్ధానికి వ్యూహాలు రచించాడు. భారీ స్థాయిలో ఆయుధాలు సమకూర్చుకోవటానికి సిద్ధమయ్యాడు. ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జర్మనీ ఇలా అన్ని దేశాలను సంప్రదించటం మొదలెట్టాడు. ఇందుకోసం పాకిస్థాన్‌ను మధ్యవర్తిగా వాడుకున్నాడు. పాక్‌కు రహస్యంగా కోటీ 50లక్షల పౌండ్ల రుణం ఇచ్చాడు. దీంతో నిజాం తరఫున ఆయుధాల కొనుగోలుకు పాకిస్తాన్ రంగంలోకి దిగింది. 6 లక్షల రైఫిళ్లు, అంతే సంఖ్యలో రివాల్వర్లు, 3లక్షల లైట్ అండ్ హెవీ మెషీన్‌గన్లు ఫ్రాన్స్ నుంచి ఆర్డర్‌చేసింది. ఇవన్నీ హైదరాబాద్ కోసమనే విషయం కామన్వెల్త్ రిలేషన్స్ ఆఫీస్(సీఆర్ఓ), యుకే విదేశాంగ శాఖ ద్వారా లండన్‌లో భారత హైకమిషనర్ కృష్ణమీనన్‌కు తెలిసింది. దీంతో భారత్ దౌత్యపరంగా ఆయా దేశాలపై ఒత్తిడి పెంచి అడ్డుకుంది. చేసేదేమీ లేక నిజాం ఆయుధ వేటలో మరోమార్గం వెతుక్కున్నాడు. అదే ఆస్ట్రేలియా ఏజెంట్ సిడ్నీకాటన్ సాయం. అతనికి పలు దేశాల ప్రభుత్వాలతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. కాటన్‌ను హైదరాబాద్‌కు పిలిపించి తనకు కావాల్సిన ఆయుధాల జాబితా ఇచ్చాడు నిజాం. భారత్ ఎంత అడ్డుకున్నా 1948 ఆగస్టు కల్లా పూర్తిగా కాకున్నా కొన్ని ఆధునిక ఆయుధాలు హైదరాబాద్‌కు వచ్చాయి. ●

మహారాష్ట్ర

# మరో మణిపూర్!

**ఎ.వి.వి ప్రసాద్**

మరాఠా కోటా ఆందోళనలు మహారాష్ట్రలో మంటలు పుట్టిస్తున్నాయి. ఒక వంక మణిపూర్ దేశమంతా ఆందోళన కలిగిస్తుంటే, ఇప్పుడు మరాఠాలు కూడా అదేదారిలో వెళ్తూ సంచలనం సృష్టిస్తున్నారు. ఒబిసి కోటా కింద రిజర్వేషన్లు కావాలనే ఆందోళనలు నిజానికి చాలా రాష్ట్రాలలోనే సాగుతున్నా, మహారాష్ట్రలో మరాఠాలు సాగిస్తున్న ఉద్యమాలు మరికొంచెం భిన్నంగా కనిపిస్తాయి. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలంటూ కొద్దివారాలుగా మరాఠాలు సాగిస్తున్న ఆందోళనలు ఉధృతరూపం దాల్చడంతో చివరికి పోలీసులు లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం చేసే దాకా పరిస్థితి వెళ్లింది. ముఖ్యంగా మనోజ్ జరాంగే అనే యువనేత మూడు వారాలుగా ఆమరణ నిరాహార దీక్ష చేయడం మహారాష్ట్రలోనే గాక దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జాల్నా జిల్లాలోని ఒక గ్రామంలో అతడు ప్రారంభించిన దీక్షకు మొదటఅంతగా మద్దతు లభించకపోయినా, తరువాత రాజకీయ నేతలు తరలి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కూడా వార్తల్లో భాగమైంది. కాంగ్రెస్, ఎన్సీపి (శరద్‌పవార్) శివసేన (యుబిటి), ఎంఎన్ ఎస్, మరాఠా క్రాంతి మోర్చా, మరికొన్ని పార్టీలు మద్దతు ప్రకటించడంతో ఆందోళన రాజకీయ రంగు పులుముకోంది. మరాఠా కోటా లక్ష్యంగా మనోజ్‌జరాంగే ఉద్యమాన్ని ఉధృతం చేయడంతో మరికొన్ని ప్రాంతాలలో కొందరురాజకీయ నాయకులు కూడా నిరాహారదీక్షలు ప్రారంభించారు. దీనితో ఆందోళన కొత్త టర్న్ తిరిగింది. కొన్ని చోట్ల హింసాత్మకంగా కూడా మారింది. శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం కావడంతో ముఖ్యమంత్రి షిండే స్వయంగా రెండు, మూడుసార్లు విజ్ఞప్తులు చేసి ఆందోళన విరమించవల సిందిగా జరాంగేను కోరారు. ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి హామీఇస్తే తప్ప ఆందోళన విరమించబోనని జరాంగే మొండిపట్టు పట్టడంతో చివరికిముఖ్యమంత్రి గత గురువారం(14, సెప్టెంబర్)జాల్నాకు వెళ్లి సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామంటూ హామీతోజరాంగే అప్పటికి ఆందోళన విరమిస్తున్నట్లు ప్రకటించినా, మరాఠా క్రాంతి మోర్చామాత్రం ఆందోళన విరమించబోమంటూ ప్రకటించింది. మిగిలిన నాయకులతో కూడా ముఖ్యమంత్రి చర్చలు జరపాలనీ, జరాంగేకు ఇచ్చిన హామీ సరిపోదనీ మోర్చా నేతలు ప్రకటించడంతో ఎక్కడి సమస్య అక్కడే మిగిలింది. తమ డిమాండ్లను 30రోజుల్లోగా నెరవేర్చాలని జరాంగే పెట్టిన షరతుతో కూడా మోర్చానేతలు విభేదించారు. అంతగడువు పెడితే ఆందోళన నీరుగారుతుందనీ, అందువల్ల తక్షణ పరిష్కారానికిగాను ముఖ్యమంత్రి తమతో కూడా చర్చలు జరపాలనీ వారు డిమాండ్ చేస్తున్నారు.



జరాంగే పాటిల్

అఖిల భారత మరాఠా మహాసంఘ్ గత సోమవారం నాగ్‌పూర్‌లో ఒక సమావేశం నిర్వహించి తమవర్గానికి న్యాయంగా రావలసిన కోటా లభించే దాకా ఉద్యమం ఆగదని స్పష్టంచేసింది. మహాసంఘ్‌కు అధ్యక్షుడుగా ఉన్న దిలీప్ జగ్‌తప్ మరో షరతు పెడుతూ, సాధారణ ఎన్నికల్లో తమ మద్దతు లభించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కోటాసమస్య పరిష్కరించాలని ప్రకటించారు. జరాంగే ఆందోళన విరమించినా, తాము విరమించేదిలేదని కూడా ఆయన హెచ్చరించారు. దీనితో షిండేకుకోటా తలనొప్పిమరింత అధికమైంది. మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలలో మరాఠాలు గణనీయమైన సంఖ్యలో 30శాతం ఉండడం వల్లనే వారు ఈకోటా ఆందోళన ప్రారంభించినట్లు కనిపిస్తుంది. అయితే మరాఠాలను ఒబిసి కేటగిరిలోకి చేర్చాలని వారు డిమాండ్ చేయడం మరికొన్నివర్గాల్లో వ్యతిరేకతనుపెంచుతోంది. ఒబిసి వర్గాలకు ఎలాంటి అన్యాయం జరగకుండా మరాఠాలకు కూడా న్యాయం జరిగేలా తాము చర్యలు తీసుకొంటామని ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఒక ప్రకటన చేసినా వారు శాంతించలేదనే అనిపిస్తోంది. తమకు కన్బీకుల సర్టిఫికెట్ ఇచ్చినట్లయితే ఒబిసి కేటగిరిలోకివస్తామనీ, అందువల్ల ఇకనుంచి అందరికి ఆసర్టిఫికెట్లు ఇవ్వాలనీ మహాసంఘ్‌చేసిన డిమాండ్‌ను ప్రభుత్వం ఇంతవరకు అంగీకరించకపోవడంతో అదికూడా ఆందోళన ఉధృతంకావడంతో అప్పటి పృథ్వీరాజ్‌చౌహాన్ ప్రభుత్వం మరాఠాలకు 16శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది. నారాయణ్‌రాణే కమిటీ సిఫారసుల మేరకు పృథ్వీరాజ్ ప్రభుత్వం ఈచర్యతీసుకొన్నా, మరాఠాలలో ఆ ఆనందం ఎక్కువకాలం కనిపించలేకపోయింది. తర్వాత కొందరు సుప్రీంకోర్టుకు అప్పీలు చేయడంతో, 50శాతం రిజర్వేషన్ల కింద మరాఠాలకు ప్రత్యేకకోటా ఇచ్చేఅవకాశం లేదని కోర్టుస్పష్టంచేసింది. పైగా మరాఠాల జనాభాలెక్కలు కూడా తప్పులతడకగా కనిపించాయనీ, అందువల్ల 16శాతం రిజర్వేషన్లు అమలు చేయరాదనీ సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది. అలా ఆరిజర్వేషన్లు అప్పటితో ఆగిపోయాయి. ఉద్యోగావకాశాలలో 13శాతం, విద్యారంగంలో 12శాతానికి రిజర్వేషన్లు తగ్గిస్తూ బాంబేహైకోర్టు తర్వాత చెప్పిన తీర్పు కూడా ఆచరణలో విఫలమైంది. ఆ కారణం వల్లనే జరాంగే పాటిల్ నాయకత్వంలో మళ్లీకోటా ఆందోళన ఉధృతమైందిగాని, నాయకులలో ఏకాభిప్రాయం లేకపోవడంతో ఇదికూడా నీరుగారు తోందనే చెప్పాలి. విదర్భ, ఉత్తర మహారాష్ట్ర ప్రాంతాలలో వ్యవసాయదారులలో కున్బీకులం వారుఎక్కువ కావడంతో తమను వారిలో చేర్చాలనికూడా మరాఠాలు డిమాండ్‌చేస్తున్నారు. ఒబిసి కేటగిరీలోకి తెస్తేనే తమకు న్యాయం జరుగుతుందని కూడావారు అంటున్నారు. ఆందోళనలు మరింతఉధృతమైతే మహారాష్ట్ర మరోమణిపూర్ కాగలదనికూడావారు హెచ్చరిస్తున్నారు. అందుకేషిండే ప్రభుత్వం ఆలస్యం చేయకుండా మరాఠాల కోటా సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించడం అవసరం. ప్రత్యేకవెనుకబడిన తరగతివర్గంలో తమనుచేర్చాలనే వారిడిమాండ్ సముచితమనే అనిపిస్తుంది. కేంద్రప్రభుత్వం కూడా ఈ అంశాన్ని తక్షణ సమస్యగా తీసుకొనవలసి ఉంది. ●

బ్రిటన్

# సునాక్‌పైనే టోరీల ఫోకస్

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో అభివృద్ధిచెందిన అగ్ర రాజ్యంగా కొనసాగుతున్న బ్రిటన్ ఎన్నికలపై ఇపుడు అన్నిదేశాల్లోనూ ఆసక్తి నెలకొంది. 650 మంది సభ్యులున్న హౌస్‌ఆఫ్ కామన్స్‌ను ముందుండి నడిపించేందుకు సామర్థ్యం సత్తా ఉన్న నాయకులకోసం కన్సర్వేటివ్స్ పార్టీలో నిరంతరం అన్వేషణ కొనసాగుతూనే ఉంటుంది. మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ అనంతరంబాధ్యతలు చేపట్టిన 43 ఏళ్ల భారత సంతతి నేత రిషిసునాక్ ఇపుడు మరోసారి ప్రధాని పీఠం ఎక్కేందుకు అవసరమైన వ్యూహాన్ని ఇప్పటికే అమలు చేయడం షురూ చేసారు. ఇందుకు సంబంధించి ప్రత్యర్థి లేబర్‌పార్టీ నాయకుడు కైర్ స్టార్మర్‌ను కట్టడిచేసే వ్యూహంపైనే ఇపుడు కన్సర్వేటివ్స్ ఎంపిలు కొత్తవ్యూహాన్ని రూపొందిస్తున్నారు. ఆర్థికవ్యవస్థను చక్కబరిచే క్రమంలో రిషిసునాక్ తీసుకున్న నిర్ణయాలు, ద్రవ్యోల్బణం కట్టడివంటి వాటిని చూపించడంతోపాటు మరికొన్ని దేశాలతో సునాక్ ఏర్పరుచుకున్న సంబంధాలను కూడా విదేశాంగ విధానం పేరుతో ముందుకు తెస్తున్నారు. అదేక్రమంలో ఇపుడు ప్రతిపక్షపార్టీ నేత కైర్ స్టార్మర్‌ను అవకాశవాదిగా చిత్రీకరించడం, పబ్లిక్ సర్వీసెస్, ఆర్థిక వ్యవస్థలపై టోరీల రికార్డును ప్రతికూలదిశలో చూపించే యత్నాలు చేస్తున్నారు. అలాగే రిషిసునాక్ తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలను ఇపుడు తెరపైకి తెచ్చేందుకు లేబర్ పార్టీనేత చూస్తున్నారు. ట్వంటీ20 పట్ల వెనుకంజ, జైలునిధులగురించిన ప్రశ్నలు లేవనెత్తడం, ఉగ్రవాద నిందితుడిపరారీని ప్రధానంగా విమర్శల జాబితాలో లేబర్‌పార్టీ చేర్చుకుంది. అధికార పార్టీపరంగా టోరీ ఎంపిలు ఈ ప్రశ్నలన్నింటినీ తేలిగ్గా కొట్టిపారేస్తున్నా హౌస్‌ఆఫ్‌కామన్స్‌లో స్టార్మర్‌పై చురకలు విసరడంతో టోరీలకు మద్దతు పెరిగింది. అయితే గతనెలనుంచి చూస్తే లేబర్‌పార్టీ నేతకు ప్రచారంలో 20శాతం పరపతి పెరిగినట్లుగా ఆపార్టీ చెప్పుకుంటోంది. వచ్చే ఏడాది నవంబరులో జరిగే ఎన్నికల్లో ఎదురయ్యే ఓటమి పవనాలను నివారించడంతోపాటు రానున్న పదేళ్లలో బ్రిటన్‌కు అత్యుత్తమ సమర్థత కలిగిననేతను ప్రధానిగా ఎన్నుకోవాలన్న లక్ష్యాన్ని కన్సర్వేటివ్స్ పార్టీలో ప్రధానంగా వినిపించేలా చేయడంలో సునాక్ సఫలీకృతులయ్యారు. విద్యుత్ వాహనాలకు మారడం, కృత్రిమ మేధ పెరుగుదలవంటి సవాళ్లను అధిగమించి మెరుగైన ఎన్నికల సన్నద్ధతకు ప్రణాళికలు టోరీపార్టీలోనే రూపొందుతున్నాయి. ట్రెజరీశాఖనుసైతం నిర్వహిస్తున్న ప్రధాని రిషిసునాక్ రెండేళ్ల పదవీకాలంతో సహ ప్రజాసేవలు ఎలాక్షీణించాయో మరిన్ని రిమైండర్లను తీసుకువచ్చేవిధంగా కనిపిస్తోంది. 1960లోను,




రిషిసునాక్

1970ల కాలంలో జనాధరణపొందిన కన్సర్వేటివ్స్ ఇటీవలికాలంలో 100 కంటే ఎక్కువ పాఠశాలలను మూసి వేయాలన్న నిర్ణయం సునాక్‌పై అభియోగాల నమోదుకు లేబర్‌పార్టీకి అస్త్రాలు లభించినట్లయింది. ఎన్నికల సన్నద్ధతకోసం అక్టోబరులోనే కన్సర్వేటివ్స్ పార్టీ శిఖరాగ్ర సమావేశం నిర్వహిస్తోంది. ఆ సదస్సులోనే రిషిసునాక్ సమర్థతను మరింతగాపెంచితే వచ్చే పదేళ్ల పాటు టోరీకి తిరుగే ఉండదన్న సన్నద్ధతతోఉన్నారు. ఇందుకు ప్రతిగా లేబర్ పార్టీకూడా ఇటీవలే తమ శిఖరాగ్రసమావేశాలు నిర్వహించింది. కైర్‌స్టార్మర్ సామర్థ్యాన్ని తిరుగులేనిదిగా అంచనావేసారు. మరో పక్క ఎన్నికల్లో సన్నద్ధతకోసం కన్సర్వేటివ్స్‌నుంచి ఎక్కువ పోటీని నివారించే వ్యూహంలో కూడా ఎంపిలున్నారు. ఆదిశగా ఓవైపు ప్రయత్నాలతోపాటు మరో వైపు రిషిసునాక్ చేపట్టిన అత్యుత్తమ కార్యాచరణను కూడా ఈసందర్భంగా ప్రస్తావనకు తీసుకువస్తున్నారు. అంతేకాకుండా రాజకీయ అవకాశవాదాన్ని లేబర్‌పార్టీలో అత్యంత ఎక్కువ నెలకొన్నదని అధికారంకోసం తహతహలాడుతున్నారన్న వాదనను కూడా బలంగా తెరపైకి తెస్తున్నారు. వాస్తవానికి బ్రెగ్జిట్ అమలుకు వచ్చిన తర్వాతనుంచి బ్రిటన్‌లో కన్సర్వేటివ్స్‌కు రాజకీయ సంక్షోభం ఎదురయింది. డేవిడ్‌కేమరూన్, థెరిస్సామే, బోరిస్ జాన్సన్, లిజ్‌ట్రస్ వంటి వారు ప్రధానులుగా పనిచేసి అతి స్వల్పకాలంలోనే తెరమరుగయ్యారు. వారిపై నెలకొన్న విశ్వాసం సన్నగిల్లడమే ఇందుకు కారణం. రిషిసునాక్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆర్థిక సంస్కరణలవైపు మొగ్గుచూపించారు. అంతేకాకుండా ట్రెజరీ మంత్రిగా కూడా పనిచేసిన అనుభవంతో కరోనా కాలంలో ఆయన ప్రవేశపెట్టిన కార్యాచరణ బ్రిటన్‌ప్రజల్లో నమ్మకాన్ని పెంచింది. అలాగే ఉక్రెయిన్‌పట్ల బ్రిటన్ అనుసరించిన వైఖరితోపాటు యుద్ధమోదుతున్న ఆదేశంలోసునాక్ ఆదేశంలో స్వయంగా పర్యటించి ధైర్యాన్ని నింపే చర్యలు చేపట్టారు. అలాగే బ్రెగ్జిట్ అనంతరం బ్రిటన్‌కు సొంత ఆర్థిక విధానం, సొంత వాణిజ్యవిధానం, స్వీయ విదేశాంగ విధానాలు అవలంబించాలి. తొలినాళ్లలో ఒడిదొడుకులకు లోనయిన పౌండ్ ఇపుడిపుడే సర్దుబాటుకువస్తోంది. డాలర్‌తో చెలామణీ క్రమేపీ పటిష్టం అవుతోంది. యూరోకూటమినుంచి వేరుపడినతర్వాత ఇక బ్రిటన్‌కు పౌండ్ ఒక్కటే కరెన్సీగా మారిందనడంలో సందేహంలేదు. వీటికితోడు ఉపాధిని పెంచేందుకు పారిశ్రామికరంగం వృద్ధికి దోహదంచేసే కార్యాచరణలు అమలుకావాల్సి ఉంటుంది. మరీముఖ్యంగా యూరోపియన్ కూటమి దేశాలతో నెలకొల్పే సంబంధాలు ఇపుడు బ్రిటన్‌కు కీలకం అయ్యాయి. ఆర్థికసంస్కరణల అమలుపట్ల సునాక్ అవలంభించిన వైఖరి విపక్షాలకు అక్కడ మింగుడుపడటంలేదు. ఈకోణంనుంచి చూస్తే పిన్నవయసులోనే ప్రధానిపదవిని చేపట్టిన సునాక్ మరో పదేళ్లపాటు బ్రిటన్ ఆర్థికవ్యవస్థను శక్తివంతం చేయగలరన్న విశ్వాసం కన్సర్వేటివ్స్‌లో ఉంది. అయితే ప్రధాని అభ్యర్థిగా ఎంపికకు సుదీర్ఘ కార్యాచరణ టోరీల్లో ఉంది. ముందు పార్టీపరంగా నెగ్గకు రావడంతోపాటు వచ్చే నవంబరులో జరిగే ఎన్నికల్లో నెగ్గడం అనేది సునాక్‌కు ముందున్న అగ్నిపరీక్ష అని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# జమిలి ఎన్నికలు సాధ్యమేనా?

**టి.శేషు**

భారతదేశం లాంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో అత్యధిక జనాభా కలిగిన దేశంలో లోక్‌సభకి రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు సాధ్యమేనా? ఒకవేళ సాధ్యమైతే వచ్చే లాభనష్టాలు ఏమిటనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. సెప్టెంబర్ 18 నుండి జరగబోయే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో జమిలి ఎన్నికల బిల్లు (ఒకే దేశం ఒకే ఎన్నికల విధానం) ప్రవేశపెడుతున్నారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మరొకసారి జమిలి ఎన్నికలు తెరపైకి వచ్చాయి. 1951 నుండి 1967 వరకు జరిగిన నాలుగు లోక్‌సభ ఎన్నికలలో లోక్‌సభకి రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కానీ 1967తర్వాత కొత్త రాష్ట్రాల ఏర్పాటు కొన్ని రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించడం వలన 1968లో హర్యానా 1969లో బెంగాల్, బీహార్ రాష్ట్రాల శాసనసభలు రద్దు కావడం వలన 1971లో 5వ లోక్‌సభ ఎన్నికల నుండి జమిలి ఎన్నికల ప్రక్రియకు బ్రేక్ పడిందనే చెప్పాలి. తరువాత అనేక సందర్భాలలో జమిలి ఎన్నికల ప్రస్తావన వచ్చినప్పటికీ ఎన్నికల సంస్కరణలపై 1999లో లా కమిషన్ ఇచ్చిన రిపోర్టులో జమిలి ఎన్నికలపై సానుకూలత వ్యక్తం అయినప్పటికీ దేశంలో జమిలి ఎన్నికలు కార్యరూపం దాల్చలేదు. కేంద్రంలో బిజెపి సారథ్యంలోని ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత 2016లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జమిలి ఎన్నికల ప్రతిపాదన తెరపైకి తెచ్చారు. మరలా బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2019లో జమిలి ఎన్నికల నిర్వహణపై చర్చించడానికి దేశంలోని రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన 21 పార్టీలలో తృణమూల్ కాంగ్రెస్ నేషనలిస్ట్ కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ కాంగ్రెస్‌లతోపాటు మరికొన్ని ప్రాంతీయ పార్టీలు జమిలి ఎన్నికల ప్రతిపాదనను వ్యతిరేకించాయి. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయడానికి సూచనలు చేయడానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో ఎనిమిది మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. జమిలి ఎన్నికల నిర్వహణ అంత సులభం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే ముందుగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయాలి. అలాగే పార్లమెంటు ఉభయసభలలో జమిలి ఎన్నికల బిల్లు రెండు బై మూడు వంతు సభ్యుల మెజారిటీతో ఆమోదం పొందాలి. అలాగే దేశంలోని సగం రాష్ట్రాలు అంటే 14 రాష్ట్రాలు జమిలి ఎన్నికలకు ఆమోదం తెలపడంతోపాటు భారత రాజ్యాంగంలోని ఐదు ఆర్టికల్స్‌కి 356, 324, 83, 172/1, 83/2 సవరణలు చేయాల్సి ఉంటుంది. 2025 నుండి 2028 వరకు కాల పరిమితి ఉన్న 17 రాష్ట్రాలు తమ కాలపరిమితిని వదులుకోవడానికి సిద్ధపడతాయా? అధికారాన్ని వదులుకోవడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం ఒప్పించగలుగుతుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే బిజెపికి రాజ్యసభలో 38 శాతం బలం మాత్రమే ఉన్నదికాబట్టి జమిలి ఎన్నికల బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందటం అంత తేలికైన విషయం కాదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభ రాష్ట్రాల శాసనసభలకి ఎన్నికలు జరపడానికి 40 లక్షల ఇవిఎంలను సమకూర్చాల్సి ఉంటుంది. ఒకే ఓటర్ లిస్టు తయారు చేయించాలి. అన్నింటికంటే మించి ఒకేసారి ఎన్నికల నిర్వహణకి కేంద్ర బలగాలను సిబ్బందిని సమకూర్చగలుగుతారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. 17వ లోక్‌సభ ఎన్నికలను ఏడు విడతలుగా ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికలను ఎనిమిది విడతలుగా, బెంగాల్ శాసనసభ ఎన్నికలను ఏడు విడతలుగా నిర్వహించిన విషయాన్ని మర్చిపోవద్దు. రాష్ట్రాల శాసనసభ ఎన్నికలనే విడతల వారీగా నిర్వహిస్తుంటే దేశమొత్తం ఒకేసారి ఎన్నికల నిర్వహణ సాధ్యతపైన సందేహాలురాకమానవు.



జమిలి ఎన్నికలను సమర్థించే వారు చేస్తున్న వాదన ఏమిటంటే ఒకేసారి ఎన్నికలను నిర్వహించడం వలన ఎన్నికల నిర్వహణ వ్యయాన్ని తగ్గించవచ్చని అభిప్రాయపడుతున్నారు. 17వ లోక్‌సభ ఎన్నికల నిర్వహణ వ్యయం కేవలం 10000 కోట్ల రూపాయలే కానీ బ్యాంకులకు పారిశ్రామికవేత్తలు ఎగవేసిన రుణాలు పది లక్షల కోట్లు. అలాగే ఒక్కొక్క రాష్ట్రాల ఎన్నికల నిర్వహణకు చేస్తున్న వ్యయం 250నుండి 500కోట్ల రూపాయలు మాత్రమే. కాబట్టి ఎన్నికల నిర్వహణ వ్యయాన్ని భారంగా పరిగణించాల్సిన అవసరం లేదు. అదే విధంగా ఎన్నికల కోడ్ వలన ప్రభుత్వాలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించలేకపోతున్నాయనే భావన కూడా వినిపిస్తుంది. ఈ వాదన కూడా సహేతుకమైనది కాదు. ఎందుకంటే కోడ్ కేవలం రెండు నెలలకు మాత్రమే పరిమితం. కోడ్ ఉన్న సందర్భంలో కొత్త పథకాలు ప్రకటించకూడదు. కానీ పాత వాటిని నిరభ్యంతరంగా కొనసాగించవచ్చు. జమిలి ఎన్నికల తర్వాత లోక్‌సభలో కానీ రాష్ట్రాల శాసనసభలో కానీ అధికారపక్షం మెజార్టీ కోల్పోతే ఎన్నికలు నిర్వహించకుండా ఎలా ఉంటారనే ప్రశ్నకు సరైన సమాధానం రావడం లేదు. కాల పరిమితికి ముందే ప్రభుత్వాలు పడిపోతే ప్రత్యామ్నాయం ఏమిటి అనే ప్రశ్నకు కూడా సరైన సమాధానాలు దొరకటం లేదు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎందుకు జమిలి ఎన్నికల ప్రతిపాదనను ముందుకు తెస్తుంది అనే విషయాలపై కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బిజెపి జమిలి ఎన్నికల వైపు మొగ్గటానికి కర్ణాటక ఎన్నికల ఫలితాలు కూడా ఒక కారణమనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో బిజెపి దారుణమైన ఓటమిని చవిచూసింది. కానీ మోడీ ప్రచారం చేసిన ప్రాంతాలలో ముఖ్యంగా బెంగళూరులో బిజెపి తన బలాన్ని నిలబెట్టుకుంది. కాబట్టి దేశవ్యాప్తంగా మోడీకి సరితూగే బలమైన నాయకులు ప్రతిపక్షంలో కనపడటం లేదు. కాబట్టి మోడీ చరిష్మాను వాడుకొని దేశవ్యాప్తంగా ఒకేసారి జరిగే జమిలి ఎన్నికలలో గెలవాలని బిజెపి రాజకీయ ఎత్తుగడగా కనిపిస్తుంది. అదే విధంగా 28 పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బలపడకముందే జమిలి ఎన్నికలకు వెళ్లాలనేది బిజెపి ప్రయత్నంగా కనిపిస్తుంది. 2024లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ మిజోరం, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, శాసనసభ ఎన్నికలలో ఒక్క రాజస్థాన్‌లో తప్ప మిగతా నాలుగు రాష్ట్రాలలో బిజెపికి ప్రతికూల ఫలితాలు వచ్చే అవకాశం ఉందని జాతీయ సర్వే సంస్థలు చెబుతున్నాయి. కాబట్టి ఆ ప్రతికూల ఫలితాల ప్రభావం లోక్‌సభ ఎన్నికలపై కూడా పడితే బిజెపి మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించే అవకాశం ఉండదు. కాబట్టి బిజెపి జమిలి ఎన్నికల ప్రతిపాదన ముందుకు తెస్తుందనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాలు వెల్లడికి ఎన్నికలే వేదికలు కాబట్టి జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని సమాఖ్య విధానాన్ని దెబ్బతిస్తాయనే వాదన కూడా తెరపైకి వస్తుంది. జమిలి ఎన్నికల ప్రచారంలో జాతీయ అంశాల నడుమ ప్రాంతీయ అంశాలు మరుగునపడతాయని ప్రాంతీయ పార్టీలకు నష్టం చేస్తాయని కేంద్రం మరింత బలంగా తయారై రాష్ట్రాల హక్కులు హరించబడుతాయనే వాదనలు కూడా వినపడుతున్నాయి. ఒకేదేశం ఒకే ఎన్నిక భావన వినటానికి బాగున్నప్పటికీ ఆచరణలో భారతదేశం లాంటి ఎక్కువ జనాభా ఉన్న దేశాలకు రాష్ట్రాల సమాఖ్య ఉన్న దేశాలలో సత్ఫలితాలు ఇవ్వవనే అభిప్రాయం కలుగుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయానికి విలువ ఎక్కువ. ఆ అభిప్రాయం ఎన్నికలలోనే వెల్లడవుతుంది. కాబట్టి జమిలి ఎన్నికల కంటే భారతదేశానికి ఎన్నికల సంస్కరణలు ముఖ్యమనే వాదన కూడా ఉంది. ఎన్నికలను డబ్బు, మద్యం, కులం, మతం లాంటి ప్రలోభాలే ప్రభావితం చేస్తున్నాయి. కాబట్టి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించి మంచి ప్రజాప్రతినిధులను ప్రభుత్వాలను ఎన్నుకోవడం ముఖ్యం. కాబట్టి ముందు ప్రభుత్వం పారదర్శక ఎన్నికల కోసం ఎన్నికల సంస్కరణల కోసం కృషి చేస్తే బాగుంటుందనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. ●

# 23 సైనిక స్కూళ్లకు రక్షణమంత్రి ఆమోదం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** రక్షణశాఖపరిధిలో కొత్త 23 సైనిక్‌స్కూళ్లను ఏర్పాటుచేసేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆమోదం తెలిపారు. ఈ స్కూళ్లు సంబంధిత విద్యాశాఖ బోర్డులపరిధిలోపనిచేస్తాయి. అలాగే సైనిక్ స్కూళ్ల సొసైటీ గొడుగుకిందకే వస్తాయని రక్షణశాఖ వివరించింది. సైనిక్‌స్కూళ్లకు అమలుచేస్తున్న నియమనిబంధనలే వీటికి సైతం వర్తింపచేస్తామని తెలిపారు. ఈసారి కొత్త సైనికస్కూళ్లను భాగస్వామ్యపద్ధతిలో ఏర్పాటుచేస్తారు. ఇందుకు సొసైటీ మార్గదర్శకాలు జారీచేస్తాయని తేలింది. ఆరవ తరగతినుంచి ఈ స్కూళ్లు విద్యాబోధనచేస్తాయి. ఇందుకు సంబంధించి 19 కొత్త సైనికస్కూళ్లతో సొసైటీ ఎంఒయు చేసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇప్పటికే దేశంలో మరో 100 కొత్త సైనికస్కూళ్లను ఏర్పాటుచేయాలని నాణ్యతాప్రమాణాలతోకూడిన విద్యాబోధనతో విద్యార్థులను జాతీయ విద్యావిధానం పోటీకి తట్టుకునే రీతిలో తయారుచేయాలనినిర్ణయించినట్లు రక్షణ మంత్రి తెలిపారు. కెరీర్ అవకాశాలు, సాయుధదళాల్లో ఉద్యోగలు లభించడం వంటి అన్ని అవకాశాలపైనా ఈ సైనికస్కూళ్లలో బోధన ఉంటుందని రక్షణశాఖ ప్రకటించింది. అలాగే ప్రైవేటు రంగంకూడా ప్రభుత్వంతోకలిసి జాతినిర్మాణంలో పాలుపంచుకునేందుకు అవకాశం కలురగుతోంది. సైనిక స్కూళ్ల బోధనాంశాలతోపాటు అదనంగా అకడమిక్‌ప్లస్ బోధనాంశాలను కూడా విద్యార్థులకు ఈస్కూళ్లలో బోధిస్తారు. ఇప్పటికే సైనిక్‌స్కూల్స్ సొసైటీ పరిధిలో భాగస్వామ్యపద్ధతిలోనడుస్తున్న స్కూళ్లు 33వరకూ ఉన్నాయి. ఇపుడు కొత్తస్కూళ్లకు ఆమోదం తెలపడంతో వీటి సంఖ్య 55కి పెరుగుతుందని రక్షణశాఖ చెపుతోంది.

# కొవిడ్ కన్నా నిఫా డేంజర్: ఐసిఎంఆర్

**తిరువనంతపురం, సెప్టెంబరు 16:** కేరళలో నిఫా వైరస్ కేసులు పెరుగుతుండడంపై భారత వైద్య పరిశోధనా మండలి (ఐసిఎంఆర్) ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ ఈ వైరస్‌తో మరణాల రేటు ఎక్కువని హెచ్చరించింది. ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి కంటే కూడా నిఫా వైరస్ ఎక్కువ డేంజరని ఐసిఎంఆర్ చీఫ్ డాక్టర్ రాజీవ్ బాహి పేర్కొన్నారు. కరోనాతో మరణాల రేటు కేవలం 3శాతం మాత్రమే, నిఫా వైరస్‌తో మరణాల రేటు 40 నుంచి 70శాతం ఉంటుందని చెప్పారు. ఈ క్రమంలోనే కేరళలో వైరస్ కేసులు పెరగడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వైరస్‌ను ఎదుర్కోవడానికి వ్యాక్సిన్ తయారు చేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. బాధితుల చికిత్సలో ఉపయోగించే మోనోక్లోనల్ యాంటీబాడీ డోసులను ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మందుతో నిఫా బాధితులు కోలుకుంటారని, విదేశాలలో 14 మంది నిఫా బాధితులు కోలుకున్నారని వివరించారు. కేరళలోని కోజికోడ్‌లో వైరస్ కేసులు పెరుగుతుండడంతో అధికారులు నియంత్రణ చర్యలు చేపట్టారు. వైరస్ బారినపడి చనిపోయిన వారి గ్రామంతో పాటు చుట్టుపక్కల తొమ్మిది గ్రామాల్లో కంటైన్‌మెంట్ ప్రకటించారు. జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. వైరస్ వ్యాప్తి చెందకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు జిల్లా అధికారులు వివరించారు.

## చంద్రబాబు అరెస్టు, భద్రతా లోపాలపై

# ఎన్ఎస్జి హోంశాఖకు నివేదిక

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 16:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుపై ఆయనకు భద్రతా విధులునిర్వర్తించిన నేషనల్‌సెక్యూరిటీగార్డ్స్ తన నివేదికను హోంశాఖకు అందచేసింది.భద్రతాపరంగా సెక్యూరిటీలోపాలను కూడా ఇందులో ప్రస్తావించినట్లు సమాచారం. చంద్రబాబును అరెస్టుచేసి రాజమండ్రి జైలుకు తరలించిన సమయంలో భద్రతాలోపాలు ఉన్నాయని, ఆయన భద్రతను



విస్మరించిందని ఎన్ఎస్‌జీ వివ రించింది. మాజీసిఎం చంద్రబాబుకు ఎన్ఎస్జీ భద్రత ఉన్న సంగతి తెలి సిందే. జైలులో టిడిపి నేత చంద్ర బాబుకు ప్రాణహాని ఉందని కూడా టిడిపి సీనియర్‌నాయకుడొకరు హెచ్చ రించారు. ఈసందర్భంగా ఎన్ఎస్జీ అధి కారులు అందించిన నివేదికలో కొన్ని సెక్యూరిటీ లోపాలు ఉన్నాయని, అరెస్టు, రిమాండ్‌పరంగా జైలులో ఉంచిన విధానంమొత్తం లోపభూయిష్టంగా ఉందని వివరించింది. ఈనెల 8వ తేదీ రాత్రి ఒంటిగంటనుంచి సెప్టెంబరు పదవిరకూ ఈ అరెస్టుప్రక్రియ కొనసాగిందని, ఎసిబి కోర్టు రిమాండ్, జైలులో సెక్యూరిటీ వంటి అంశాలను ఎన్ఎస్‌జి తన నివేదికలోప్రస్తావించింది. ఈనెల తొమ్మిదవ తేదీ ఉదయం ఆరుగంటలకు ఎపిసిఐడి ఎన్ఎస్జీ భద్రత ఉన్న చంద్రబాబును అరెస్టుచేసి రోడ్డుమార్గంలో విజయవాడకు తరలించారని, ఆ తర్వాత సిఐడి నాయుడిని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, పదవ తేదీ ఎసిబి కోర్టుకు మధ్యాహ్నం 3.30 గంటలకు హాజరుపరిచినట్లు తెలిపారు. నాయుడిని ఎక్కువ సమయం కోర్టు హాలు బయటనే ఉంచారని, ఆసమయంలో సెక్యూరిటీ పటిష్టంగా లేదని వివరించింది. అదేరోజురాత్రి 9.29 గంటలకు బాబును రాజమహేంద్రవరం సెంట్రల్‌జైలుకు తరలించారని, వర్షంలోనే తీసుకువెళ్లారని ఎన్ఎస్జీ నివేదికలో పొందుపరిచారు. జైలు ఆవరణలోకి వెళ్లేసమయంలోనే భద్రతా లోపాలు కనిపించాయని ఎన్ఎస్‌జీ నివేదికలో వెల్లడిస్తూ కమిటీ సమగ్రనివేదికను కేంద్ర హోంశాఖకు, ఎన్ఎస్‌జీ కేంద్రకార్యాలయానికి అందించినట్లు తేలింది.



# సమితి సర్వప్రతినిధుల సభకు ముగ్గురు దేశాధినేతలు గైర్హాజర్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** ఐక్యరాజ్యసమితి ఈనెల 18వ తేదీ నిర్వహించనున్న సర్వప్రతినిధుల సభకు ప్రధాని మోడీతో పాటు రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు గైర్హాజరవుతున్నారు. రానున్న సమావేశాల్లో రెండు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఉక్రెయిన్ రష్యా యుద్ధం ఒకటి గ్లోబల్‌సౌత్ ఎదు ర్కొంటున్న సమస్యలు సవాళ్లపైనా చర్చించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. కొన్ని దేశాలు ఈ ఉక్రెయిన్ రష్యా యుద్ధం తమ దేశాలపై ఆందోళనకరమైన ప్రభావం చూపిస్తోందని భావిస్తున్నాయి. అలాగే ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ తాను వ్యక్తిగతంగా న్యూయార్క్‌కు మరోసారి వెళ్లనున్నానని, ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధుల సభలో ఈనెల 19వ తేదీన, భద్రతా మండలిలో ఈనెల 20వ తేదీ ప్రసంగించ నున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గేయి లావ్రోవ్ ఈ సదస్సుకు హాజరుకానున్నారు. అయితే ఇద్దరూ ముఖాముఖః ఎదురవడం అనేది తక్కువేనని తెలుస్తోంది. వారు మాట్లాడుతున్న సమయంలో వీరు ఛాంబర్‌కు బయట ఉంటారని తెలుస్తోంది. భారత విదేశాంగమంత్రి జైశంకర్ ఈ సమావేశాలకు ఈనెల 26వ తేదీ హాజరవుతారు. రష్యా పరంగా విదేశాంగమంత్రి లావ్రోవ్, చైనాపరంగా ఉపాధ్యక్షుడు హ్యాన్‌ఝెంజ్ హాజరవుతారని తెలుస్తోంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధమే ఈ సమావేశంలోప్రధానంగా చర్చకు రానున్నట్లు సమాచారం. అంతేకాకుండా గ్లోబల్‌సౌత్‌కు ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలపై మాట్లాడేందుకు ఈసారి ఒక ప్రత్యేకగ్రూప్ కూడా సమితి సమావేశాల్లో ఆవిర్భవిస్తోంది. 2022 లో జరిగిన సర్వప్రతినిధుల సభలో ఉక్రెయిన్ రష్యా యుద్ధం ఉక్రెయిన్ ఆందోళనలను కొంతమేర తక్కువ స్థాయిలోనే చర్చించారు. వీటికంటే సుస్థిర లక్ష్యాల సాధన, 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించాలన్న తపన పెరుగుతున్న పేదరికం, వాతావరణ పరిరక్షణ వంటి వాటికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ఈసారి కూడా వాటికే అధికప్రాధాన్యం ఉండవచ్చని అంచనా. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రగతిని సమీక్షించేందుకుసాధారణ సభ అధ్యక్షుడు ట్రినిడాడ్ టొబాగో అధ్యక్షుడు డెన్నిస్‌ఫ్రాన్సిస్ ఈసారిప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని తెలుస్తోంది. అదికూడా ఈనెల 18,19 తేదీల్లోనే ఉంటుందని తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఈ సారి సభలోప్రారంభోపన్యాసంచేస్తారు. బైడెన్ తన ప్రసంగంలో భద్రతామండలిలో సంస్కరణలను ప్రస్తావిస్తారా లేదా అన్నది చూడాలి. భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడంపైనా బైడెన్ ఇప్పటికే హామీ ఇచ్చారు. వీటితో పాటు నల్లసముద్రం ఆహార ఉత్పత్తుల కార్యాచరణ కూడా చర్చల్లోకి రావచ్చు. ఈ సదస్సుకోసమే జెలెన్స్కీ సదస్సుకు హాజరవుతారని చెపుతున్నారు. కాప్20 సదస్సుకు అనుబంధంగా వాతావరణ మార్పులపైనా ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. ఈ కీలక సమావేశాలకు ఈ మూడుదేశాల అధినేతలు ఈసారి హాజరుకావడంలేదు. వారి ప్రతినిదులను మాత్రమే పంపిస్తున్నారు.



# బారాముల్లా ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్, సెప్టెంబరు 16:** రాష్ట్రంలోని బారాముల్లా జిల్లాలో ఉన్న వాస్తవాధీనరేఖవెంబడి భారత్‌లోకి చొరబడేందుకు యత్నిస్తున్న ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉత్తరకాశ్మీర్‌జిల్లాలోని ఊరిసెక్టార్‌లో హత్లాంగా ప్రాంతంలో ఈ ఆపరేషన్ కొనసాగింది. ఆర్మీ, జెకె పోలీస్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు సంయుక్త ఆపరేషన్‌లో ఈ చొరబాటు కుట్రలను తిప్పికొట్టినట్లు తెలిపారు. ముగ్గురు ఉగ్ర వాదులు భారత్‌వైపు చొరబడేందుకు విఫలయత్నం చేసారని, వీరికదలికలపై వెంటనే దళాలకు సమాచారం అందించినట్లు చినార్‌కార్ప్స్ విభాగం వెల్లడించింది.

ఇద్దరు ఉగ్రవాదుల మృతదేహాలను గుర్తించామని, పాకిస్థానీ పోస్టునుంచి ఇటు వైపు కాల్పులు వచ్చాయని మూడో ఉగ్రవాది మృతదేహం స్వాధీనంచేసుకునేందుకువెళుతున్న తరుణంలోనే పాకిస్తాన్ పోస్టునుంచి కాల్పులు వచ్చినట్లు చినార్‌కార్ప్స్ విభాగం వెల్లడించింది.

# ప్రమాదకరమైన కుక్కలపై నిషేధం విధించాం: రిషి సునాక్

**లండన్, సెప్టెంబరు 16:** ఒక దేశ ప్రధానే కుక్కల గురించి మాట్లాడంటే ఆ దేశంలో కుక్కల బెడద ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. బ్రిటన్‌లో కొద్ది రోజులుగా కుక్క కాట్లు పెరిగిపోతున్నాయి. దీనిపై ఆ దేశ ప్రధాని రిషి సునాక్ స్పందించారు. ప్రమాదకరమైన శున జాతిపై నిషేధం విధించామని చెప్పారు. యుకెలో అమెరికన్ ఎక్స్ ఎల్ బుల్లి కుక్కలు ప్రమాదకరంగా మారాయని, వీటిపై నిషేధం విధించామని ఆయన ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఎక్స్‌లో పోస్టు చేశారు. తన విడియోలో ఈ జాతి కుక్కలు ప్ర మాకరమైనవి అని ప్రధాని అన్నారు. 'ప్రమాదకరమైన కుక్కల చట్టం ప్రకారం ప్రభుత్వం ఈ జాతిని నిషేధిస్తుంది. సంవత్సరం చివరి నాటికి కొత్త చట్టాలు అమల్లోకి వస్తాయని' ఆయన తెలిపారు. కుక్కలు దాడిచేసిన విడియోలు కూడా పోస్ట్ చేశారు. చిన్న పిల్లలపై ఈ కుక్కలు ఎక్కువగా దాడి చేస్తున్నాయని అన్నారు. అతని విడియోపై నెటిజన్లు స్పందించడానికి ఎక్కువ పసమయం పట్టలేదు. వీరిలో చాలా మంది ఈ ప్రకటనపై తమ అసంతృప్తిని వ్యక్తంచేశారు. 'అమెరికన్ ఎక్స్ ఎల్ బుల్లి కుక్క మా కమ్యూనిటీలకు ప్రమాదకరమని స్పష్టమైంది. ఈ జాతిని నిర్వచించడానికి, నిషేధించడానికి నేను అత్యవసర పనిని ఆదేశించాను. తద్వారా మేము ఈ హింసాత్మక దాడులను ముగించి ప్రజలను సురక్షితంగా ఉంచగలము' అని రిషి సునాక్ విడియోని ఎక్స్‌లో షేర్ చేస్తూ రాశారు. ఇటీవల సమాజంలో జరుగుతున్న దాడుల దృష్ట్యా ఈ జాతిని నిషేధించాలని విడియోలో మాట్లాడాడు. ఈ విడియో షేర్ చేయబడినప్పటి నుంచి విడియో 1.2 మిలియన్లకుపైగా వ్యూస్‌తో వైరల్‌గా మారింది. ప్రధాని నిర్ణయాన్ని కొందరు ఖండిస్తే, మరికొందరు జాతికి అనుకూలంగా మాట్లాడారు. చాలా మంది సమస్య యజమానులది, జాతి కాదు అని వాదించారు. ప్రస్తుతం యుపిలో నాలుగు కుక్క జాతులు నిషేధించారు. వాటిలో జపనీస్ టోసాస్, ఫిలా బ్రసిలీరోస్, డోగో అర్జెంటినోస్, పిట్ బుల్ టెర్రియర్లు. ఎవరైనా నిషేధిత కుక్క జాతిని కలిగి ఉన్నారని తేలితే వారికి అపరిమిత జరిమానాతో పాటు ఆరు నెలల వరకు జైలు శిక్ష విధించబడుతుంది.



# భావప్రకటనా స్వేచ్ఛ విద్వేషపూరితంగా మారకూడదు కీలక వ్యాఖ్యలు చేసిన మద్రాస్ హైకోర్టు



**చెన్నై, సెప్టెంబరు 16:** తమిళనాడు మంత్రి, డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ క్రమంలో మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భావప్రకటనా స్వేచ్ఛ అనేది విద్వేషపూరితంగా మారకూడదని పేర్కొంది. అపోజిషన్ టు సనాతన అనే అంశంపై విద్యార్థులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేయాలంటూ ఓ కళాశాల జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీని విచారణలో భాగంగా జస్టిస్‌ఎన్.శేషసాయి సనాతన ధర్మం అంశం చుట్టూ జరుగుతోన్న చర్చపై ఆందోళన వ్యక్తం చేశారు. అంటరానితనం సహించలేనిది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 అంటరానితనాన్ని నిర్మూలించినట్లు ప్రకటించినందున ఇక దేశంలో దానికి స్థానం లేదు.

అలాగే భావవ్యక్తీకరణ స్వేచ్ఛ ప్రాథమిక హక్కు కాకపోతే భావప్రకటనా స్వేచ్ఛ అనేది విద్వేషపూరితంగా మారకూడదు. మరీ ముఖ్యంగా మతానికి సంబంధించిన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు.

# బెట్టింగ్ యాప్ స్కామ్.. బాలీవుడ్‌లో కలకలం!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** దేశంలో బెట్టింగ్ యాప్ మాటున జరుగుతున్న స్కామ్ ఒకటి వెలుగుచూసింది. మహదేవ్ బెట్టింగ్ యాప్ ముసుగులో హవాలా మార్గంలో సొమ్ము తరలిస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గుర్తించింది. రూ.417 కోట్ల విలువైన ఆస్తులను ఇడి సీజ్ చేసింది. ఈ కేసులో బాలీవుడ్‌కు చెందిన పలువురి పేర్లు తాజాగా వెలుగుచూడడం కలకలం రేపుతోంది. మహాదేవ్ బెట్టింగ్ యాప్ నిర్వాహకుల్లో ఒకరి



పెళ్లికి వీరు హాజరవడమే ఇందుకు కారణం. దీంతో వారికి ఇడి సమన్లు జారీ చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. సౌరభ్ చంద్రఖర్, రవి ఉప్పల్ దుబాయ్ కేంద్రంగా దేశంలో మహదేవ్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ముసుగులో మనీలాండరింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఇడి గుర్తించింది. ఈ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న కోల్‌కతా, భోపాల్, ముంబయి వంటి తదితర నగరాల్లో సోదాలు నిర్వహించింది. మనీ లాండరింగ్‌కు సంబంధించి కొన్ని ఆధారాలు సంపాదించింది. మొత్తం రూ.417 కోట్ల ఆస్తులను ఇడి సీజ్ చేసింది. బెట్టింగ్ యాప్ ద్వారా వచ్చే మొత్తాన్ని ఆఫ్‌షోర్ ఖాతాలకు తరలించేందుకు హవాలా మార్గాన్ని అనుసరిస్తున్నట్లు ఇడి వెల్లడించింది. కొత్త యూజర్లను ఆకట్టుకోవడానికి ఈ బెట్టింగ్ యాప్ పెద్ద ఎత్తున ప్రకటన కోసం ఖర్చు చేసినట్లు తెలిపింది. మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లలో ఒకరైన సౌరభ్ చంద్రకర్ వివాహం ఈ ఏడాది ఫిబ్రవరిలో యుఎఇలో జరిగింది. ఇందుకోసం రూ.200 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది. బాలీవుడ్ సెలబ్రిటీలను ఆహ్వానించినట్లు ఇడి గుర్తించింది. ఈ వివాహ వేడుకకు బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్, సన్నీలియోని, నేహాకక్కర్, అతిఫ్ అస్లమ్, రహత్ ఫతేహ్ అలీఖాన్, అలీ అస్గర్, విశాల్ దద్లానీ తదితరులు హాజరయ్యారు. వీరి కోసం ఓ ప్రైవేట్ జెట్‌ను సైతం ఏర్పాటు చేసినట్లు ఆంగ్లమీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమం కోసం ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీకి రూ.112 కోట్లు హవాలా మార్గంలో నిర్వాహకులు చెల్లించినట్లు ఇడి గుర్తించింది. ఒక్క హోటల్ గదుల కోసమే రూ.42 కోట్లు వెచ్చించినట్లు తెలిసింది. మరో నిర్వాహకుడు రవి ఉప్పల్ నిర్వహించిన మరో పార్టీకి బాలీవుడ్ సెలబ్రిటీలు హాజరైనట్లు తెలిసింది. ఈ క్రమంలో హవాలా మార్గంలో వచ్చిన సొమ్మును బాలీవుడ్ సెలబ్రిటీలకు ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు చెల్లింపులు చేసినట్లు తెలిసింది. దీంతో బాలీవుడ్ సెలబ్రిటీలకు ఇడి సమన్లు ఇచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తున్నాయి.

# కెనడాలో విద్యార్థిపై దాడి ఖండించిన భారత్

**ఒట్టావా, సెప్టెంబరు 16:** కెనడాలో సిక్కు విద్యార్థిపై జరిగిన దాడిని వాంకోవర్‌లోని భారత దౌత్యకార్యాలయం తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరింది. బస్సు దిగి వెళ్లిపోతున్న 17 యేళ్ల సిక్కు విద్యార్థిపై మరో టీనేజర్ పెప్పర్ స్ప్రేను



చల్లాడు. ఐదు రోజుల క్రితం ఈ ఘటన జరిగిందని కథనాలు వెలు వడ్డాయి. ఈ ఘటనకు ముందు బాధితుడు. ఇతర విద్యార్థుల మధ్య వాగ్వాదం జరిగినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. దీనిపై దౌత్యకార్యాలయం స్పందిస్తూ, ఘటనపై దర్యాప్తు జరిపి, కారకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరింది. అలాగే ఈ ఘటనపై కెలౌనా సిటీ కౌన్సిలర్ మోహినీ సింగ్ మీడియాతో మాట్లాడారు. 'చదువుపరంగా ఆ పిల్లాడు చురుగ్గా ఉంటాడు. ప్రస్తుతం అతడు షాక్‌లోకి వెళ్లిపోయాడు. ఇండో-కెనడియన్ కమ్యూనిటీ ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది' అని అన్నారు. ఇదిలా ఉండగా, ఈ యేడాది ఈ తరహాలో జరిగిన రెండో ఘటన ఇది. మార్చి నెలలో భారత సిక్కు విద్యార్థి గగన్‌దీప్ సింగ్ దాడికి గురయ్యాడు.

# మహారాష్ట్రలో ఒకే ఆసుపత్రిలో 179 మంది చిన్నారులు మృతి!

**ముంబయి, సెప్టెంబరు 16:** మహారాష్ట్రలోని నందుర్బార్ జిల్లా సివిల్ ఆసుపత్రిలో మూడు నెలల్లో 179 మంది చిన్నారులు మరణాలు నమోదు కావడం కలకలం రేపుతోంది. ప్రభుత్వ డేటా ప్రకారం జులైలో 75 మంది, ఆగస్టులో 86, సెప్టెంబరు ఇప్పటి వరకు 18 మరణాలు నమోదయ్యాయి. ఈ మరణాలకు పోషకాహారలోపమే ప్రధాన కారణంగా భావిస్తున్నారు. నందుర్బర్ జిల్లా మెడికల్ ఆఫీసర్ సావన్ కుమార్ మాట్లాడుతూ డేటాను పరిశీలిస్తే జులైలో 75, ఆగస్టులో 86, సెప్టెంబరులో 18 మంది చిన్నారులు చనిపోయారు. ఈ మరణాలకు ప్రధాన కారణాలు బరువు తక్కువతో పుట్టడం, బర్త్ అసెక్సియా, సెప్సిస్, శ్వాసకోశ వ్యాధులు అని తెలిపారు. మొత్తం మరణాల్లో అప్పుడే పుట్టిన శిశువు నుంచి నాలుగు వారాల్లోపువారు 71 శాతం ఉన్నారు. నందుర్బర్ జిల్లాలోని రెండు తాలూకాల్లోనే కనీసం 60 శాతం మరణాలు నమోదయ్యాయి. గ్రామాలకు యేడాది మొత్తం కనెక్టివిటీ లేకపోవడం, రోడ్ల సమస్య, అంబులెన్స్ ఈ ప్రాంతాల్లోకి వెళ్లలేక పోవడమే మరణాలకు ప్రధాన కారణం. నెట్‌వర్క్ కనెక్టివిటీ సమస్య వల్ల రోగికి సంబంధించిన సమాచారం ఆలస్యంగా అందుతుంది. రోగి ఆసుపత్రికి చేరుకోవడంలో జాప్యం జరుగుతోంది. చాలా మంది మహిళలకు రక్తహీనత ఉంటుంది. దీని ఫలితంగా ప్రసవ సమయంలో సమ్యలు వస్తాయి అని చీఫ్ మెడికల్ ఆఫీసర్ అన్నారు. సమస్య పరిష్కారం గురించి చీఫ్ మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ మరణాల సంఖ్యను తగ్గించడానికి మేము మిషన్ లక్ష్యపేరుతో 84 రోజుల కార్యాచరణ ప్రారంభించాం. ఈ మిషన్‌లో భాగంగా ఎఎన్‌సిని 42 రోజులు, పిఎన్‌సిని 42 రోజులపాటు ప్రతిరోజు సందర్శించి పర్యవేక్షిస్తాం ఈ కార్యాచరణతో మరణాల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తాం. ఫలితాలు రెండు మూడు నెలల్లో కనిపిస్తాయి అని ఆయన వ్యాఖ్యానించారు.

# రైల్వేలో స్వచ్ఛత పక్షోత్సవం ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** పరిశుభ్రత భారతావని కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం అవుదామని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ అన్నారు. స్వచ్ఛ రైలు-స్వచ్ఛభారత్ తొమ్మిదవ వార్షికోత్సవం స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంగణంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ నెల 16 నుంచి అక్టోబర్ 02 వరకు జరిగే



స్వచ్ఛతా పక్షోత్సవంలో పర్యావరణ, గృహ సంరక్ష విభాగం సీనియర్ డివిజనల్ మేనేజర్ శీతల్ బన్సల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఆర్ఎం మనీష్ అగర్వాల్ రైల్వే సిబ్బందిచే స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. పక్షోత్సవ కార్యక్రమంలో తొలిరోజు జరిగిన స్వచ్ఛత అవగాహన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తాము వినిపించే పరిసర ప్రాంతాలను నిత్యం శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. పరిసరాల పరిశుభ్రత సమతుల్యంగా ఉన్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం పరిసర ప్రాంతాలను శుభ్ర పరిచే శ్రమదాన, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎంలు కె.సూర్యనారాయణ, సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి గజలక్ష్మి, సీనియర్ డిఎంఇసి అండ్ డబ్ల్యు శీతల్ బన్సల్, సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్, సీనియర్ డిసిఎం మనోజ్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబు, సీనియర్ డిఎంఇ మంగాచార్యులు, రైల్వే విద్యుత్ విభాగం సీనియర్ డివిజన్ ఇంజినీర్లు సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, సూర్యనారాయణ, సీనియర్ డిఇఎన్ కో-ఆర్డినేషన్ అక్కిరెడ్డి, సీనియర్ డిఓఎం డాక్టర్ శ్రావణ్‌కుమార్, డిఎస్‌సి మురళీకృష్ణ, ప్రత్యేక పనుల విభాగం ఎడిఇన్ రామస్వామి, రైల్వే ఉన్నత పాఠశాల ప్రన్సిఇపాల్ బి.మధుసూదనరావు, పిఆర్ఐ మురళీధర, స్టేషన్ మేనేజర్ జార్జ్ డానియల్, సీనియర్ డిఇఎన్ హెచ్ఎం కార్యాలయం సీనియర్ సెక్షన్ ఇంజినీర్లు శివారెడ్డి, నీలకంఠ ప్రసాద్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, స ఈనియర్ సబార్డినేట్లు, సిబ్బంది, రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో రైల్వే పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సొంత పార్టీకే షాక్ ఇచ్చిన చత్తీస్‌గఢ్ డిప్యూటి సిఎం

**రాయ్‌పూర్, సెప్టెంబరు 16:** ఛత్తీస్‌ఘర్ కాంగ్రెస్ రాజకీయాల్లో ఒక్కసారిగా పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ నేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి టిఎస్ దేవ్‌సింగ్ ఒక్కకారిగా ప్లేటు మార్చేఆరు. ఆయన ప్రధాని నరేంద్ర మోడీపై ప్రశంసల వర్షం కురిపించారు. తమ రాష్ట్రానికి ప్రధాని మోడీ ఎన్నో ఇచ్చారంటూ పొగడ్తలతో ముంచెత్తారు. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో క్రిటికల్‌కేర్ బ్లాక్‌లకు ప్రధాని శంకుస్థాపన చేసారు. ఒక లక్ష సికిల్‌సెల్ కౌన్సెలింగ్‌కార్డులను పంపిణీచేయడంతోపాటు అనేక ఇతర భారీ ప్రాజెక్టులనుప్రకటించారు. అంతకుముందు తమ రాష్ట్రానికి వచ్చిన ప్రధానిమోడీని స్వాగతించిన టిఎస్ దేవ్‌సింగ్ మోడీతోకలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మార్గదర్శకత్వంలో మేం రాష్ట్ర అభివృద్ధికోసం పనిచేస్తున్నామని, మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల ఎప్పుడూ వివక్షచూపించలేదని అన్నారు. ఇపుడు కూడాప్రధానిమోడీ రాష్ట్రానికి ఏదో ఇచ్చేందుకే వచ్చారని, ఇప్పటికే ఆయన రాష్ట్రానికి ఎన్నో ఇచ్చారని, ఎన్నో భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసారని అన్నారు. భవిష్యత్తులో కూడా మరెన్నో ప్రాజెక్టులు ఇస్తారని ఆశిస్తున్నట్లు దేవ్‌సింగ్ చెప్పారు. అయితే 2018లో కాంగ్రెస్ విజయం సాధించాక సీఎం పీఠం కోసం భూపేష్ భాగెల్, టిఎస్‌దేవ్‌ల మధ్య గట్టిపోటీ ఏర్పడింద.ఇ చివరికి హైకమాండ్ బాఘెల్‌కే బాద్యతలు అప్పగించింది. అప్పటి నుంచే దేవ్ పరోక్షంగా తన అసంతృప్తిని వ్యక్తంచేస్తూ వచ్చారు. కాంగ్రెస్‌కు విధేయమతగా ఉన్నందుకుగాను పార్టీ అధిష్టానం ఆయనకు డిప్యూటి సిఎంగా నియమించింది.

ఇపుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిఎస్‌దేవ్ ప్రధానిపై ప్రశంసలు కురిపించడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ దెబ్బతో కాంగ్రెస్ పార్టీ ఇరకాటంలో పడింది. చూస్తుంటే ఎన్నికలపుడు టిఎస్‌దేవ్ ఊహించని ట్విస్ట్ ఇవ్వబోతున్నట్లు కనిపిస్తోందని ఛత్తీస్‌ఘర్ కాంగ్రెస్‌నేతలు పేర్కొంటున్నారు.

# బెంగాల్‌లో బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ ఉక్కుపరిశ్రమ ఏర్పాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** క్రికెట్‌తోపాటు పారిశ్రామికరంగంలో కూడా బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్‌గంగూలీ దూసుకుపోతున్నారు. పశ్చిమబెంగాల్‌లో మూడవ స్టీల్‌ఫ్యాక్టరీని ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. 2007లోనే ఒక చిన్న స్టీల్‌ఫ్యాక్టరీని ప్రారంభించామని, ఐదారునెలల్లో మెదినిపూర్‌లోని సల్బోనిలో మరో కనఒత్త స్టీల్‌పరిశ్రమను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.



రాష్ట్రఅభివృద్ధికిప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని, అంతేకాకుండా 55 ఏళ్లకిందట మా తాతయ్య ప్రారంభించిన వ్యాపారానికి రాష్ట్రప్రభుత్వం ఎంతో మద్దతుగా నిలిచిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం గంగూలీ పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తోపాటే స్పెయిన్‌పర్యటనలో ఉన్నారు. ఇన్వెస్టర్లను ఆహ్వానించేందుకు వివిధ దేశాలు పర్యటిస్తున్న బెంగాల్ సీఎం బృందంలో ఇపుడు గంగూలీ కూడా ఉన్నారు. అలాగే సోషల్‌మీడియా ఎక్స్‌వేదికగా బెంగాల్ సంస్థల్లో స్పానిష్‌బాషను ప్రవేశపెడుతున్నట్లు పోస్టులు పెట్టారు. అయితే బెనర్జీ పర్యటనను ప్రతిపక్ష బిజెపి విమర్శించింది. కేవలం వెకేషన్‌కోసమే ఆమె స్పెయిన్‌కువెళ్లారని దెప్పిపొడిచింది.

# దేశంలో కరోనా తాజా కేసులు - 72

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 72 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,107కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,65,524మంది కోలుకోగా 554 మంది దేశంలోనిఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,029కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.దేశంలో కరోనా బారినపడి కోలుకుంటున్న రికవరీ రేటు 98.82 శాతంగా ఉంది.

# 'స్కిల్' వాస్తవాలపై లోకేష్ ఛాలెంజ్‌కు జగన్ సిద్ధమేనా?

## ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సూటిప్రశ్న



**అమరావతి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి అబద్ధాలకోరు అని.. ఆయన నోటినుంచి అసత్యాలుతప్ప నిజాలు రావని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు విమర్శించారు.. సిఎంగా చంద్రబాబు సంతకం పెట్టటం తప్పా? అని ప్రశ్నించారు. కేబినేట్‌లో తీసుకునే నిర్ణయాలకు, సిఎం, మంత్రులు బాధ్యత వహిస్తారా?అని ప్రశ్నించారు. శనివారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో అచ్చెన్నాయుడు పలువిషయాలను ప్రస్తావించారు.. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు వాస్తవాలపై పార్టీ జాతీయ అధికార ప్రతినిధి లోకేష్ ఛాలెంజ్‌కు జగన్‌రెడ్డి సిద్ధామా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు నాయుడికి వస్తున్నమద్దతు చూసి వైఎస్సార్సీ నేతలకు చెమటలు పడుతున్నాయన్నారు..శనివారం నిడదవోలు సభలోకాపునేస్తం పథకానికి నిధులు విడుదల చేస్తూ జగన్ చేసిన వ్యాఖ్యలపై అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు.. జగన్‌రెడ్డికి రాజ్యాంగంపై, కోర్టులపై నమ్మకం లేదని, తండ్రిఅధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ. 40 వేల కోట్లు దోచుకున్న ఆర్థిక ఉగ్రవాది అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు..అవినీతి పేటెంట్‌దారుడు జగన్‌రెడ్డి అని అన్నారు.ఆయన అవినీతిపై సాక్షాత్తూ సిబిఐ, ఇడిలే ఆధారాలు చూపాయన్నారు. అవినీతి మచ్చలేని నాయకుడు చంద్రబాబుపై సిగ్గులేకుండా కేసుపెట్టి ఇంకా ప్రజల ముందుకు వచ్చి జగన్‌రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబునాయుడుకి వ్యతిరేకంగా ఒక్క ఆధారం చూపించగలిగే దమ్ము, ధైర్యం జగన్‌రెడ్డికి ఉందా? అని ప్రశ్నించారు.. సీమెన్స్ యాజమాన్యం వచ్చి ప్రాజెక్టు గురంచి చంద్రబాబుతోచర్చిస్తే.. సీమెన్స్‌కు సంబంధమే లేదని జగన్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు.. పరిపానాపరమైన విధాన నిర్ణయాలపై సంతకాలుపెట్టం తప్పని ఏ రాజ్యాంగంలో ఉందని అన్నారు.. జగన్‌రెడ్డికి పరిపాలనపై అవగాహన లేదని అర్థమవుతోందని అన్నారు.. సిఎం సంతకాలు పెట్టటం రొటీన్ వ్యవహారమనిఅన్నారు. చంద్రబాబుకు వచ్చిన సానుభూతిని రాష్ట్ర ప్రజలస్పందనను చూసి వైఎస్సార్సీ నేతలకు ప్యాంట్లు తడిసిపోతున్నాయని అన్నారు.

అందుకే ప్రతిపక్ష నాయకులపై, పవన్‌కల్యాణ్‌పై దాడి చేస్తున్నారని విమర్శించారు.. రాష్ట్రంలో ప్రతిపక్షాలు బతికే పరిస్థితులు లేవి, పవన్‌కల్యాణ్ జైలుకు వెళ్లి చంద్రబాబును కలిసి రాష్ట్ర భవిష్యత్తు కోసం ఒక చారిత్రక నిర్ణయం తీసుకుంటే వైఎస్సార్సీ నాయకులు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. అవినీతి కేసుల్లోజగన్‌రెడ్డి జైలు కెళితే ఒక్క జగన్‌మోహన్‌రెడ్డినే అరెస్టు చేయటం ఘోరం, నేరం అని అరిచి అధికారులను కూడ బాధ్యులను చేయాలని క్రిందిస్థాయి కోర్టు నుంచి సుప్రీం కోర్టు దాకా వెళ్లిన ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి నేడు నీతులు మాట్లాడుతున్నారని అన్నారు.



# చంద్రబాబుకు వెంకన్న ఆశీస్సులుండాలి

## బాబుతో నేను కార్యక్రమంలో టిడిపి నేతలు

**తిరుపతి,సెప్టెంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత ,మాజీ సిఎం చంద్రబాబునాయుడుకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని, ఆయన ఈ కేసునుండి విముక్తులై జైలునుండి నిర్ధోషిగా రావాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు పసుపు దుస్తులు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చంద్రబాబును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపిందని, ఆరోజు నుండి రాష్ట్రంలోనేగాక దేశంలోని పలు రాష్ట్రాల్లో, విదేశాల్లో ఉన్న చంద్రబాబు అభిమానులు, ఎందరో మేధావులు,నాయకులు తదితరులు నిరసన తెలియజేస్తున్నారు.ఇందులో భాగంగా తిరుపతిలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాబుతో నేను పేరుతో ప్రత్యేక రిలే నిరాహారదీక్షలు చూస్తున్నారు. శనివారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి చిత్రపటం ఉంచి ప్రత్యేక పూజలు చేస్తూ, గోవిందనామస్మరణలతో భనలు చేశారు. చంద్రబాబుపై వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్ కుట్రలతో, కక్షతో నమోదు చేసిన కేసులు నుండి విముక్తికలగాలని, చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, త్వరగా బయటకు రావాలని వేడుకున్నారు.

## బ్రహ్మోత్సవాల్లో

# ధ్వజారోహణం ముఖ్యఘట్టం

### దర్భచాప, తాడు పవిత్రంగా అందజేత



**తిరుమల,సెప్టెంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభసూచకంగా ధ్వజారోహణం(రేపు) నిర్వహిస్తారు. ఇందుకు అవసరమైన దర్భచాప, తాడు టిటిడి అటవీశాఖ అధికారులు, సిబ్బంది సిద్ధం చేశారు. ఎంతో పవిత్రంగా సేకరించే దీన్ని 10 రోజుల ముందునుండే కసరత్తు చేస్తారు. దర్భలో శివదర్భ, విష్ణుదర్భ అనే రెండు రకాలులో విష్ణుదర్భ వినియోగిస్తారు. తిరుపతికి సమీపంలోని ఏర్పేడు అటవీప్రాంతంలో సేకరించి 22 అడుగుల పొడవు, ఏడున్నర అడుగుల వెడల్పుతో దర్భచాప, 200 అడగుల పొడవు తాడు తీసుకువచ్చి శనివారం మధ్యాహ్నం ఆలయంలోనికి చేర్చారు. ఎంతో పవిత్రంగా తెచ్చిన వీటిని రంగనాయకుల మండపంలో శేషవాహనంపైఉంచి పూజలు చేశారు. సోమవారం సాయంత్రం జరగనున్న ధ్వజారోహణంకు వీటిని వినియోగిస్తారు.



## దేవుని ఆశీస్సులందరిపై ఉండాలి

### తెలంగాణా హైకోర్టు సిజె జస్టిస్ అలోక్‌అరాధే

**తిరుమల,సెప్టెంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమలేశుని కరుణాకటాక్షాలతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, స్వామి ఆశీస్సులు అందరికీ కలగాలని వేడుకున్నట్లు తెలంగాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్‌అరాధేతెలిపారు. శనివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకున్న జస్టిస్ అరాధే తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోని దేవదేవుడిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

## టిడిపి కేంద్ర కార్యాలయంలో

# డాక్టర్ 'కోడెల' వర్ధంతి



శనివారం కోడెల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అచ్చెన్నాయుడు, యనమల తదితరులు

**అమరావతి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి సీనియర్‌నేత, మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు నాలుగో వర్ధంతిని శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కోడెల చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు..కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు,మాజీ మంత్రులు పీతల సుజాత, ఎమ్మెల్సీలు పరుచూరిఅశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్రయాదవ్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జీవి రెడ్డి, పార్టీ నాయకులు దారపనేని నరేంద్రబాబు, బుచ్చి రాంప్రసాద్,హసన్ బాషా, కోదూరు అఖిల్, గంటా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కోడెల పార్టీకి అందించిన సేవలను ప్రస్తుతించి నివాళులర్పించారు.

# కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తథ్యం : జిఎస్ చౌదరి



శనివారం ఏలూరులో బిజెపి జిల్లాధ్యక్షుడి ప్రమాణ స్వీకార సభలో మాట్లాడుతున్న ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయ చౌదరి

**ప్రభాతవార్త-ఏలూరు:** రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని బిజెపి ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. రాష్ట్రంలో బిజెపి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం ఏలూరు అంబికా ఫ్లవర్స్ ఫంక్షన్ హాలులో ఏలూరు బిజెపి అధ్యక్షుడిగా చౌటపల్లి విక్రమ్ కిషోర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం మాజీ జిల్లా అధ్యక్షుడు కొరళ్ల సుధాకర్ కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గారపాటి చౌదరి మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకువెళుతూ ప్రపంచ దేశాల మన్ననలు పొందుతోందని కొనియాడారు. రాబోయే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని బిజెపి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని అన్నారు. అధ్యక్షుడు విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలను కలుపుకుని బిజెపి అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళతామన్నారు. పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ పొత్తులతో సంబంధం లేకుండా ఏలూరు ఎంపి స్థానాన్ని గెలిచి బిజెపి నాయకత్వానికి బహుమతిగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి ఏపిఆర్ చౌదరి, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస వర్మ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరు లక్ష్మీనారాయణ, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీ రాణి, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, తదితరులు పాల్గొన్నారు.

# కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయండి




## రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రావు రఘునందనరావు

**ప్రభాతవార్త-ఏలూరు:** కోర్టు పరిధిలో వున్న కేసులను న్యాయపరంగా త్వరితగతిన పూర్తి చేసేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రావు రఘునందనరావు అన్నారు. శనివారం ఏలూరులోని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని న్యాయమూర్తులతో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ రఘునందనరావు న్యాయపరంగా కేసులు త్వరితగతిన పరిష్కారానికి అవసరమైన పలు సూచనలు, సలహాలు అందించారు. అదే విధంగా కేసుల విచారణ సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, కోర్టుల పనితీరుపై విశ్లేషించారు. అనంతరం జిల్లా కోర్టు, అదనపు జిల్లా కోర్టులను తనిఖీ చేశారు. జిల్లా అతిధి గృహానికి చేరు కున్న జస్టిస్ రఘునందనరావుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ ఘనస్వాగతం పలికారు. అదేవిధంగా ఏలూరు బార్‌అసోసియేషన్ అధ్యక్షులు అబ్బినేని విజయ్ కుమార్, ఇతర న్యాయమూర్తులు, మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# డబ్బులు ఎవరిపేరుతో వెళ్లాయో నిరూపించగలరా?



## అబద్ధాలతో అభివృద్ధి చంద్రుడ్ని అడ్డుకోలేరు

### టిడిపి జాతీయ అధికార ప్రతినిధి జీవి రెడ్డి

**అమరావతి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** షెల్ కంపెనీ ద్వారా చంద్రబాబుకు డబ్బులు ముట్టాయంటున్నవారు ,.. కాగితపు సాక్ష్యాలను చూపగలరా?, డబ్బులు ఏ రూపేణా,ఎవరి పేరుతో వెళ్లాయో నిరూపించగలరా? అని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి జివిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. శనివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు. షెల్ కంపెనీ ద్వారా డబ్బులు ముట్టాయంటున్నవారు అబద్ధాలతో అభివృద్ధిచంద్రుడ్ని జగన్‌రెడ్డి అడ్డుకోలేరన్నారు.. స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరిగిందని బుకాయించటంలో అర్థం లేదన్నారు. నాడు కోడి కత్తి డ్రామా తెదేపాకుసంబంధించిందని కట్టు కథ అల్లారని విమర్శించారు.. వివేకానందరెడ్డి హత్య టిడిపి చేయించిందని నారాసుర రక్తచరిత్ర అని పత్రికల్లో రాయించారని అన్నారు. ఆ తర్వాత కాదు ఇంకో 12 మందికి సంబంధాలున్నాయని అన్నారని, ఒక్కొక్కసారి ఒక్కొక్క స్టోరీ అల్లుతుంటారని విమర్శించారు.. వారి కథలను ప్రజలు నమ్మేస్థితిలో ఉండవన్నారు. చిన్నలూప్‌ను పట్టుకుని బురద జల్లటం వైఎస్సార్సీ ప్రభుత్వానికి మామూలే అన్నారు. చంద్రబాబు షెల్ కంపెనీ ద్వారా డబ్బులిచ్చి తను రసీదుతీసుకున్నారని అబద్ధాలు సృష్టించారన్నారు.. కోర్టులోఒకరకంగా, ప్రజలకు ఒకరకంగా చెబుతున్నారని దుయ్యబట్టారు.. రిమాండ్‌రిపోర్టు ఇంట్లో కూర్చిని వేక్‌గా రాశారని అర్థమవుతోందని అన్నారు. ప్రజలను బురిడీ కొట్టించాలని చూస్తున్నారనే విషయం తేలతెల్లమవుతోందని అన్నారు. 2009లోజగన్‌పై సిబిఐ కేసులుపెట్టాక 2012లోఅరెస్టు చేశాక చార్జిషీట్ ఫైల్‌చేశారని, 3వేలపేజీల పైచిలు కువారు చార్జిషీట్ తయారుచేశారని అన్నారు. జగన్‌పెట్టుబడి పెట్టిన సంస్థలపేర్లు, వివరాలు స్పష్టంగా సబ్‌మిట్ చేశారన్నారు. కాగా స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు కేసుకు సంబంధించి చంద్రబాబు షెల్ కంపెనీ ద్వారా డబ్బులు పొందారని చెబుతున్నారని, ఆ డబ్బులు ఎవరికిచ్చారు? ఎలాఇచ్చారు? ఏ రూపేణ ఇచ్చారో సాక్ష్యాధారాలతో రుజువుచేయగలరా? అని జివి రెడ్డి ప్రశ్నించారు.

# విజయవాడలో ఈ నెల 28నుంచి

# గార్బా, దాండియా నృత్యరీతుల్లో శిక్షణ

**విజయవాడ,సెప్టెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** దసరా ఉత్సవాల నేపథ్యంలో విజయవాడలో గార్బా, దాండియా నృత్యరీతుల కార్యశాల (వర్క్ షాప్)ను నిర్వహిస్తున్నారు.ఇందులో శిక్షణ కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లను ప్రారంభించినట్లు క్రియేటివ్ సోల్ వ్యవస్థాపకులు సుమన్‌మీనా,నేహా జైన్ తెలిపారు. వర్క్‌షాపును ఈనెల 28 నుంచి ప్రారంభించి అక్టోబరు 4వ తేది వరకు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబరు 27వ తేదితో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ముగుస్తుందన్నారు.విజయవాడ నగరంలోని బెంచి సర్కిల్ సమీపంలోని జ్యోతి కన్వేన్షన్ సెంటర్లో ఉదయం 11గంటల నుండి 1గంట వరకు,సాయంత్రం 4గంటల నుండి రాత్రి 10గంటలకు ప్రత్యేక దాండియా ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రధాన ప్రయోజకులుగా జీఎం మాడ్యులర్ వ్యవహ రిస్తుందన్నారు.మరిన్ని వివరాలకు 8008268885, 9803911717నెంబర్లుతో సం ప్రదించ వచ్చుని నేహా జైన్ తెలిపారు.దసరా వేడుకల నేపథ్యంలో అక్టోబరు 15వ తేదిన దాండియా గార్జా 2023 మెగా ఈవెంట్ లబ్బిపేట, ఎస్ఎస్ కన్వెన ్షన్ సెంటర్‌లో నిర్వహిస్తామని సుమన్ మీనా వివరించారు. శిక్షణ కోసం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన స్టెపహ్ ఆఫ్ డాన్స్ అకాడమీ నుంచి ప్రత్యేకంగా శిక్షకులు వస్తున్నారని తెలిపారు. సాధారణంగా ఉత్తర భారతదేశానికే పరిమితం అయిన గార్బా,దాండియా నృత్యరీతులను ఆంధ్రప్రదేశ్‌కు పరిచయం చేసే క్రమంలో 2017వ సంవత్సరం నుంచి విజయవాడలో వర్క్‌షాపును నిర్వహిస్తున్నామన్నారు. దసరా వేడుకసందర్భంగా జరిగే మెగా ఈవెంట్స్ లో దాండియా,గర్బా నృత్యాలతో పాటు గుజరాతీ సంగీత కళాకారులు పాటలు, వాయిద్య కళాకారుల వీనుల విందైన సంగీతం అందిస్తారని సుమన్‌మీనా తెలిపారు.

# బాబు అరెస్టుపై న్యూజెర్సీలో ఎన్నారైల నిరసన

## టిడిపి-జనసేన జెండాలతో భారీ ర్యాలీ




చంద్రబాబుకు మద్దతుగా న్యూజెర్సీలో ర్యాలీ నిర్వహించిన తెలుగు ప్రజలు

**అమరావతి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ఇప్పటికే జాతీయస్థాయిలో పెద్దఎత్తున స్పందిస్తున్నారు..అంతేకాకుండా ఎన్నారైలు కూడ తమ నిరసనను తెలియజేస్తున్నారు.. తాజాగా అమెరికాలో పెద్దఎత్తున తెలుగు ప్రజలు రోడ్లపైకి చంద్రబాబుకు తమ మద్దతు తెలిపారు. న్యూజెర్సీలో చంద్రబాబుకు మద్దతుగా పెద్దఎత్తున తెలుగు ప్రజలు నిరసలో పాల్గొన్నారు. తెలుగుదేశం- జనసేన పార్టీజెండాలతోభారీ ర్యాలీ చేశారు. ఉమ్మడి రాష్ట్ర సిఎంగా చంద్రబాబు తీసుకొచ్చిన విద్యాప్రమాణాల వల్లే తాము విదేశాల్లో స్థిరపడ్డామని పలువురు ప్రవాసాంధ్రులు తెలిపారు..న్యాయం కావాలి... చంద్రబాబు విడుదల కావాలనే నినాదాలతో అమెరికా రోడ్లపై ప్రవాసాంధ్రులు కదం తొక్కారు.. చంద్రబాబు అరెస్టు అక్రమం అంటూ అమెరికా వీధుల్లో తెలుగు ప్రజలుహోరెత్తించారు. సైకో పోవాలి సైకిల్‌రావాలి.. అనేనినాదాలతోభారీ ర్యాలీ జరిపారు. ఎపిలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

# 'స్కిల్' కేంద్రాలను సందర్శిద్దాం రండి

## వైఎస్సార్సీ నేతలకు, అజయ్ కల్లంరెడ్డి, ప్రేమ్‌చంద్రారెడ్డిలకు ఇదే ఆహ్వానం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర యాదవ్ వెల్లడి



**అమరావతి,సెప్టెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో, స్కిల్ డెవలప్ మెంట్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ సెంటర్లు, ట్రెనింగ్ డెవలప్‌మెంట్ సెంటర్లు 36ఉన్నాయని, ఈ కేంద్రాలను సందర్శించటానికి వైఎస్సార్సీ సిద్ధమా? అని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి బీదా రవిచంద్ర యాదవ్ వైఎస్సార్సీ ప్రభుత్వపెద్దలను ప్రశ్నించారు.. శనివారం అమరావతిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల సందర్శనకు వెళ్తున్నవారిని ఎందుకు అందుకుంటున్నారని ప్రశ్నించారు.. సెంటర్లు నిర్వహిస్తున్న యూనివర్సిటీ, కాలేజీల యాజమాన్యాలను ఎందుకు బెదిరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని 42 స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ల సందర్శనకు వైకాపా మంత్రులను, ఎమ్మెల్యేలను,. మీడియాను, వైఎస్సార్సీ అనుబంధ మీడియాను స్వాగతిస్తున్నామన్నారు.. రండి అందరంకలిసి పర్యటిద్దామని పేర్కొన్నారు. అక్కడ ఉన్న వాస్తవాలను తెలుసుకుందాం అని అన్నారు. కేంద్రం ఇచ్చిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్‌డిజైన్ లేనే లేవంటున్నవారు ఢిల్లీకివచ్చి నిర్ధారించుకోగలరా? అని సూటిగా ప్రశ్నించారు.. ప్రభుత్వ సలహాదారులు అజయ్ కల్లం రెడ్డి, ప్రేమ్ చంద్రారెడ్డిలతోకలిసి అన్ని సెంటర్లు తిరుగుదామని అన్నారు. రాగలరా?అని ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చిన సెంటర్లు లేనేలేవనటం విడ్డూరమన్నారు.. ఇంకా పలు వాస్తవాలను అవాస్తవాలుగా మాట్లాడుతున్నవారు కూడా మాతో రావాలని కోరారు. ఢిల్లీకి వచ్చి సెంట్రల్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్‌లోఉన్న సెంటర్లను మదింపు చేసేవారు సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పరికరాలు ఇచ్చారా? లేదా? అని నిర్ధారించుకుందామన్నారు. వారికి సర్టిఫికెట్లు ఇచ్చారా;? లేదా;? అని కూడ నిర్ధారించు కుందామని పిలుపునిచ్చారు.. అజయ్‌జైన్, రావత్‌లు కూడా రావాలని కోరారు. ఈ ప్రపంచానికి రథసారథులైన యువత జీవితాలను ఈ ప్రభుత్వం బుగ్గిపాలు చేస్తోందన్నారు.ప్రతిభున్న యువత బతుకులను ఛిద్రం చేస్తోందన్నారు. యువతకు బంగారు భవిష్యత్తును ఇవ్వాల్సిందిపోయి వారి అభివృద్ధి నిరోధకులుగా మారారని విమర్శించారు.. సిఐడి చీఫ్ సంజయ్ తన చిలకపలుకులు మానుకోవాలన్నారు.ఆయన పొన్నవోలు సుధాకర్‌రెడ్డి అసిస్టెంటా? అనే అనుమానం కలుగుతోందన్నారు. ఎందుకిలా విషప్రచారం చేస్తున్నారో అర్థం కావటం లేదన్నారు.

సంజయ్ అధికారిగా తన పరిమితిని అతిక్రమించారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల సందర్శనకు ప్రభుత్వాధికారులురావాలని కోరారు.. ఇప్పటికైనా వైఎస్సార్సీ ప్రభుత్వం లేని అవినీతి గురించి ప్రచారంచేయటం, గందరగోళం సృష్టించటం మానాలన్నారు.భవిష్యత్తులో వీరికి ప్రజల చేతిలోఇబ్బందులు తప్పవని రవిచంద్ర యాదవ్ అన్నారు.

# మూడురోజుల పాటు షార్‌లో రిటైర్డ్ ఉద్యోగుల సమావేశాలు

## సమస్యలను ఇస్రో పెద్దలకు చేరవేసిన నాయకులు




షార్‌లో రిటైర్డ్ ఎంప్లాయిస్‌తో సమావేశమైన డైరెక్టర్ రాజరాజన్ తదితరులు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** ఐఎస్ఆర్ఓ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్స్ కౌన్సిల్ సమావేశాలు శ్రీహరికోటలో మూడురోజుల పాటు నిర్వహించారు. దేశంలోని 10 ఇస్రో సెంటర్ల నుంచి కనీసం వందమంది ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొని ఉద్యోగ విరమణ చేసిన తర్వాత ఇస్రో ఉద్యోగుల సమస్యల గురించి చర్చించారు. చివరిరోజు శనివారం ఉద్యోగ సంఘాల నాయకులు ప్రత్యేకంగా చర్చించి ఇస్రో పెద్దలకు తమ సమస్యల గురించి చెప్పారు. ప్రత్యేకించి పెన్షన్లు, సిపిఎఫ్, జిపిఎఫ్, ఇంక్రిమెంట్లు వంటి వాటిపై ఇస్రో ఉన్నత శ్రేణి ప్రతినిధులు స్పందించాలని కోరారు. శ్రీహరికోటలోని కల్పన అతిథిగృహంలో జరిగిన ఈ సమావేశాలలో చెన్నై, నెల్లూరు, శ్రీహరికోట ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఆరునెలలకోసారి ఈ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తామని ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. సమావేశాలకు షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ హమీద్ తదితరులు హాజరు కావడంతో సమస్యలు చెప్పుకునే అవకాశం రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు లభించింది.

జాతీయ స్థాయి అధ్యక్షుడు జాన్సన్ ఎస్ ఫెర్నాండెజ్, ప్రధాన కార్యదర్శి పరంధామన్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించగా శ్రీహరికోట రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, చెన్నై అసోసియేషన్ అధ్యక్షుడు సెల్వరంగరాజన్, నెల్లూరు అసోసియేషన్ అధ్యక్షుడు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం లేకుండా భద్రత

## - బ్రహ్మోత్సవాల వేళ డిజిపితో కలసి డిఐజిలు తనిఖీలు



**తిరుమల,సెప్టెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో భక్తులకు, ప్రముఖులకు చిన్నపాటి అసౌకర్యం కలగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది పనిచేయాలని రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథరెడ్డి ఆదేశించారు. తిరుమలవంటి పుణ్యక్షేత్రంలో నిత్యం లక్షమంది భక్తులు వస్తున్నారని, బ్రహ్మోత్సవాల వేళ మరింత అదనంగా వచ్చే అవకాశం ఉండటంతో భక్తుల భద్రతకు మరింతగా నిఘా ఉంచాలన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి వాహనసేవల్లో చిన్నపిల్లలు, వృద్ధులు, పెద్దలు తప్పిపోకుండా జియోట్యాగింగ్ చేసేలా ఆదేశాలిచ్చామన్నారు. గోవిందుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి మొదలుకానున్న నేపథ్యంలో, సోమవారం సాయంత్రం తిరుమలకు సిఎం జగన్ వస్తుండటంతో తిరుమలలో భద్రతా ఏర్పాట్లు, భక్తులకు రక్షణ, గ్యాలరీల్లోకి ప్రవేశించే, నిష్క్రమణ మార్గాలు, ఆలయం వద్ద వాహనసేవలు సమయంలో ఆచరించాల్సిన జాగ్రత్తలు తదితర వాటిపై శనివారం రాత్రి పోలీసు హెడ్‌క్వార్టర్స్ డిఐజిలు ఎస్‌వి రాజశేఖరబాబు, రవిశేఖర్, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, నెల్లూరు జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్‌ఓ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, తిరుమల సిఐ జగన్మోహన్‌రెడ్డితో కలసి డిజిపి రాజేంద్రనాథరెడ్డి ఆలయముందు, మాడవీధులు,గ్యాలరీలు తనిఖీలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భక్తుల భద్రత, సిసి కెమెరాల నిఘా, ఆధునిక సాంకేతిక వినియోగించి చేపట్టనున్న భద్రతా అంశాలను తిరుపతి ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి డిజిపికి వివరించారు. బ్రహ్మోత్సవాల్లో భక్తుల రద్దీ, ట్రాఫిక్ సమస్యల అధిగమించడం, విఐపిలు, సామాన్యభక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గరుడసేవ రోజు అదనంగా భద్రతను కల్పించడం జరుగుతుందని డిజి తెలిపారు. మాఢవీధులు, ఇన్నర్,ఔటర్ రింగురోడ్డుల్లో భద్రతా ఏర్పాట్లు నిరంతరం కొనసాగుతుందన్నారు.

# హిందూ ధర్మం ఓ అమృత కలశం

## - రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా



ప్రచారరథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రోజా, పక్కన ఎమ్మెల్యే బాబు, ఆలయ ఛైర్మన్, ఈఓలు

**కాణిపాకం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** హిందూ ధర్మం ఓ అమృత కలశమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా అన్నారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ, కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కాణిపాకం దేవస్థానం ప్రచారరథం ప్రారంభోత్సవం, ధర్మప్రచార వైభవోత్సవ సభ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ధర్మప్రచార మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 16 నుండి అక్టోబర్ 15 వరకు కాణిపాకం దేవస్థానం ప్రచారరథం ద్వారా జిల్లాలోని మారుమూల గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల్లో ధర్మ ప్రచారాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నారు. ఈప్రచారరథాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా ప్రత్యేకపూజల అనంతరం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి రోజా స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులతో కలసి స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. అనంతరం స్వామివారికి జరిగిన అభిషేకం సేవలో పాల్గొన్నారు. అలాగే అలంకరించిన సిద్ది బుద్ది సమేత ఉత్సవమూర్తులను ప్రధాన ఆలయం నుండి మంగళవాయిద్యాల నడుమ తీసుకువచ్చి రథంపై ప్రతిష్ఠించి ప్రత్యేకపూజలు నిర్వహించి రథాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఆలయ మాడవీధుల్లో ప్రచారరథాన్ని ఊరేగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని తెలిపారు. అటువంటి వాటిని ప్రజలకు తెలియజేసే ఈప్రచార కార్యక్రమకంను తన చేతుల మీదుగా ప్రారంభించడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరూ భగవంతున్ని ఆరాధించాలి,పూజించాలి, ధూపారాధన చేయాలి, పదిమందికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఆలయాలకు వెళ్ళాలి, మంచి మనస్సుతో భగవంతుని ఆశీస్సులు తీసుకుని పదిమందికి సాయం చేయాలని అన్నారు. నేడు మనుషుల్లో పాప పుణ్యాలు లేకుండా పోయాయని ఈనేపథ్యంలో సీఎం జగన్ ధర్మ ప్రచారాన్ని నిర్వహిస్తుండడం ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రతి పల్లెలో మన సంస్కృతి గురించి, ధర్మం గురించి మన దేవుళ్ళ గురించి దేవుళ్ళకు చేసే పూజల గురించి వివిధ రకాల కళా ప్రదర్శనల నడుమ చేసుకుంటూ పోతున్నామని మంత్రి రోజా తెలిపారు. ఈకార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని భగవంతుని ఆశీస్సులు పొందాలన్నారు. అలాగే దేవుడు, ప్రకృతి, మానవుడు మన హిందూ ధర్మానికి మూలాధారమని తెలిపారు, హిందూ ధర్మం ఓ అమృత కలశమని ఎంతో ఉన్నతమైన హిందూ ధర్మాన్ని తమ భావితరాలకు అందించాల్సిన అవసరం వుందన్నారు.




## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్న హిమాన్స్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన నర్సరీ విద్యార్థి బండి హిమాన్స్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించాడు. జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన బండి ఉదయ్-ప్రియాంకల కుమారుడు హిమాన్స్ చేగు విద్యాలయంలో నర్సరీ చదువుతున్నాడు. ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన రైమ్స్ పోటీలలో హిమాన్స్ అత్యుత్తమ ప్రతిభ కనపర్తి అరుదైన రికార్డు సాధించాడు. దీంతో చేగు విద్యాలయ ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు, యాజమాన్య ప్రతినిధులు, విద్యాలయ ఉపాధ్యాయులు, సిబ్బంది హిమాన్స్‌ను అభినందించారు.

# ప్రజాబలంతో ఆంధ్రప్రదేశ్ హక్కులను సాధిస్తాం

## జై ఆంధ్ర ఉద్యమ వేదిక అధ్యక్షుడు, ప్రముఖ సినీ హీరో నిర్మాత ఎల్ రాంకీ



సమావేశంలో మాట్లాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకుడు ఫణిరాజ్

**విజయవాడ, సెప్టెంబరు 16, ప్రభాతువార్త' :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని పార్టీలు విస్మరించాయని, అభివృద్ధిని కాంక్షిస్తున్న కొన్ని పార్టీలను ప్రజా సంఘాలను కూడగట్టుకుని ప్రజలను ప్రేరిపిస్తామని ప్రజాబలంతో ఆంధ్రప్రదేశ్ హక్కులను సాధిస్తామని జై ఆంధ్ర ఉద్యమ వేదిక అధ్యక్షులు, ప్రముఖ సినీ హీరో నిర్మాత ఎల్ రాంకీ అన్నారు. శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగి జై ఆంధ్ర ఉద్యమ వేదికపై ఆయన మాట్లాడుతూ ముల్కి రూల్స్‌కి వ్యతిరేకంగా 1972లో తెన్నేటి విశ్వనాధం, కాకాని వెంకటరత్నం, గౌతు లచ్చన్న వంటి వారి ప్రేరణతో జై ఆంధ్ర ఉద్యమం మొదలయిందని, నాడువిడదీయకుండా, నేడు విడదీసి తీవ్ర అన్యాయం చేశారన్నారు. కొత్త రాజధాని కట్టుకుంటుంటే శంఖుస్థాపనకి వచ్చిన ప్రధాని మోడి పిడికెడు మట్టి ఇచ్చి ఆంధ్రుల నోట్లో మట్టికొట్టారని ఆరోపించారు. ఇటువంటి ప్రధానిని ఇంతకు ముందెన్నడు చూడలేదని, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలుపరచకుండా ఉన్న ఒక స్టీల్ ప్లాంట్‌ని అమ్మేస్తుంటే, ఇక్కడ ఉన్న ప్రధాన రాజకీయ పార్టీల్లో ఏ ఒక పారీకి కూడా కేంద్రాన్ని నిలదీసే దమ్ము లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చెన్నయ్‌తో కలసి వున్న తెలుగువారిని అడుగడుగునా అవమానిస్తుంటే పొట్టి శ్రీరాములు పోరాటం వల్ల ఆంధ్రప్రదేశ్‌గా అవతరిస్తే నిజాం పాలనలో ఉన్న తెలంగాణతో మనల్ని కలిపారని, తెలంగాణ వారు మీరిక్కడ వారు కాదంటే మూట ముల్లె సర్దుకుని అభివృద్ధిని అక్కడ విడిచిపెట్టి ఇక్కవకు వచ్చామన్నారు. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ నాయకులు మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ప్రదాన పార్టీ కూడా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఏమిటని ఆలోచించకుండా కేవలం కుల ఘర్షణలకు తావివ్వడం, ప్రజలను తాయిలాలతో మభ్యపరచడం తప్పించి, అభివృద్ధికి తావివ్వకుండా, భావితరాల భవిష్యత్ గురించి ఆలోచన లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఉద్యమ కార్యాచరణ కోసం, ప్రజలను చైతన్య పరచడం కోసం, భావ స్వారూప్యం కలిగిన ఇతర రాజకీయ పార్లీను అన్ని ఒక తాటిమీదకు తీసుకొచ్చి, కేంద్రం మెడలు వంచుతామని అన్నవారికి సిగ్గువచ్చేటట్లుగా ప్రజలతోనే కేంద్రం మెడలు వంచేటట్లు చేస్తామని, ఈ ఉద్యమం బలపడటానికి దేనికైనా తెగిస్తామని అన్నారు. ఈ వేదికను పంచుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు ఫణిరాజ్ మాట్లాడుతూ 1972 జరిగిన జై ఆంధ్ర ఉద్యమాన్ని స్పూర్తిగా తీసుకొని ఇప్పుడు ప్రత్యేక హోదా కోసం, విభజన హామీల అమలు కోసం ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు.

# మంచి చేసేదెవరో ఆలోచించండి

## - అభిమానం తప్పు కాదు, తాకట్టు పెట్టొద్దు డిప్యూటి సిఎం కొట్టు స్పష్టం

**తాడేపల్లిగూడెం,సెప్టెంబర్16,ప్రభాతవార్త** మావోడు...మనోడు...అని కాదని, మనకు మంచి చేసేదెవరో ఆలోచించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ హితవు పలికారు. అభిమానాన్ని తాను తప్పు పట్టడంలేదని, కాని అదే సమయంలో అభిమానాన్ని తాకట్టు పెట్టొద్దు అని మాత్రం చెబుతున్నానని విస్పష్టంగా పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు మావోడని తెలుగుదేశం పార్టీకి, పవన్ కళ్యాణ్ మనోడని జనసేన పార్టీకి గుడ్డిగా ఓటు వేయవద్దని సూచించారు. మనకు మంచి చేసేదెవరో ఆలోచించాలని కోరారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని చూసాం, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏం చేసాడో చూసాం, నేడు వైకాపా ప్రభుత్వాన్ని చూస్తున్నాం...ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఏమి చేస్తున్నారో చూస్తున్నాం....ఓటు వేసే ముందు ఎవరు జనానికి మేలు చేసారు అనేది ఒక్కసారి ఆలోచించి వేయాలన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం అలంపురం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. గ్రామంలో ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఏర్పరచుకుని పట్టాలు కోసం ఎదురు చూసిన 74 మందికి ఇంటి స్థలం పట్టాలను డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ చేతులు మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లుగా వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ద్వారా ప్రతీ కుటుంబానికి లక్షల రూపాయల్లో ఆర్థిక లబ్ది చేకూర్చారన్నారు. గతంలో ఏనాడైనా ఏ ప్రభుత్వమైనా ఏ ముఖ్యమంత్రి అయినా ఇన్ని పథకాలు ఇచ్చారా, ఇన్ని లక్షల రూపాయలు లబ్ది చేకూర్చారా? అని ఆయన గడప గడపకు కార్యక్రమంలో లబ్ధిదారులను ప్రశ్నించగా లేదంటూ వారి నుంచి సమాధానం వచ్చింది. మరి మన కుటుంబాలకు ఇంత మేలు చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని, ఈ ముఖ్యమంత్రిని నిలబెట్టుకుందామా? అంటూ ప్రశ్నించగా నిలబెట్టుకుంటామంటూ వారి నుంచి సమాధానం వచ్చింది. కేవలం ఇంటి స్థలం పట్టా ఇవ్వడమే కాదు, ఇల్లు కట్టుకోవడానికి తమ ప్రభుత్వం రూ.2.25 లక్షలు ఆర్థిక సహాయం చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో యాత్రలు ద్వారా శాంతి భద్రతలు సమస్య సృష్టించాలని తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రయత్నించినా తమ ప్రభుత్వం ఎంతో సంయమనంతో వ్యవహరించిందన్నారు. ధర్మం పక్షాన నిలబడి పేద ప్రజల కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికి భగవంతుడు అన్ని రకాలుగా సహకరిస్తున్నాడన్నారు. తెలుగుదేశంలో ఒరిగిందేమిటి? నేడు వైకాపాలో జరుగుతున్నదేంటి? అనేది ఒక్కసారి ఆలోచించాలని కోరారు. పవన్ కళ్యాణ్ కేవలం తన స్వార్థం కోసం కార్యకర్తలను బలి పశువులను చేస్తున్నాడని విమర్శించారు. జనసేనకు ఓటు వేస్తే చంద్రబాబుకు వేసినట్లు అన్నారు. కులం ముఖ్యం కాదని ఎవరు న్యాయం చేస్తున్నారనేది ముఖ్యమన్నారు. దేశంలోనే ఇవాళ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదర్శ పాలన అందిస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న వారిపై అభిమానం అనేది రోజురోజుకీ ఐస్ ముక్కలా కరిగిపోతుందని, కాని జగన్ పై మాత్రం రోజురోజుకీ అభిమానం పెరుగుతోందన్నారు.



## ఢిల్లీలో లోకేష్‌బాబుతో జెసి పవన్‌రెడ్డి భేటీ

**అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా టిడిపి యువ నేత జెసి పవన్‌రెడ్డి రాజకీయాల్లో మౌనం వీడారు. కొన్నేళ్లు రాజకీయాల్లో స్తబ్దతగా ఉంటూ వచ్చిన జెసి పవన్‌రెడ్డి శనివారం ఢిల్లీలో ప్రత్యక్షం అయ్యారు. మళ్లీ రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేందుకు నిర్ణయించుకోవడంతో జెసి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ స్కిల్ డెవలప్‌మెంట్‌స్కాంలో చంద్రబాబునాయుడు అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్న వైసీపీ నాయకుల గురించి ఢిల్లీలోని పెద్దలను కలిసేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు ఢిల్లీ వెళ్లారు. లోకేష్ బాబుతో కలిసి ఢిల్లీ పెద్దలను కలిసే కార్యక్రమంలోభాగంగా ఢిల్లీలో టిడిపి పార్లమెర్ సభ్యులు కమిటీ సమావేశంలో అనంతపూర్ పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ జెసి పవన్‌రెడ్డి కూడా పాల్గొని నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ లోకేష్‌బాబుకి సంఘీభావం తెలిపారు. భవిష్యత్తులో వైసీపీని ఆంధ్రప్రదేశ్ ఓడించేందుకు ప్రజలలో చైతన్యం తేవాలని, జగన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వాన్ని 2024 సార్వత్రిక ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని, ఇతర భవిష్యత్తు కార్యక్రమాలపై టిడిపి ఎంపిలతో చర్చించారు. ముఖ్యంగా జనసేన పార్టీ టీడీపీ పార్టీతోనే కలసి రాష్ట్రంలో వైసీపీ అరాచకాలకు చరమగీతం పాడేందుకు పొత్తుకు సిద్ధం అని తెలిపిన జనసేన పార్టీ పవన్‌కళ్యాణ్‌కి ఈ సందర్భంగా జెసి పవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీ అమృత వనంలో ఇంటింటా సేకరించిన మట్టి వినియోగం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈతకోట తాతాజీ

**తాడేపల్లిగూడెం,సెప్టెంబర్16,ప్రభాతవార్త** ఆజాద్ కా అమృత్ మహోత్సవాల ముగింపు సందర్భంగా చేపట్టిన మన మట్టి-మన దేశం కార్యక్రమంలో ఇంటింటా సేకరించిన మట్టి, బియ్యం ను ప్రధాని నరేంద్ర మోది ప్రభుత్వం నిర్మిస్తున్న అమృత్ వనంలో వినియోగించి దీనిలో అందరినీ భాగస్వాములను చేయడం జరుగుతోందని భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఈతకోట భీమశంకరరావు (తాతాజీ) అన్నారు. బి.జె.పి. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మన మట్టి-మన దేశం కార్యక్రమంలో స్థానిక కొబ్బరి తోట, సీతారాంపేట తదితర ప్రాంతాల్లో ఇంటింటా మట్టి, బియ్యం సేకరించారు. ఈ కార్యక్రమం ద్వారా అందరూ అమర వీరుల స్మారక వనం అమృత వనం నిర్మాణంలో భాగస్వాములయ్యారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోది చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా మంచి స్పందన లభించిందని వివరించారు.

# మచ్చలేని చంద్రుడుగా బయటికి రావాలి

## నెట్టికంటి ఆంజినేయస్వామి దేవాలయంలో టెంకాయలు కొట్టిన టిడిపి నేత పిజెఆర్



**అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై శనివారం గుంతకల్లుమండలం కసాపురం ఆలయంలో టిడిపి సీనియర్‌నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి 101 టెంకాయలు కొట్టి వేత పండితులచే పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్‌రెడ్డి అభివృద్ధిని మరిచి కక్ష సాధింపులో భాగంగా బాబుని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఎటువంటి ఆధారాలు లేకపోయినప్పటికీ తన సొంత రాజ్యాంగం రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఉపయోగించి అరెస్టు చేయించారన్నారు.

మరో పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజినేయ స్వామి కృప కటాక్షాలతో మచ్చలేని చంద్రుడిగా నారా చంద్రబాబునాయుడు బయటికి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పని అయిపోయింది

## - టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**సూళ్లూరుపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని అయిపోయిందని, ఆయనకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం సూళ్లూరుపేటలో గత ఐదురోజులుగా నిర్వహిస్తున్న నిరాహార దీక్ష శిబిరంలో ఆయన పాల్గొని పార్టీ నేతలకు, కార్యకర్తలకు సంఘీభావం ప్రకటించారు.



చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని దేశంలోని ప్రజలతో పాటు అంతర్జాతీయంగా ఉన్న వారు కూడా తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. ఎప్పుడూ లేనివిధంగా, విజయవాడ, హైదరాబాద్, కర్నాటక ప్రాంతాల్లో ఐటి ఉద్యోగులు రోడ్లుపైకి వచ్చి ఆందోళనలు చేశారన్నారు. లండన్‌లోనూ ఇదేవిధంగా ప్రదర్శనలు చేశారని తెలిపారు. చంద్రబాబునాయుడికి ఉన్న మంచి పేరు, 45 సంవత్సరాల మచ్చలేని రాజకీయ జీవితం ఆయనకు ఇప్పుడు అండగా ఉందన్నారు. కేవలం వ్యక్తిగత కక్షలతో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు జగన్, ఆయనతో పాటు ఉండే బృందం అల్లిన కట్టుకథ అన్నారు. ఇప్పటివరకు జగన్‌మోహన్‌రెడ్డి ఆరు లక్షల కోట్లు చంద్రబాబునాయుడు అవినీతి చెశారని చెప్పుకుంటూ వచ్చారని, ప్రస్తుతం ఆ సంఖ్య 371 కోట్లకు దిగిందన్నారు. అంటే ఆయన ఆరోపణల్లో ఎంతమాత్రం నిజం ఉందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా 2015వ సంవత్సరంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం మూడు సంస్థలతో ఒప్పందం చేసుకొని రెండు లక్షల 70వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి అవినీతి జరగలేదని అణాపైసాలతో సహా ఆ సంస్థలు ప్రస్తుతం లెక్కలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇవేమీ పట్టనట్లు కేవలం చంద్రబాబును జైలుకు పంపాలన్న ఉద్దేశం మాత్రమే జగన్‌లో కనిపిస్తోందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ, జనసేన కలిసి పోటీచేస్తాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించడంతోనే రాష్ట్రంలో ప్రభంజనం మొదలైందన్నారు. ఈ ప్రభంజనం పెనుతుఫాన్‌గా మారి వైసీపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించి వేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అభివృద్ధి చేయకపోగా, బటన్ నొక్కుతూ అర్థంపర్థం లేని అభివృద్ధి చేశానంటూ ప్రకటనలు జారీ చేయడం తప్ప జగన్‌మోహన్‌రెడినడ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ఆరు నెలల్లోనే జగన్‌మోహన్‌రెడ్డి ఇంటికి పోవడం ఖాయమని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పరసా రత్నం, తిరుపతి పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, చిట్టేటి పెరుమాళ్లు, మెస్ రమణయ్య, బండారు ఆంజనేయులు, మాధవనాయుడు, బొమ్మన్ శ్రీధర్, వేనాటి జనార్ధన్‌రెడ్డి, పూడి సెల్వం, బుద్ది విజయలక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## నిరంకుశ ప్రభుత్వాలకు చరమగీతం పాడేందుకు కార్మికలోకం ఏకం కావాలి

### - ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్




**అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలోని బిజిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎఐటియుసి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 3 రోజులపాటు జరుగుతున్న రాష్ట్రస్థాయి ఉద్యోగ కార్మిక, వైజ్ఞానిక శిక్షణ తరగతులు శనివారం రెండవ రోజుకు చేరాయి. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐజెయు జాతీయ కార్యదర్శి సోమసుందర్ నేతృత్వంలో జరిగిన శిక్షణా తరగతుల్లో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, వక్తలు ప్రొఫెసర్ అంజిరెడ్డి, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, సీనియర్ నాయకుడు రమేష్ ఇతర నాయకులు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రధానంగా కార్మికుల హక్కుల కోసం ఎఐటియుసి చేస్తున్న పోరాటాలు, అసంఘటిత రంగం ప్రాముఖ్యత, కర్తవ్యాలు, సామ్రాజ్య వాద ప్రపంచీకరణ భారతదేశ సామాజిక ఆర్థిక రంగాలపై ప్రభావం, మతం కులం వర్గం, వర్గపోరాటాలు అనే అంశలపై వక్తలు సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఎపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, నాయకులు కృష్ణుడు, రాజు, శ్రీనివాసులు, భాష, నారాయణ, అక్బర్, కృష్ణానాయక్, శివకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యాడికి మండలం నిట్టూరులో మూడు హత్యలు

## కలవరపాటుకు గురైన గ్రామస్థులు



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రి,సెప్టెంబరు16,ప్రభాతవార్త:** తాడిపత్రి పోలీసు సబ్‌డివిజన్ పరిధిలోని యాడికి మండలం నిట్టూరులో శనివారం తెల్లవారు జామున జరిగిన మూడు హత్యలతో అటు గ్రామస్తులు, ఇటు పోలీసులు కలవరపాటుకు గురయ్యారు. పోలీసులు, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా యాడికి మండల పరిధిలోని నిట్టూరులో బాలరాజు(52), సుంకమ్మ(47) దంపతులు రజక వృత్తితో జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి ఇంటి బయట చెట్టుకింద ఆదమరచి నిద్రిస్తుండగా వారి ఇంటి ఎదురుగా ఉన్న ప్రసాద్ కొడవలి (మచ్చుకత్తి)తో బాలరాజుపై హఠాత్తుగా దాడి చేశాడు. మెడపై బలమైన గాయం కావడంతో బాలరాజు ప్రతిఘటించలేకోపోయాడు. పక్కనే పడుకొని ఉన్న సుంకమ్మ తన భర్తను చంపవద్దని కాళ్లు పట్టుకున్నా కూడా నిర్దాక్షిణ్యంగా ఆమెను కూడా నరికేశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో దంపతులిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. సమీపంలోని మరో వ్యక్తి ఈ అలికిడిని చూసి కేకలు వేయడంతో గ్రామస్థులు పెద్ద ఎత్తున పోగయ్యారు. ఘటనా స్థలాన్ని చూసి, దంపతుల హత్యకు కారణమైన ప్రసాద్‌ను కట్టడి చేయడానికి గ్రామస్థులు చుట్టుముట్టారు. గుమిగూడిన గ్రామస్థులపై కూడా నిందితుడు తిరగబడటంతో తమను తాము కాపాడుకోవడానికి జనం నాపరాళ్లతో దాడికి దిగారు. ఈ సంఘటనలో ప్రసాద్‌కు బలమైన గాయాలు కావడంతో అతను కూడా సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఇంతలో సమాచారం అందుకున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, సీఐ శంకర్‌రెడ్డి, ఇతర ఎస్సైలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం డీఎస్పీ గంగయ్య నిట్టూరుకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను తాడిపత్రి ఆసుపత్రికి తరలించి శవపరీక్షలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆసుపత్రికి చేరుకొని, నిట్టూరు గ్రామస్తులతో సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. ఉదయాన నిద్రలేవకుండానే జరిగిన ఈ హత్యల కలకలంతో ఇటు గ్రామస్థులు, అటు పోలీసులు ఒకింత కలవరపాటుకు గురయ్యారు.

జంట హత్యలకు కారకుడని చెబుతున్న నిందితుడు ప్రసాద్ కొద్దిరోజులుగా మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నాడని, అందుకు చికిత్స కూడా తీసుకుంటున్నాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఇతనితో గొడవపడి తన ఇద్దరు పిల్లలతో కలసి భార్య పుట్టింటికి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ప్రతి అమావాస్యకు తమ కొడుకులో కొంత మార్పు వస్తోందని, అతని కదలికలపై రెండు మూడు రోజులుగా తల్లిదండ్రులు నిఘా ఉంచుతున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. బుధవారం అమావాస్య పూర్తవగా, శుక్రవారం రాత్రి కూడా చాలా సమయం వరకు మేలుకొని ఉన్న తల్లిదండ్రులు ఒకింత కునుకు తీయగానే ఈ ఘోరం జరిగిపోయిందని స్థానికులు చెబుతుండటం గమనార్హం. నిందితుడు ప్రసాద్ గతంలో తన తల్లిదండ్రులతో గొడవపడి తాడిపత్రికి వెళ్లిపోతే..హత్యకు గురైన బాలరాజే వారికి నచ్చచెప్పి ప్రసాద్‌ను తల్లిదండ్రులతో కలిసి ఉండేలా చర్యలు తీసుకున్నాడని కూడా స్థానికులు పేర్కొన్నారు. అలాంటి బాలరాజు దంపతులపైనే ఇలాంటి ఘోరం తలపెడతాడని ఊహించలేదని మృతుల బంధువులు పేర్కొన్నారు. ఈ హత్యలకు గురైన ముగ్గురూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడం విశేషం. బాలరాజు,సుంకమ్మల కుమారుడు సుదర్శన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ హత్యలతో నిట్టూరు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కోర్టు ధిక్కరణ కేసులో శ్రీశైలం ఇఒ లవన్న నెల రోజులు జైలు శిక్ష,రూ.2 వేలు జరిమానా



**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్16,ప్రభాతవార్త** శ్రీశైలదేవస్థానం ఈఓ గా పనిచేస్తున్న ఎస్.లవన్నకు కోర్టు దిక్కరణ కేసులో ఏపి హైకోర్టు శుక్రవారంనాడు తీర్పు వెలువరించింది. ఈక్రమంలో ఆయన కడప మాజీ మున్సిపల్ కమిషనర్‌గా విధులను నిర్వర్తించినప్పుడు హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికి తన ఇంటిని అక్రమంగా కూల్చాడంటూ కడపకు చెందిన పద్మావతి బాయి హైకోర్టులో కోర్టు దిక్కరణ పిటిషన్ దాఖలు చేసారు. పిటిషనర్ తరుపున ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ కోర్టులో వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌ను న్యాయమూర్తి సత్తి సుబ్బారెడ్డి విచారించారు. అదికారులు తప్పు చేసారని నిర్ధారణ కావడంతో కడప మాజి మున్సిపల్ కమిషనర్ లవన్నకు న్యాయమూర్తి నెల రోజులు జైలు శిక్షతో పాటు రూ.02 వేలు జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అప్పిల్‌కు వీలుగా తీర్పు అమలును మూడు వారాలు నిలుపుదల చేసింది.




న్యూ ఈవెంట్ పిక్: సైమా వేడుకల్లో నిధిఅగర్వాల్

# వైభవంగా 'సైమా' 2023 అవార్డుల వేడుక

సౌత్ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా)2023 వేడుకలు దుబాయ్‌లోని వరల్డ్ ట్రేడ్‌సెంటర్ వేదికగా అంగరంగ వైభంగా జరిగాయి... ఈనెల15, 16 తేదీల్లో నిర్వహించిన ఈ వేడుకలు తారలను ఒకచోటకుచేర్చింది. చలనచిత్ర పరిశ్రమలోగత ఏడాది అద్భుతమైన సహకారాన్ని అందించిన వారిని ఘనంగా సత్కరించింద.. సైమా సెప్టెంబర్14న బిజినెస్ అవార్డును సత్కరిం చింది.. 15న తెలుగు, కన్నడ పరిశ్రమల విజేతలకు అవార్డులు ప్రదానం చేయగా, 16న మలయళ, తమిళ పరిశ్రమల విజేతలను సన్మానించారు. సైమాదక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమల్లోని చలనచిత్ర ప్రముఖులను అభినందించటానికి, అంతర్జాతీయ మార్కెట్‌లో దక్షిణ భారతీయ చిత్రాలను ప్రోత్సహించటానికిఒక వేదిక. సైమా వ్యవస్థాపకుడు విష్ణువర్ధన్ ఇందూరి .ఆయన భార్య బృందా ప్రసాద్ ఈ వేడుకలో పాల్గొన్న కళాకారులు, సాంకేతిక నిపుణులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విజేతలనుఅభినందించారు.




**సైమా 2023 అవార్డుల విజేతల జాబితా:**
ఉత్తమ చిత్రం–సీతారామం, ఉత్తమ నటుడు– జూనియర్ ఎన్టీఆర్(ఆర్ఆర్ఆర్), ఉత్తమ నటుడు (క్రిటిక్స్): అడివిశేష్, ఉత్తమ నటి శ్రీలీల (ధమాకా), ఉత్తమ నటి (క్రిటిక్స్): మృణాల్ ఠాకూర్ (సీతారామం), ఉత్తమ దర్శకుడు : రాజమౌళి (ఆర్ఆర్ఆర్), ఉత్తమ నటుడు సపోర్టింగ్ యాక్టర్ : రానా (భీమ్లా నాయక్), ఉత్తమ నటి (సపోర్టింగ్‌యాక్ట్రెస్): సంగీత (మసూద), ఉత్తమ సంగీత దర్శకుడు: ఎంఎం కీరవాణి (ఆర్ఆర్ఆర్), ఉత్తమ సాహిత్యం: చంద్రబోస్ (ఆర్ఆర్ఆర్), ఉత్తమ గాయకుడు: రామ్ మిర్యాల (డీజేటిల్లు), ఉత్తమ గాయని : మంగ్లీ (జింతాక్, ధమాకా) అవార్డులు అందుకున్నారు.

# రామ్ పోతినేని 'స్కంద' సాంగ్

బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టు 'స్కంద'. ట్రైలర్‌కు దేశవ్యాప్తంగా మంచి స్పందన రావటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి...తాజాగా ట్రైలర్‌లోరామ్‌ను రెండు డిఫరెంట్ లుక్స్‌లోచూపించారు. సెకండ్ లుక్ అందరినీ ఆశ్చర్య పరిచింది.. ట్రైలర్ రామ్‌యాక్షన్‌ప్యాక్డ్ అవతార్‌లో ప్రెజెంట్ చేయగా, సెప్టెంబర్ 18న విడుదల కానున్న నాలుగోపాట కల్ట్ మామాలో.రామ్ అద్భుతమైన డ్యాన్సులతో అలరించ



బోతున్నారు.. ఈపాటలో ఊర్వశి రౌతేలా కూడ సందడి చేయనున్నారు.. పాట అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లోరామ్‌మునుపెన్నడూ లేని విధంగా రగ్గడ్, మ్యాసీ అవతార్‌లో కన్పించారు. ఇందులో ఊర్వశి రౌతేలా మెరిసే దుస్తుల్లో హాట్‌గా కన్పించింది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. మొదటి మూడు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. సాయి మంజ్రేకర్ కీలకపాత్రలో కన్పించనున్నారు. సెప్టెంబర్ 28న ఈచిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో పాన్‌ఇండియా రిలీజ్ కానుంది.

# 'హాయ్ నాన్న' ఫస్ట్‌సింగిల్

నాచురల్‌స్టార్ నాని చిత్రం హాయ్ నాన్న.. తాజాగా ఫస్ట్‌సింగిల్ సమయమా.. ప్రోమోను విడుదల చేశారు.. కాగా శనివారం ఇష్టమైనవారి కోసం పాడుకునే పాటగా లిరికల్ వీడియోను విడుదల చేశారు. సమయమా.. మనసుని ఆకట్టుకునే మోడ్రన్ టచ్ ఉన్నబ్యూటిఫుల్‌సాంగ్‌గా



ఉంది..అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు.. నూతన దర్శకుడు శౌర్యున్‌దర్శకత్వం వహించారు. . ఈచిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మిస్తున్నారు.. పాన్‌ఇండియా స్థాయిలో రూపొందుతోంది.. బేబీ కియారా ఖన్నా కీలకపాత్రలో నటిస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ 21న తెలుగు, తమిల, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# ప్రతిభర్తకు తన భార్య డిటెక్టివ్

యాక్షన్ క్వీన్ డాక్టర్ ప్రియాంక ఉపేంద్ర50వ చిత్రం డిటెక్టివ్‌తీక్షణ ట్రైలర్‌ను బెంగళూరులో ఘనంగా విడుదల చేశారు..కార్యక్రమంలో లహరి వేణు మాట్లాడుతూ, ఉపేంద్ర తొలి నాళ్లలోఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేసుకున్నారు. చిత్రం మంచి విజయం అందుకోవాలని టీమ్‌కు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు. నిర్మాతలు గుత్తా ముని ప్రసన్న, ముని వెంకట చరణ్, పురుషోత్తం. బి. కోయుడు తమ ఆనందాన్ని పంచుకున్నారు. రియల్‌స్టార్ ఉపేంద్ర డిటెక్టివ్ తీక్షణ ట్రైలర్‌ను పలుభాషల్లో విడుదల చేశారు.. భయంకరమైన హత్యల నేపథ్యంలో ట్రైలర్ స్టార్ట్ అవుతుంది..ఈ



హత్యలు ఎవరుచేశారు, ఎందుకు చేస్తున్నారు అనే ఆసక్తిని రేకెత్తించటంతో పాటు హత్యకు గురైన వారి కుటుంబ సభ్యుల మనోవేదనను కూడ ఎంతో హృద్యంగా ఆవిష్కరించారు.. కోర్టులు కూడ ఈ హత్యలకు అడ్డుకట్ట వేయలేకపోతాయి.. అటువంటి పరిస్థితుల్లో డిటెక్టివ్ తీక్షణగా ప్రియాంక ఉపేంద్ర ఈ కేసును సాల్వ్ చేయటానికి ఎంట్రీ ఇస్తుంది. కార్యక్రమంలో దర్శకుడు త్రివిక్రమ్‌రఘు మాట్లాడుతూ, ప్రియాంక గారు నా టాలెంట్‌ను గుర్తించి అవకాశం ఇచ్చినందుకు థాంక్స్ అన్నారు. రియల్‌స్టార్ ఉపేంద్ర మాట్లాడుతూ, ప్రతి మహిళలలోనూ డిటెక్టివ్ ఉంటారని , ప్రత్యేకంగా నా ఇంట్లో మరీ ఎక్కువ అన్నారు. ప్రతిభర్తకు తన భార్య డిటెక్టివ్ అని అన్నారు. మా వందో చిత్రానికి మేమిద్దరం కలిసి పనిచేస్తామని ఆశిస్తున్నాని అన్నారు. కార్యక్రమంలో ప్రియాంక ఉపేంద్ర తదితరులు మాట్లాడారు.

# నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర


విరాట్‌కర్ణ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం పెదకాపు–1.. ద్వారకా క్రియేషన్స్‌పై మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించారు.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది..సెప్టెంబర్ 29న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ఇందులో కీలకపాత్రలోనటించిన సీనియర్‌నటుడు తనికెళ్ల భరణి మీడియాతో మాట్లాడారు.



ఆయన మాటల్లోనే..ట్రైలర్ నా వాయిస్‌తోనే ప్రారంభం అయ్యింది.. ఈ మధ్య కాలం చాలా వరకూ తండ్రి పాత్రలే చేశాను.. అవన్నీ రెగ్యులర్‌గా ఉండే పాత్రలే.. కానీ పెదకాపులోచాలా భిన్నమైన పాత్ర చేశాను. కథలోచాలా ప్రాధాన్యత ఉన్న పాత్ర. ఇందులో నాపాత్ర సమాజంపై విసిగిపోయిన ఒమేధావి పాత్ర అనుకోవచ్చు.. ఇందులో నాది స్కూల్‌మాస్టర్ పాత్ర.. స్కూల్‌టీచర్‌కు సమాజంపై ఒక అవగాహన ఉంటుంది.. నాపాత్ర దర్శకుడి వాయిస్‌ని రిప్రజెంట్ చేస్తుంది... ప్రేక్షకుల తరపున ప్రశ్నించే పాత్ర చాలా అద్భుతంగా ఉంటుంది.చాలా రోజులు పనిచేసిన వేషం ,. ఈచిత్రంలో అన్ని ప్రధాన పాత్రలతోకాంబినేషన్ సీన్స్ ఉంటాయి.. ఈ మధ్యకాలంలో వన్ ఆఫ్ ది బెస్ట్ క్యారెక్టర్ ఇది.. నా కెరీర్‌లో గుర్తుండి పోయేదిగా నిలుస్తుంది.. శ్రీకాంత్ అడ్డాల చిత్రాల్లో తెలుగుదనం, గోదావరి జీవం, యాస ఉట్టిపడుతుంటాయి.. సహజంగా దర్శకుడు ఏ ప్రాంతం వాడైతే ఆ పరిమళాలు సినిమాలోఉంటాయి.. కానీ పెదకాపులో శ్రీకాంత్ అడ్డాల ట్రాన్స్‌ఫర్మేషన్ చాలా భిన్నంగాఉంటుంది.. ఇందులో వైలెన్స్ తీవ్రంగా ఉంటుంది.. ఇందులో నా పాత్ర నా కెరీర్‌లో చెప్పుకోదగ్గదిగా అవుతుందనే నమ్మకం ఉంది. విరాట్‌కర్ణ కొత్తలో కొత్త అన్పించాడు కానీ రానురాను తను ఒక పాత్రగా కన్పించాడు.. అది నన్ను చాలా ఆశ్చర్యపరిచింది..తనలో చాలా అంకితభావం, కసి ఉంది.. కచ్చితంగా ఏదోసాధిస్తాడు.. చాలా రోజుల తర్వాత చోటా కెమెరా నన్ను చాలా థ్రిల్ చేసింది.. మిక్కీ జే.మేయర్ సంగీతం అద్భుతంగాఉంది. నిర్మాత రవీందర్‌రెడ్డిగారు అఖండను ఎంత భారీగా తీశారో..ఈచిత్రాన్ని కూడ అంతే భారీగానిర్మించారు. నా కొత్తసినిమా విషయానికొస్తే...శేఖర్ అనే కొత్త దర్శకుడు చేస్తున్న చిత్రంలో కీలకపాత్ర చేస్తున్నా.. ప్రభుదేవా శివన్నసినిమాలో కూడ మరోముఖ్యమైన పాత్ర చేశా. నా 40 ఏళ్ల కెరీర్‌లో దాదాపు అనుకున్నవన్నీ చేశాను.. అయితే అంతర్జాతీయ స్థాయిలోఒకసినిమా చేయాలనే కోరిక మాత్రం ఉంది.

# టాలీవుడ్ ప్రతిభతో తొలి హాలీవుడ్ మూవీ

ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ఆద్యంతం ఆత్యంత ఉత్కంఠ భరితంగా సాగే సంచలనాత్మకమైన ది డిజర్వింగ్..అనే చిత్రాన్ని తెలుగు హీరో వెంకట్ సాయి గుండ హాలీవుడ్ లో భారీ అంచనాల మధ్య తెరకెక్కిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సంచలనాత్మక ప్రాజెక్టు సినిమా చరిత్రలో ఒక బెంచ్ మార్క్‌ను సెట్ చేయటానికి సిద్ధమవుతోంది.. నటుడు వెంకట్ సాయి గుండ కేవలం ఈ సినిమాలో హీరోగానే కాదు నిర్మాతగా వ్యవహరిస్తూ, హాలీవుడ్‌లో తెలుగు ప్రతిభకు పట్టం కడుతున్న దార్శనీకుడు.. ప్రపంచ మేధావుల కలయికతో వెండితెరపై ఒక అద్భుతాన్ని ఆవిష్క రించటానికి వెంకట్‌సాయి శ్రీకారం చుట్టారు.. పాన్‌వరల్డ్ చిత్రంగా తెరకెక్కు తోంది.. ఎస్ఎస్ అరోరా రచన, దర్శకత్వం వహిస్తున్నారు.. ఎన్‌జివ వెంగ్ చియో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం కచ్చితంగా ఆకట్టుకునేలా ఉంటుందని నిర్మాత నమ్మకంగా తెలిపారు.



# హృతిక్ శౌర్య 'ఓటు' ట్రైలర్



హృతిక్ శౌర్యహీరోగా పరిచయం అవుతున్న చిత్రం ఓటు.. ఫ్లిక్ నైన్ స్టూడియోస్ నిర్మాణం లో రవి దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రంలోతన్వీ నేగి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్, టీజర్, సిరిమల్లె పువ్వా.. రీమిక్స్ పాటకు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. విద్య ,వైద్యం వాక్ స్వాతంత్ర్యం ఎలాగైతే మన ప్రాథమిక హక్కుల్లో , మన సమస్యల కోసం పోరాడటం, వాటిని ప్రశ్నించినందుకు కూడ మన ప్రాథమిక హక్కు అనే వాయిస్‌తో మొదలైన ట్రైలర్ ఆసక్తికరంగా ఉంది. ట్రైలర్‌లో సోషల్ ఎలిమెంట్స్‌తో పాటు లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్ కూడ ఉన్నాయి... ఎపుడైత మనం మన ఓటును అమ్ముకుంటున్నామో.. ప్రశ్నించేహక్కుని కోల్పోతున్నాం.. వంటి డైలాగులు ఉన్నాయి. ట్రైలర్‌లో హృతిక శౌర్య ఇంటెన్స్ రోల్‌లో మంచి పెర్ఫామెన్స్ కనబరిచారు.. గోపరాజు రమణ కీలకపాత్రలో కన్పిం చారు.. ఫ్లిక్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి అగస్త్య సంగీతం అందిస్తు న్నారు.

# సుధీర్‌బాబు 'మామా మశ్చీంద్ర' పాట

నైట్రోస్టార్ సుధీర్‌బాబు, యాక్టర్ ఫిల్మ్ మేకర్ హర్షవర్ధన్ దర్శకత్వంలోయూనిక్ యాక్షన్ థ్రిల్లర్ మామా మశ్చీంద్ర..తో వస్తున్నారు.. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పిపై సునీల్‌నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు..సుధీర్‌బాబు త్రిపాత్రాభినయం చేస్తునాననరు. మిన్నాళిని రవి, ఈషా రెబ్బా హీరోయిన్లుగా నటిస్తున్నారు.. మ్యూజికల్ ప్రమోషన్స్‌లోభాగంగా



మేకర్స్ అడిగా అడిగా.. అనే పాటను విడుదల చేశారు. చైతన్ భరద్వాజ్ అమ్మ పాటను స్కోర్ చేశారు. చైతన్య ప్రకాష్ రచించారు.. టీజర్‌తోపాటు ఫస్ట్‌సింగిల్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఇపుడు రెండో సింగిల్ ఇన్‌స్టంట్ చార్ట్‌బస్టర్‌గా మారింది.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈ ద్విభాషా చిత్రాన్ని సృష్టిసెల్యులాయిడ్ సోనాలి నారంగ్ సృష్టిసమర్పిస్తున్నారు. ఈచిత్రం అక్టోబర్6న థియేటర్లలో విడుదల కానుంది.

# ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తుంది

వేణు తొట్టెంపూడి, అవంతిక మిశ్రా లీడ్‌రోల్‌లోనటించిన వెబ్‌సిరీస్ 'అతిథి'. దర్శకుడు భరత్ వైజీ రూపొందించారు. ప్రవీణ్‌సత్తారు షో రన్నర్‌గావ్యవహరించారు.. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈనెల 19 నుంచి స్ట్రీమింగ్‌కానుంది.. తాజాగా ఈ వెబ్‌సిరీస్‌లోని ఫస్ట్ రెండు ఎపిసోడ్స్‌ను ప్రివ్యూ చేశారు.. అనంతరం యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు భరత్‌వైజీ మాట్లాడుతూ, ఈ వెబ్‌సిరీస్ కథకు నా రియల్ లైఫ్‌లో చూసిన ఒక ఇన్సిడెంట్ స్ఫూర్తినిచ్చిందన్నారు. కార్యక్రమంలో హీరోవేణు, నటుడు రవివర్మ తదితరులు మాట్లాడారు.



# ఆన్‌లైన్‌లో గణపతి పూజా సామగ్రి



చవితినాడు పూజ ఒకెత్తయితే.. కావాల్సిన ప్రతి సమకూర్చుకోవడం మరొకెత్తు. అన్నీ ఒకచోట దొరకవు. పత్రిలో కొన్ని మనకు పరిచయం ఉండదు. ఇక ఉద్యోగినులైతే ఆ రోజే అన్నీ సమకూర్చుకోవాలి. అది ఇంకా శ్రమ. ఈ చిక్కులను దూరం చేస్తూ కొన్ని సంస్థలు ఆన్‌లైన్ సాయమందిస్తున్నాయి. ఇంటికే కావాల్సిన సామగ్రినంతా తెచ్చిస్తున్నాయిలా.

◆ వినాయక పూజ పరమార్థం ప్రకృతి ద్వారా మనకు మేలు చేసుకోవడమే. అలాంటప్పుడు రసాయనాలతో కూడుకున్నవి వాడటం వల్ల ప్రయోజనం ఏముంటుంది? అందుకే సేంద్రియ కుంకుమ, పసుపులతోపాటు 21 రకాల పత్రి, ప్రతిమను వస్త్ర సంచిలో ఇస్తున్నా 'గణేష్ పూజా కిట్' వాళ్లు. దీనికి కొంత మొత్తం కూడా తీసుకుంటారు. వడపప్పు, బెల్లం, లడ్డూ ప్రసాదాన్నీ అందిస్తున్నారు. వీటిని గ్రామాల నుంచి సేకరించి, అక్కడి వారికి ఆదాయం కల్పించడం వీరి ఉద్దేశమట. తెలంగాణ, ఆంధ్రాతోపాటు కర్ణాటక మహారాష్ట్రాకూ డెవలివరీ చేస్తున్నారు.

◆ ఆరాధ్య ఇన్' వాళ్లే పూజకు సంబంధించిన 30 రకాల వస్తువులతోపాటు పత్రి, గణపతి ప్రతిమనూ అందిస్తున్నారు. ప్రసాదం, పూలు, పండ్లు వరకూ తెచ్చుకుంటే నిశ్చింతగా పూజ చేసుకోవచ్చు. వీరి సేవలు ఆంధ్రా, తెలంగాణాల్లో ఉన్నాయి.

◆ పత్రి స్వయంగా తెచ్చుకుంటేనే మాకు సంతృప్తి అనుకునేవారికి 'తాంబూలం' 'పిలిగ్రిమెయిడ్, మై పూజా బాక్స్, ఇ-పూజా సోర్ వంటివి సాయపడతాయి. వ్రత కల్ప పుస్తకం, స్వామి వారికి పంచె, కండువా, పాలవెల్లి దగ్గర్నుంచి పూజకు సంబంధించిన వస్తువులన్నీ పంపుతారు. ఈ కామర్స్ వేదికలూ ఈ సేవలను అందిస్తున్నాయి. కొన్ని సంస్థలు కిట్‌లతోపాటు తాజాపూలు, పండ్లనూ సరఫరా చేస్తున్నాయి. ఈ చవితికి ఆన్‌లైన్ సేవలను అందుకొని హడావుడి లేకుండా ప్రశాంతంగా పూజను చేసుకోండి. ప్రయత్నించండి మరి! అలాగే అవి పరిచయం లేని సంస్థలైతే ఒకటికి రెండుసార్లు చెక్‌చేసుకోవడం మర్చిపోవద్దు. ❑

# మహిళా సాధికారత కోసం ..

**మహిళా సాధికారత కోసం తన కెరియర్‌ను వదులుకున్నారు ఈమె. దేశవ్యాప్తంగా వేలాదిమందికి పుట్టగొడుగుల పెంపకంలో శిక్షణనిచ్చి ఆర్థికస్వావలంబన కల్పించారు. 'మష్రూం లేడీ ఆఫ్‌ఉత్తరాఖండ్'గా పేరు తెచ్చుకున్న డాక్టర్ హిరేషా వర్మం మనోగతమిది.**



నాన్న సైన్యంలో కమాండెంట్. దీంతో దేశ సరిహద్దు ప్రాంతాల్లోనే నా బాల్యమంతా గడిచింది. నాసిక్‌లో డిగ్రీ, చెన్నై నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హెచ్‌ఆర్‌లో హ్యూమన్ రిసోర్స్‌లో మాస్టర్స్ చదివా. దూరవిద్యలో ఎంబిఎ తర్వాత టాటా టెలికాంలో రెండేళ్లు ఉద్యోగం చేశా. ఆ అనుభవంతో 'హంజెన్ టెక్నాలజీస్' 2010లో హంజెన్ కన్సల్టెంట్స్ ప్రాకంభించా. ఉత్తరాఖండ్‌ను 2013లో వరద ముంచెత్తింది. సహాయక చర్యల్లో పాల్గొనడానికి ఓ ఎన్జీవోతో కలిసి.. దుస్తులు ఆహారం, నిత్యావసర వస్తువులూ అందించా. మగవాళ్లు పట్టణాలకు వలస వెళ్లడంతో పిల్లలు, మహిళలే అక్కడెక్కువ కనిపించారు. నిరక్షరాస్యతతో వారెవరికీ ఉపాధిలేదు. అడవి నుంచి కట్టెలు తెచ్చి అమ్మి పిల్లలను పోషిస్తుంటారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాతా వారే గుర్తొచ్చేవారు. నావంతు సాయమేదైనా చేయాలనిపించింది.

**శిక్షణ ఇచ్చి.....** ఆ పర్వత ప్రాంతాల్లో పుట్టగొడుగుల పెంపకం విజయవంతం అవుతుందని తెలిసింది. అందులోనే వారికి శిక్షణనిస్తే మంచిదనిపించి అధ్యయనం ప్రారంభించా. నిపుణులను కలుసుకున్నా. సోలాన్‌లోని ఐసిఎఆర్-డైరెక్టరేట్ ఆఫ్ మష్రూమ్ రిసెర్చ్ (డిఎమ్మార్) సెంటర్‌లో శిక్షణ తీసుకున్నా. ప్రభుత్వ శిక్షణా తరగతుల్లో చేరి మెలకువలు తెలుసుకొన్నా. మా క్వార్టర్స్‌లోని చిన్న గదిలో ఆయిస్టర్ పుట్టగొడుగులు పెంచా. ఆ తర్వాత ఉత్తరాఖండ్‌కెళ్లి మహిళలను కలుసుకొని వీటి పెంపకం ద్వారా ఉపాధి పొందొచ్చంటే ఎవరూ నమ్మలేదు. వాటి వల్ల కలిగే లాభాలను వివరించా. ఉచిత శిక్షణనిచ్చి, దానికి కావాల్సినవన్నీ అందించా. మొదట అయిదుగురు, ఆ తర్వాత 10 మంది వచ్చారు. ఇప్పుడా సంఖ్య 5 వేలకు చేరింది. వారు పండించేవాటిని మార్కెటింగ్ చేయడానికి 2015లో 'హన్ ఆగ్రో కేర్' ప్రారంభించా. రూ.60 లక్షల బ్యాంకు రుణంతో యూనిట్‌నీ మొదలుపెట్టా.



**తెలంగాణాలోనూ...** చైనా వెళ్లి ఈ సాగు గురించి మరింత తెలుసుకొన్నా, డీఎమ్మార్ సహకారంతో హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్మూ-కశ్మీర్, మహారాష్ట్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వేలమంది మహిళలకు శిక్షణనిప్పించి ఆర్థిక స్వావలంబన పొందేలా చేస్తున్నా. హైదరాబాద్ మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వైజాగ్ భారతీయ ఇంజినీరింగ్ సైన్ అండ్ టెక్నాజలీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ సహకారంతో మహిళలకు శిక్షణ ఇప్పిస్తున్నా. ఈ సాగుకుకావాల్సిన సేంద్రియ ఎరువును ప్రభుత్వమే అందించేది. కొవిడ్‌లో పంపిణీ ఆగింది. దీంతో సొంతంగా ఎరువు తయారీ నేర్పించా. ఇది కూడా వారికి ఉపాధి మార్గమైంది. అలగే ఆర్డర్లు లేక పండించిన పుట్టగొడుగులు వృథా కాకుండా పచ్చళ్లు అప్పడాలు, కుకీస్ వంటివాటి తయారీలో శిక్షణనిచ్చా. చైనా, ఇండోనేషియాల నుంచి మెడిసినల్ మష్రూమ్‌లు వనకు దిగుమతి అవుతుంటాయి. వీటి పెంపకాన్ని నేర్చుకొని శిక్షణనిచ్చా. మిగతవాటికన్నా వీటి ధర 5వ రెట్లు ఎక్కువ. గతంలో ఉపాధి లేనివారంతా నెలకిప్పుడు రూ.15 వేల ఆదాయం పొందుతున్నారు. విదేశాలకూ ఎగుమతి చేస్తున్నాం. అలాగే 'హన్ ఆగ్రో కేర్ టర్నోవర్ రూ.3 కోట్లు. ఎంటర్‌ప్రైజింగ్ ఉమెన్ ఆంధ్ర ప్రెన్యూర్, 'మష్రూం లేడీ ఆఫ్ ఉత్తరాఖండ్ వంటి 50కిపైగా అవార్డులను అందుకోవడం గర్వంగానూ ఉంది. ❑

# ఆడ,మగ తేడాలెందుకు?

**పిల్లలను ఆడ, మగ తేడా లేకుండా** పెంచాలంటున్నారు నిపుణులు. ప్రస్తుతం ఇద్దరికీ సమానంగానే చదువు చెప్పించడం, ఉద్యోగర్హతలను అందించడంలో తల్లిదండ్రులు ముందడుగు వేస్తున్నారు. అయినా.. 'జెండర్ న్యూట్రల్ లైఫ్ స్కిల్స్'ను ఇంటి పనుల వంటివాటితో చిన్నప్పుడే పిల్లలకు నేర్పించాలని చెబుతున్నారు. అన్నం తిన్న కంచం నుంచి తాగిన కాఫీ కప్పు వరకు ఇంట్లో అక్క లేదా చెల్లి కడగాల్సిందే. ఆడపిల్లలా నీకెందుకురా ఆ పనులు అంటూ అబ్బాయిలను మందలించే అలవాట్లు ప్రస్తుతం



కాస్తంత తగ్గాయి. అయినా ఎవరి పని వాళ్లు చేసుకోవడాన్ని బాల్యం నుంచే అలవరచడం మంచిది. ఇంట్లో ప్రతి పనినీ చేసే విధానాన్ని పిల్లలకు అలవరచాలి. అవసరం అయితే పనుల్ని విభజించి కొన్ని పనులు ఒక వారం ఒకరికి, తర్వాత మరొకరికి కేటాయించాలి. ఫలానా పని అమ్మాయిలదే అని కాకుండా ఏ పనైనా ఎవరైనా చేయొచ్చు అనే ఆలోచనాధోరణి చిన్నప్పటి నుంచే ఆడ, మగ ఇద్దరికీ అలవాటవ్వాలి. ఆడపిల్లలు, మగపిల్లలనే తేడా లేకుండా సమానంగా పనులు నేర్పించగలిగితే వారిలో పెడధోరణి కనిపించదు.

**వంటింట్లో...** మగపిల్లలను కూరగాయలు తరగమని, ఆడపిల్లలను వారికి సాయం చేయమని చెప్పాలి. లేదా ఇద్దరినీ కలిసి వంట చేయడం నేర్చుకోమనాలి. దీంతో సమానత్వమే కాదు, పోషక విలువల గురించీ తెలుసుకుంటారు. ఆహారంపై అవగాహన తెచ్చుకుంటారు. రోజూ కనీసం అరగంటైనా వంటింట్లో పిల్లలకు అవకాశ మివ్వాలి. దాని కోసం చదువు, క్రీడల సమయాన్ని సమన్వయం చేసుకోవడం నేర్పిస్తే చాలు. వంటలో కావాల్సిన నైపుణ్యాలూ వస్తాయి.

**ఆర్థికపరమైన...** ఇంటికయ్యే ఖర్చుల నుంచి వారి చదువుల వరకు పిల్లలకు అన్నీ చెప్పాలి. ఒక నెలకు.. వారినే ప్రణాళిక వేయమనాలి. సలహాలు మాత్రమే ఇస్తూ గమనించాలి. వారిలో ఎవరు చురుకుగా నిర్ణయాలు తీసుకుంటున్నారో, తేలికగా సమస్య లను పరిష్కరిస్తున్నారో.. గుర్తించి, మిగతా వారికి ఆ నైపుణ్యాలను అవతలివారి నుంచి నేర్పించాలి. ప్రతి అంశంప్రతి ఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉందని చెప్పాలి. ఇవన్నీ వారిలో ఆర్థికప్రణాళికపై అవగాహనను పెంచుతాయి.సమానంగా బాధ్యతలు నిర్వర్తించే తీరు అలవడుతుంది.

**మర్యాదలో..** తల్లిదండ్రులు ఒకరికొకరు గౌరవ, మర్యాదలివ్వుకోవాలి. తల్లిని తండ్రి అగౌరవ పరచడం, మాటలతో వేధించడం వంటివన్నీ పిల్లల మనసులో ముద్రపడతాయి. ఆడపిల్లంటే గౌరవం ఉండక్కర్లేదు అనే భావం మగపిల్లల మనసులో పేరుకుపోయే ప్రమాదం ఉంది. ఆ తర్వాత వాళ్లు కూడా తల్లినే కాదు. బయటి అమ్మాయిలను కూడా అగౌరవపరచడానికి వెనుకాడరు. అలాకాకుండా పెద్దవాళ్ల మంచి ప్రవర్తన ప్లిలకు పాఠాలుగా మారితే, వారు శారీరక, మానసిక వికాసం పొందుతారు. మంచి వ్యక్తులుగా ఎదుగుతారు. ❑

## చెలి చిట్కా

వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘనపదార్థా లను మానేసి, కేవలం ద్రవపదా ర్థాలను మాత్రమే తీసుకోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినాలు వెలుపలికి పోతాయి.❑

# అటుకుల ప్రసాదాలు

## అటుకుల కేసరి..



**కావలసినవి :** అటుకులు, చక్కెర- కప్పు చొప్పున, నెయ్యి- అర కప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకులు వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి, కొద్దిగా నీళ్లు పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియబెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపాలి. అంతే కేసరి.

## బెల్లం మిఠాయి..



**కావలసినవి :** అటుకులు-2 కప్పులు, కొబ్బరి తురుము-కప్పు, బెల్లం-పావుకిలో, నెయ్యి-కప్పు, యాలకుల పొడి-అర చెంచా, నువ్వులు-అరకప్పు, జీడిపప్పు,క కిస్మిస్-అరకప్పు.

**తయారీ :** జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి.. అందులో కొబ్బరి తురుము, జీడిపప్పు, కిస్మిస్ వేయాలి. కాస్త ఉడకనిచ్చి, అటుకులు, మిగిలిన నెయ్యి వేయాలి. రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, కలియతిప్పి, దించితేసరి. అటుకులు, కొబ్బరి బెల్లంతో రుచికరమైన కొబ్బరి మిఠాయి తయారైపోతుంది.

## మోదకం...



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, నెయ్యి-కప్పు, బెల్లం-పావు, యాలకుల పొడి- అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు, నచ్చిన ఫుడ్ కలర్ - కొద్దిగా.

**తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి-అందులో అటుకుల పొడి, యాలకుల పొడి, జీడిపప్పు, కిస్మిస్, ఫుడ్‌కలర్ వేసి కలపాలి. ఆ మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.

## లడ్డు



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, పంచదార-కప్పు, కొబ్బరితురుము-అర కప్పు, యాలకుల పొడి- అర చెంచా, నెయ్యి-తగినంత, జీడిపప్పు, కిస్మిస్- అరకప్పు.

**తయారీ :** కడాయిలో కాస్త నెయ్యి వేసి అటుకులు వేయించాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి ఇంకాస్త వేయించాలి. చల్లారాక గ్రైండ్ చేసి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో జీడిపప్పు, కిస్మిస్, పంచదార పొడి, నెయ్యి వేయాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలియతిప్పి.. చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. ఇంకా తియ్యగా కావాలనుకుంటే.. మిక్స్‌డ్ ఫ్రైట్ జామ్ కొద్దిగా కలపవచ్చు. ఇవి వారం పాటు తాజాగా ఉంటాయి.

## తియ్యటి అటుకులు...




**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, కొబ్బరి పాలు-రెండు కప్పులు, పంచదార-కప్పు, ఆకుపచ్చ ఫుడ్ కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసికలియతిప్పికొద్దిగా ఉడికించి దించేయాలి. ఈ తియ్యటి అటుకుల పైన కాస్త కొబ్బరి కోరు చల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. ❑

## అంతర్వాణి

# దేవుడు మెచ్చుకునే గుణాలు..

'యెహోవా పర్వతమునకు ఎక్కదగిన వాడె వడు? ఆయన పరిశుద్ధ స్థలములో నిలువదగినవాడెవడు? వ్యర్థమైనదానియందు మనస్సు పెట్టకయు కపటముగా ప్రమాణము చేయకయు నిర్దోషమైన చేతులును శుద్ధమైన హృదయమును కలిగి యుండువాడే' (కీర్తన 24:3,4). అవును దేవుడి మందిరంలో నివసించడం అంటే ఆషామాషి కాదు. ఎంతో పరిశుద్ధత, శుద్ధమైన మనసు ఉండాలి. మనం అనేకసార్లు వ్యర్థమైన వాటి గురించి ఆలోచిస్తూ, దానిగురించి మాట్లాడుతూ అమూల్యమైన సమయాన్ని వ్యర్థం చేస్తుంటాం. 'మీరు పరులజోలికి పోక, మీ సొంతకార్యములను జరుపుకొనుటయందును మీ చేతులతో పనిచేయుటయందును ఆశకలిగి యుండవలెననియు, మిమ్మును హెచ్చరించుచున్నాము' (1 థెస్స 4:12). చాలాసార్లు మనమంతా ఈ వాక్యం విషయంలో తప్పిపోయిన వారమే. మనకు సంబంధం లేని విషయాల గురించి, ఇతరుల పనుల్లో జోక్యం చేసుకుని, వారికి నష్టం చేసేవారుగా మనం ప్రవర్తిస్తుండవచ్చు. ఇది పాపమని కూడా మనకు తెలియదు. ఇది దేవుడి దృష్టికి సరైంది కాదని మనకు తెలిసినప్పుడు తప్పకుండా దేవుడి వద్ద క్షమాపణలు వేడుకుని,



అలాంటి తప్పులను మళ్లీ చేయకుండా జాగ్రత్తపడాలి. రెండవది శుద్ధమైన మనసు, హృదయం కలిగి ఉండాలి. 'హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు?' (యిర్మియా 17:9). మన మనసు ఎంతో చెడ్డది. ఈ హృదయం నుంచే 'దురాలోచ నలును జారత్వములును, దొంగతనములును, నరహత్యలును వ్యభిచారములును లోభములును చెడుతనములును కృత్రిమమును కామవికారమును మత్సరమును దేవదూషణయు అహంభావమును అవివేకమును వచ్చును. ఈ చెడ్డవన్నియు లోపలినుండియే బయలువెళ్లి, మనుష్యుని అపవిత్రపరచును' (మార్కు 7:21-23). ఈ మాటలు స్వయంగా యేసుప్రభువే చెప్పాడు. కాబట్టి ఏ చెడు పనులు చేయాలన్నా మొదట మనసులో ఆ భావం పుడుతుంది. కాబట్టి మన చేతులను, హృదయాన్ని, పెదవులను జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఈ శరీరంలో జీవిస్తున్నాం కాబట్టి చెడ్డతలంపులు, పాపను మాటలు, కొన్నిసార్లు చేయకూడని పనులను చేస్తుంటాం. కాబట్టి వీటన్నింటి నుండి విడుదల ఇవ్వమని దేవుడిని వేడుకోవాలి. దేవుడి వాక్యాన్ని చదవడం, దాన్ని ధ్యానించడం, ప్రార్థన చేయడం వంటివన్నీ తరచుగా చేస్తున్నప్పుడే సులభంగా చిక్కులుపెట్టే పాపపు పనుల నుండి దూరంగా ఉండగలం. ప్రతివారు తమ సొంత ప్రవర్తనను ప్రతిరోజు పరిశీలించు కోవాలి. దేవుడికి ఆయాసకరమైన పనులు చేసినప్పుడు, లేదా దేవుడు మెచ్చని మాటలు మాట్లాడినప్పుడు శుద్ధమనసుతో క్షమించమని వేడుకోవాలి. కాబట్టి దేవుడు మెచ్చే జీవితాన్ని కలిగి ఉండేందుకు ప్రయాసపడదాం.

-పి.వాణిపుష్ప

# మచ్చల్ని సహజంగా..



సౌందర్య పోషణలో భాగంగా చాలామంది హెయిర్ డైలు వేసుకోవడం కామన్. అయితే కొన్ని సందర్భాల్లో అవి చర్మానికి అంటుకొని అక్కడ మచ్చలాగా ఏర్పడుతుంది. ఇక ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. అయితే ఇలాంటి మచ్చల్ని తొలగించుకోవడానికి ఇంట్లోనే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందాం..

- వెనిగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చ పడిన చోట రుద్దడం వల్ల అక్కడి మృత చర్మం తొలగిపోయి, మచ్చ పడిన ప్రదేశం తిరిగి కాంతివంత మవుతుంది.
- నిమ్మకాయను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక ముక్కను తీసుకొని దాంతో మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. కాసేపు అలాగే ఉంచిన తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.
- దుస్తులపై పడిన మరకల్ని తొలగించడానికి మనం డిటర్జెంట్ ఉపయోగి స్తుంటాం. అయితే దీంతో చర్మంపై పడిన డై మచ్చల్ని కూడా పోగొట్టచ్చు. ఇందుకోసం కాస్త డిటర్జెంట్‌ని మచ్చ పడిన చోట రాసి చేతివేళ్లతో నెమ్మదిగా రుద్దాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్ క్లాత్‌తో ఆ ప్రదేశాన్ని సబ్బుపోయే దాకా శుభ్రం చేస్తే సరిపోతుంది.
- బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షి యల్ నూనెలు కూడా డై మచ్చను తొలగించడంలో సహాయపడతాయి. వీటిలో ఏదైనా కాస్త నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి ముని వేళ్లతో రుద్దాలి. కొంతసేపటి తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఒకవేళ ఈ చట్కాలను రాత్రి పడుకునే ముందు పాటించి నట్లయితే ఆ ప్రదేశాన్ని ఒక కాటన్ వస్త్రంతో చుట్టేస్తే సరిపోతుంది.❑

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరవేత -మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ తమ్మినేని శారద**

ఆమదాలవలస, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



గ్రామాల్లో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎంపీపీ తమ్మినేని శారద అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమాన్ని మండలస్థాయి అధికారులు వివరించారు. ఖరీఫ్‌కు సంబంధించి రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఏఓ మోహనరావు తెలిపారు. ఈ-క్రాప్ నమోదు ప్రతి ఒక్క రైతు చేయించుకోవాలని సూచించారు. ఈ-క్రాప్ నమోదు వలన పంటలను సకాలంలో విక్రయించడానికి రైతులకు అవకాశం కలుగుతుందన్నారు. గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి తాగునీటి కుళాయిలను అందించడం జరుగుతుందని జేఈ చంద్రమౌళి తెలిపారు. కొత్తవలస గ్రామంలో కుళియా పనులను వేగవంతం చేయాలని తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ తెలిపారు. ముద్దాడపేట గ్రామంలో కుళాయి పనులను వేగవంతం చేయాలని తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ తెలిపారు. ముద్దాడపేట గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను నాడు నేడు పథకానికి ఎంపిక చేయాలని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని పిహెచ్‌సి వైద్యాధికారిణి ఎం.స్రవంతి తెలిపారు. ఇంటింటా సర్వే చేపట్టి అనారోగ్య బాధితులను నమోదు చేసి ఉచిత వైద్య శిబిరాలను గ్రామాల్లోనే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. నారాయణపురం ఆయకట్టుకు సాగునీటి కాలువల ద్వారా సకాలంలో సాగునీటిని విడుదల చేయాలని పలువురు సభ్యులు తెలిపారు. పంటలు నష్టపోకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ మానుకొండ ధనలక్ష్మి, ఎంపీటీసీలు కూటికుప్పల ఉషారాణి, తాండ్ర లక్ష్మి కొల్లి యమున, పలువురు సర్పంచ్‌లు, మండల అధికారులు పాల్గొన్నారు.

### మండల సమావేశానికి టీడీపీ బాయ్‌కట్...

మండల సర్వసభ్య సమావేశంలో ముందుగా ఉన్న అంశాలను చదువుతుండగా టీడీపీ నాయకులు ఒక్కసారి లుచి మండల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును వైకాపా కక్ష సాధింపుకు నిరసనగా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మండల ప్రత్యేకాహ్వానితులు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు మాట్లాడుతూ తీర్మానాన్ని మండల సమావేశంలో పెట్టడం కుదరుదన్నారు. ఇది కక్ష సాధింపు చర్య కాదా అని అన్నారు. చంద్రబాబు అరెస్ట్ విషయం కోర్టు పరిధిలో ఉన్నదని, వైకాపాకి సంబంధం లేదని తెగేసి చెప్పడంతో టీడీపీ సభ్యులు సమావేశం నుంచి బాయ్‌కట్ చేసి బయటకు వచ్చారు. ఈ సందర్భంగా బయట నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఎం డౌన్ డౌన్, సైకిల్ రావాలి, సైకో పోవాలి అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, గొండు రమణమూర్తి, బొడ్డేపల్లి గౌరీపతిరావు, సుగుణ, లక్ష్మణరావు, సనపల ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

**డీజీపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలు**

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



మండలంలోని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు వినాయక చవితి పూజకు మట్టి విగ్రహాలను తయారు చేశారు. మట్టి విగ్రహాలు తయారీలో పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు కె.వీరభద్రరావు, జి.లక్ష్మి విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారితో మట్టి విగ్రహాలను తయారు చేయించారు. 214 మంది విద్యార్థులు బృందాలుగా ఏర్పడి 62 విగ్రహాలను తయారు చేశారు. విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య మాట్లాడుతూ బజారులో అమ్ముతున్న విగ్రహాలలో ఎన్నో హానికరమైన రసాయనాలు ఉంటాయని, వాటిని చెరువుల్లో నిమజ్జనం చేయడం వలన పర్యావరణం కలుషితం అవుతుందని, జలచరాల మనుగడకు ప్రమాదమని తెలిపారు. మట్టి విగ్రహాలను మాత్రమే పూజకు వాడాలని, మరిన్ని విగ్రహాలు తయారు చేసి పంచిపెట్టాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాల వినియోగం తగ్గించాలని, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, కృష్ణవేణి, సిఆర్‌పి గిరి, రోజా, దయాసాగర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పాతపట్నం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



పాతపట్నం మోడల్ స్కూల్‌లో ఓజోన్ పరిరక్షణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. సూర్యుడు నుంచి వచ్చే ప్రమాదకరమైన అతినీలలోహిత కిరణాలు నేరుగా భూమి మీద పడకుండా ఓజోన్ పొర కాపాడుతుంది. ఈ ఓజోన్ పొర రక్షణ కొరకు ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కొరకు ప్రతి ఏటా సెప్టెంబర్ 16న ఓజోన్ పరిరక్షణ దినం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని పాతపట్నం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి తెలిపారు. పాఠశాల సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 3 ఆక్సిజన పరమాణువులు కలిస్తే ఏర్పడే మూలకం ఓజోన్ ఆకృతిలో విద్యార్థులను అమర్చి అవగాహన కల్పించారు. అంతే కాకుండా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరకు పాఠశాలలో పరిశుభ్రతకు సంబంధించి స్వచ్ఛతా హీసేవ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగిందని ఆమె తెలిపారు.

# మట్టి వినాయకున్ని పూజిద్దాం

పాతపట్నం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణ హిత వినాయకులను శనివారం విద్యార్థులు పాఠశాలలో తయారు చేశారు. ఈ మధ్య కాలంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో వినాయకులు తయారు చేసి విక్రయిస్తున్నారని దాని వల్ల కలిగే కాలుష్యం నష్టాలను విద్యార్థులకు వివరించి మట్టి వినాయకుల ప్రయోజనాలను తెలిపారు.

# తెదేపా చేస్తున్న రిలేనిరాహారదీక్షకు మద్దతు తెలిపిన జనసేన నాయకులు

పాతపట్నం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ 3వ రోజు పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ చేపడుతున్న రిలే నిరాహారదీక్షలో మెళియాపుట్టి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి. రిలే నిరాహారదీక్షకు మద్దతు తెలిపి దీక్షలో పాల్గొన్న జనసేన నాయకులు గేదెల చైతన్య, జనసైనికులు, స్థానిక ఆటో యూనియన్ సోదరులు.

# ప్రీ-ఫెస్టివ్ క్యాంపెయిన్ ప్రారంభించిన అమెజాన్ ఇండియా


సరుబుజ్జిలి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

పండుగ సీజన్ దగ్గర పడుతున్న తరుణంలో తన తాజా క్యాంపెయిన్ ఖుషియా అప్నో కీ ఔర్ అప్నీ భీ అమెజాన్‌ను ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ నూర్ పటేల్ చెప్పారు. ఏడాదిలో ఆనందకరమైన సమయాలలో, తాము ప్రేమిస్తున్న వారికి ప్రాధాన్యమివ్వడం మాత్రమే కాకుండా, తమకు కూడా ప్రాధాన్యం ఇవ్వుకోవడం ఉద్దేశించి ఒక విలక్షణమైన మనసుకు హత్తుకునే విధానాన్ని ఈ క్యాంపెయిన్ అవలంబిస్తుందన్నారు.

# ప్రతి గడపకు సంక్షేమం... సంక్షేమ పథకాలకు జనం నీరాజనం

**ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం**

ఆముదాలవలస, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



ప్రభుత్వం నాలుగు సంవత్సరాల్లో ప్రతి గడపకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు జనం నీరాజనం పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ఆ కుటుంబానికి ఈ నాలుగు సంవత్సరాల్లో వివిధ పథకాల ద్వారా అందిస్తున్న మొత్తాన్ని ప్రతి గడపకు వెళ్లి అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ ముండేటి సుజాత, స్థానిక నాయకులు ముండేటి కూర్మారావు, బొడ్డేపల్లి శేఖర్, కామిరెడ్డి రమణ, పేడాడ శ్యాం, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడు మద్దు

సంతకవిటి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



మండలంలోని కొన్ని పాఠశాలల్లో మట్టి వినాయకుడిని తయారు చేసి విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. శ్రీహరిపేట పాఠశాలలో మట్టి వినాయక ప్రతిమలను తయారు చేసి ప్రతి విద్యార్థికి ఇవ్వడం జరిగింది. పాఠశాల హెచ్‌ఎం, సహోపాధ్యాయులు జిఎంఆర్ వాలంటీరు పాల్గొన్నారు. మందరాడలో మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు కలుగుతుంది. ఇది మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనమని రంగులతో తయారు చేసిన వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణానికి ఎంతో ప్రమాదం ఉందని అన్నారు. పాఠశాల హెచ్‌ఎం వి.రవిశంకర్ చేతుల మీదుగా మట్టి వినాయకులను పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ మీ ఇళ్లకు, గ్రామాలకు వెళ్లి మట్టి వినాయకున్ని పూజించడం వలన కలిగే లాభాలను వివరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్లి గౌరినాయుడు, రాకోటి శ్రీనివాసరావు, కెంబూరు ప్రతాప్, బి.కృష్ణారావు, ఎస్.కళ్యాణమ్మ, ఎం.శ్రీనివాసరావు, టేకి వెంకటరమణ, మల్లిక, సింహాచలం, షేక్ జాఫర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే సిఎం ధ్యేయం

**ఇంటింటికి మంచినీరు : ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం**

బూర్జ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని అదే విధంగా త్రాగునీటి అవసరాన్ని గుర్తించి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచి నీటి కొళాయి పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రంలో ప్రతి గ్రామంలో త్రాగునీరు అందించాలని లక్ష్యంతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బూర్జ మండలంలో రెండు కోట్ల 29లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మండలం పరిధిలో చిన్న లంకం గ్రామంలో సుమారు 72లక్షలు, పెద్దలంకం గ్రామంలో సుమారు 51 లక్షలు, మామిడివలసలో సుమారు 66లక్షలు, కాఖండ్యంలో సుమారు 40 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమ నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు మగాది నారాయణమూర్తి, మండల పార్టీ కన్వీనర్ వెంకటరావు, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌ను ఖండించిన ఎమ్మెల్యే అశోక్

కంచిలి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ అక్రమమని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. శనివారం కంచమ్మతల్లి సింహద్వారం వద్ద కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి 101 కొబ్బరికాయలను కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని నారా చంద్రబాబునాయుడు ఎటువంటి ఆదరణ లేని పత్రాలు సృష్టించి అక్రమ అరెస్ట్ అని ఖండించారు. రాష్ట్రంలో నారా లోకేష్, చంద్రబాబు చేపట్టిన యాత్రలకు ప్రజలు లక్షలాది మందిగా తరలి వస్తున్నారని అన్నారు. ఇవి చూసిన ముఖ్యమంత్రి ఓటమి తప్పదనే భయంతో తెలుగుదేశం పార్టీ నాయకులకు భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ అరెస్ట్‌లు చేస్తున్నారని ఇది ఎంతో కాలం సాగదని త్వరలో చంద్రబాబునాయుడు అన్ని కేసులు రద్దయి బయటకు వస్తారని అన్నారు. కార్యక్రమంలో బంగారు కురయ్య, జగదీష్ పట్నాయక్, మురళీమోహన్ పట్నాయక్, లండ లక్ష్మి, యమునా బెహరా, బూరగాం సర్పంచ్ బొడ్డు అప్పారావు, పైల పురుషోత్తం, పైల మన్మధరావు, కొర్రాయి బుడ్డు, అనేకమంది పాల్గొన్నారు.

# జెఎఎస్ శిబిరాల పట్ల అవగాహన కల్పించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి జగన్నాధరావు**

వీరఘట్టం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) శిబిరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాధరావు ఆదేశించారు. జెఎఎస్ శిబిరాలు విజయవంతం కావాలని ఆయన అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఎఎన్‌ఎం, ఎంఆర్‌హెచ్‌పి ఇతర వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సర్వే టెస్టులను శనివారం మండల కేంద్రం వీరఘట్టంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తనిఖీ చేశారు. ఇంటింటి విచారణలో భాగంగా పరిశీలించిన వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందుతుందని ఆయన అన్నారు. ఈ నెల 30 నుంచి ప్రారంభం కానున్న వైద్య శిబిరాలను 2 లేదా 3 రోజుల ముందే సంసిద్ధం చేయాలని ఆయన చెప్పారు. శిబిరం నిర్వహించే తేదీ, సమయం, వైద్య నిపుణుల వివరాలు, ఉచిత పరీక్షలు గురించి తెలియజేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటిని సర్వే నిర్వహించి ఇంటి వద్ద ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను తనిఖీ చేసి పేర్ల జాబితా చేయాలని ఆయన సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించడానికి ప్రజలందరికీ ఇంటి వద్దే వైద్య పరీక్షలు, ఉచిత వైద్య సలహాలు, ఉచిత మందులు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ఉమామహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

# కక్ష సాధింపుతోనే అరెస్ట్


కోటబొమ్మాళి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కక్ష సాధింపుతోనే అక్రమంగా అరెస్ట్ చేశారని టెక్కలి నియోజకవర్గం లీగల్‌సెల్ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు (న్యాయవాది) అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌లను నిరసిస్తూ స్థానిక టీడీపీ కార్యాలయం పక్కన టీడీపీ శ్రేణులు నిర్వహిస్తున్న రిలేనిరాహారదీక్షలో పలువురు న్యాయవాదులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో మద్యం సీసాలకు కూడా పేర్లు లేవని, ధర చెప్పుకుని కొనుగోలు చేయాల్సిన దౌర్భాగ్యపరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. అడ్డగోలుగా ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని అన్నారు. న్యాయవాదులంతా చంద్రబాబు అరెస్ట్‌ను ఖండించారు. రోజురోజుకు దేశంలోనే కాక ఇతర దేశాల్లోను ఆయనకు మద్దతు పలుకుతుందన్నారు. అంతకు ముందు చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ టీడీపీ శ్రేణులు కొత్తమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేటకు చెందిన కింజరాపు యువసేన సభ్యులు దాసరి కృష్ణవర్ధన్ (కిట్టు) ఆధ్వర్యంలో రక్తంతో బాబుకు మద్దతుగా సంతకాలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాయంకాలం కాగడాల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమాల్లో న్యాయవాదులు పల్లి వాసు, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు, మహిళ న్యాయవాది పూజారి శైలజ సత్యన్నారాయణ, సాయిరాజ్, రెయ్యి ప్రభుచంద్ర, మూర్తి, సూర్యరాజులతో పాటు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణ, అలాగే దేవాది సింహాద్రి, కోరాడ పెదగోవింద, చిన్నగోవింద, తంగుడు సునీల్, ధర్మాన నాగరాజు, నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# మట్టి ప్రతిమలనే వినియోగించాలి

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



ఆదిదేవుని తొలిపూజలో భక్తిశ్రద్ధలతో పూజించేవారు వాతావరణ పరిరక్షణ కోసం వినాయక మట్టి ప్రతిమలను వినియోగించుకోవాలని టెక్కలి నియోజకవర్గం బిజెపి నాయకులు డాక్టర్ హనుమంతు ఉదయ్‌భాస్కర్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా నదీ ప్రవాహంలో నీరు కలుషితం కాకుండా ప్రజలే నియంత్రించాలని ఆయన కోరారు. ఈ మేరకు వాతావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణ ప్రతిఒక్కరి బాధ్యతగా ఇటీవల ఢిల్లీలో ముగిసిన జి20 సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేయడంను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. యోగాభ్యాసం వంటి కార్యక్రమాలు చేపట్టే విధంగా యావత్ ప్రపంచ జనాభాను బాధ్యులను చేయడం ప్రధాని నరేంద్రమోడీ ఘన కీర్తి అని ఆయన అన్నారు.

# టెక్కలి డిగ్రీకళాశాల వ్యవస్థాపకులు జోగారావు చిత్రపటం ఆవిష్కరణ

శ్రీకాకుళం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులు మేజర్ డాక్టర్ తట్టికోట జోగారావు చిత్రపటాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ జోగారావు కుటుంబ సభ్యులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిపిడిసి మెంబర్స్ ఆధ్వర్యంలో తట్టికోట జోగారావు చిత్రపటానికి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోగారావు మనవుడు సంతోష్, మనవరాలు మాలతి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సతీష్‌కుమార్, అధ్యాపకులు ఎ.రామారావు, వాసు బాబు, త్రినాధరావు, కసవయ్య, పీడీ సత్యన్నారాయణ, అధ్యాపకులు చెంచులక్ష్మి పాల్గొన్నారు.

# కమ్యూనిటీ సమస్యల పరిష్కారానికి వేదికగా మారిన 'ఇంటర్ ఫేస్ మీటింగ్'

**సమన్వయ సమావేశంలో సచివాలయ అధికారులకు దరఖాస్తులు అందజేత**

పాతపట్నం/కొత్తూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



పాతపట్నం మండలం పెద్దసున్నాపురం గ్రామ పంచాయతీ రొంపివలస గ్రామ సచివాలయం పరిధిలో బ్రెడ్స్ వేదవాహిని ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం సచివాలయ స్థాయి సమన్వయ సమావేశం (ఇంటర్‌ఫేస్ మీటింగ్) జరిగింది. ఈ సమావేశానికి సచివాలయ ఇన్‌చార్జ్ సెక్రటరీ కె.ఈశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ బి.స్వప్న, విఆర్వో హేమగిరిలు హాజరయ్యారు. బ్రెడ్స్ వాహిని ప్రాజెక్ట్ ఉద్దేశ్యం, లక్ష్యం గురించి ఎన్‌టైటిల్‌మెంట్‌లో ఆర్డినేటర్ ఆర్.రామకృష్ణ వివరించారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె.వెంకటరమణ మాట్లాడుతూ ప్రాజెక్ట్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల గురించి తెలిపారు. బ్రెడ్స్ సేవా సంస్థ ప్రెసిడెంట్ వి.సాంబమూర్తి మాట్లాడుతూ ప్రాజెక్ట్ ద్వారా గ్రామస్థాయిలో ఉన్న కమ్యూనిటీ సభ్యులకు అర్హత ఉండి పథకాలకు దూరంగా ఉన్న వారందరినీ బ్రెడ్స్ సిబ్బంది గుర్తించి సచివాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సహాయ సహకారాలు అందించేందుకు తోడ్పడతారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ అధికారులు మాట్లాడుతూ బ్రెడ్స్ సేవా సంస్థ వేదవాహిని ప్రాజెక్ట్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు సంతోషదాయకమన్నారు. సమస్యల పరిష్కారంలో సచివాలయ సిబ్బందితో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. సమన్వయసమావేశంలో గూడ సంతోష్, పెద్దసునానపురం, నల్లకొత్తూరు, పూతికగూడ, చాపరాయిగూడ గ్రామాలకు చెందిన గ్రామస్తులు వారి వారి గ్రామాల్లో పథకాలకు దూరంగా ఉన్న పరిస్థితులను గ్రామాల వారీగా సచివాలయ అధికారులకు వివరించారు. సమస్యల వారీగా సచివాలయ ఇన్‌చార్జ్ సెక్రటరీ ఈశ్వరరావు సమాధానమిచ్చారు. సమస్యల పరిష్కారానికి సచివాలయం అధికారులకు ధరఖాస్తులను అందజేశారు. రొంపివలస సచివాలయ సిబ్బంది కె.ఈశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ బి.స్వప్న, విఆర్వో హేమగిరి, పంచాయతీ వార్డు సభ్యులు, బ్రెడ్స్ ప్రెసిడెంట్ వి.సాంబమూర్తి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె.వెంకటరమణ, ఎన్‌టైటిల్‌మెంట్ కోఆర్డినేటర్ ఆర్.రామకృష్ణ, ఎస్‌ఎఫ్ కోఆర్డినేటర్ ఎం.లవకిషోర్‌లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

రేగిడి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



వినాయకచవితి సందర్భంగా గ్రామాల్లో వినాయక మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి అని ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. గ్రామాల్లో వినాయక మండపాలు పెట్టిన కమిటీ సభ్యులు వినాయకుని ఉత్సవాలు ఎన్ని రోజులు జరుపుతారు, ఎవరెవరు ఉంటారు. రాత్రి సమయంలో వినాయకుని మండపాల వద్ద ఎవరు కాపలా ఉంటారు తదితర వివరాలతో కూడిన ధరఖాస్తును పోలీస్‌స్టేషన్‌కు అందజేయాలన్నారు. ఉత్సవాల్లో డీజే సౌండ్స్, రికార్డింగ్ డాన్సులు నిషేదం అన్నారు. మండపాల వద్ద మైక్‌సెట్ పెట్టినట్లయితే రెండు వందల రూపాయలు చొప్పున చలానా తీయాలన్నారు. గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు జగరకుండా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# చంద్రబాబు కోసం రక్తంతో సంతకాలు

జలుమూరు/సారవకోట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా సారవకోటలో రిలే నిరాహారదీక్షలో మాజీ ఎమ్మెల్యే బుగ్గ రమణమూర్తి శనివారం పాల్గొన్నారు. రాష్ట్ర టీడీపీ బిసి కమిటీ అధికార ప్రతినిధి, సారవకోట మండల టీడీపీ రథసారధి ధర్మాన తేజ్‌కుమార్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు కోసం అంటూ రక్తంతో సంతకాలు చేస్తున్న మాజీ శాసనసభ్యులు, నరసన్నపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి. అదే విధంగా పార్టీ రథసారధి ధర్మాన తేజన్న, సూరవరపు తిరుపతిరావు, కత్తిరి వెంకటరమణ ఇసా నాగరాజు పాల్గొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు వెంకన్నస్వామి, శ్రీముఖలింగేశ్వరస్వామి, ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని కడిగిన ముత్యంలా ఆయన బయటకు వస్తారని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మాజీ జెడ్పీటీసీ జగన్నాధదాసు, బైరి భాస్కరరావు, ఎం.అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ గురువిల్లి ఝాన్సీరాణి, ఎం.శ్రీనివాసరావు, ధనలక్ష్మి, సర్పంచ్ తాడేల భీమారావు, ఉమామహేశ్వరరావు, కొల్ల ఈశ్వరరావు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# గణేష్ ఉత్సవాలకు ముందస్తు పోలీస్ అనుమతులు తప్పనిసరి : ఎస్సై

కొత్తూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



గణేష్ ఉత్సవాలకు పోలీస్ అనుమతులు తప్పని సరని శనివారం కొత్తూరు ఎస్సై ఎం.అహ్మద్ అన్నారు. వినాయకచవితి సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గణేష్ ఉత్సవ మండపాలకు ముం దస్తు అనుమతులు స్టేషన్ నుంచి తీసుకోవాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు జరిపినట్లయితే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరికలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ కార్యాలయం ఆదేశాల మేరకు చర్యలు తప్ప వన్నారు. ప్రధానంగా గ్రామం, మండప స్థలం, విగ్రహం ఎత్తు, ఉత్సవ రోజులు, నిమజ్జనం తేదీ రోజు, కమిటీ ఆర్గనైజర్ పేరు, ఫోన్ నెంబర్, కమిటీ సభ్యులు పేర్లు ఫోన్ నెంబర్లుతో పాటు కమిటీ సభ్యుల ఆధార్ కార్డు కాపీ మైక్ పర్మిషన్ కాపీ, విద్యుత్‌శాఖ పర్మిషన్ కాపీ, పంచాయతీ కార్యాలయ పర్మిషన్ కాపీలు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అలాగే నిమజ్జన సమయంలో అశ్లీల నృత్యాలు, డీజే శబ్దాలు ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా చూసుకునేలా బాధ్యతలు వహిస్తామని రాతపూర్వకంగా ఇవ్వాలని ఏదైనా ఘటనలు జరిగినట్లయితే పోలీసులు తీసుకునే చట్టపరమైన చర్యలకు పూర్తి బాధ్యత వహిస్తామని ముందస్తుగా తెలియజేయాలన్నారు.

# గణపతి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర దళిత నేతలు

వంగర, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



మండలంలో శ్రీహరిపురం గ్రామానికి చెందిన దళిత లీడర్ మజ్జి గణపతి తండ్రి చిన్నబొడ్డియ్య (78) ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందిన విషయం విధితమే. వనివారం రాష్ట్ర దళిత నేతలు పరామర్శించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ జర్నలిజం శాఖ విభాగాధిపతి డాక్టర్ తిరుపతిరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.ఎల్.వి.ప్రసాద్, ఎపిడి (ఇరిగేషన్) లక్ష్మణరావు, సాయిరాం, అంబేద్కర్ యువజన సంఘం పెద్దలు మజ్జి బలరాం, ఎం.నారాయణ, సింహాచలం, మజ్జి శివుడు, టి.అప్పలస్వామి, తౌడు, భరత్‌కుమార్ యువజన సామాజిక న్యాయ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కల్లేపల్లి రాంగోపాల్, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా దళిత ఐక్యవేదిక అధ్యక్షులు సాకేతి నాగరాజు, సామాజిక న్యాయపోరాటం సమితి జిల్లా అధ్యక్షులు ఎం.గణపతి, దళిత ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్‌లు గణపతి స్వగ్రామానికి వచ్చి చిన్నబొడ్డియ్య భార్య రాముడమ్మను కుటుంబ సభ్యులను ఓదార్చుతూ కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. వారితో పాటు తౌడు, భరత్‌కుమార్, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడును పూజించండి... పర్యావరణాన్ని పరిరక్షించండి

వంగర, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడుని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ అన్నారు. శనివారం వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు వినాయకచవితి ప్రాముఖ్యత తెలిపారు. వినాయకుడు తల్లిదండ్రులను భక్తిశ్రద్ధలతో పూజించి ఆది దేవుడు అనిపించుకున్నారని అన్నారు. మట్టి వినాయకుని భక్తిశ్రద్ధలతో పూజించాలని అన్నారు. వివేక్ మాస్టర్ మైండ్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **Dungu Damayanti Reddy@Asi Damayanti, W/o Late Asi Pitambaru,** age: 48 yrs, R/o D.No: 2-272, Innesupeta village, Dharmapuram post, Ichapuram Mandalam, Srikakulam dist- 532312, A.P. Have Changed my name from **DUNGU DAMAYANTI REDDY** to **ASI DAMAYANTI W/o Late ASI PITAMBARU.** CRPF. 213 (M) BN, Nagpur, Maharastra. This is inform to all public vide affidavit dated:14.09.2023 for all purposes.

# భక్తులకు అసౌకర్యం లేకుండా భద్రత

## - బ్రహ్మోత్సవాల వేళ డిజిపితో కలసి డిఐజిలు తనిఖీలు

**తిరుమల,సెప్టెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో భక్తులకు, ప్రముఖులకు చిన్నపాటి అసౌకర్యం కలగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది పనిచేయాలని రాష్ట్ర డిజిపి రాజేంద్రనాధరెడ్డి ఆదేశించారు. తిరుమలవంటి పుణ్యక్షేత్రంలో నిత్యం లక్షమంది భక్తులు వస్తున్నారని, బ్రహ్మోత్సవాల వేళ మరింత అదనంగా వచ్చే అవకాశం ఉండటంతో భక్తుల భద్రతకు మరింతగా నిఘా ఉంచాలన్నారు. ఆధునిక సాంకేతికతను



వినియోగించి వాహనసేవల్లో చిన్నపిల్లలు, వృద్ధులు, పెద్దలు తప్పిపోకుండా జియోట్యాగింగ్ చేసేలా ఆదేశాలిచ్చామన్నారు. గోవిందుని సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి మొదలుకానున్న నేపధ్యంలో, సోమవారం సాయంత్రం తిరుమలకు సిఎం జగన్ వస్తుండటంతో తిరుమలలో భద్రతా ఏర్పాట్లు, భక్తులకు రక్షణ, గ్యాలరీల్లోకి ప్రవేశించే, నిష్క్రమణ మార్గాలు, ఆలయం వద్ద వాహనసేవలు సమయంలో ఆచరించాల్సిన జాగ్రత్తలు తదితర వాటిపై శనివారం రాత్రి పోలీసు హెడ్‌క్వార్టర్స్ డిఐజిలు ఎస్‌వి రాజశేఖరబాబు, రవిశేఖర్, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి,నెల్లూరు జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్‌ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, తిరుమల సిఐ జగన్మోహన్‌రెడ్డితో కలసి డిజిపి రాజేంద్రనాధరెడ్డి ఆలయంముందు, మాఢవీధులు,గ్యాలరీలు తనిఖీలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భక్తుల భద్రత, సిసి కెమెరాల నిఘా, ఆధునిక సాంకేతికత వినియోగించి చేపట్టనున్న భద్రతా అంశాలను తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి డిజిపికి వివరించారు. బ్రహ్మోత్సవాల్లో భక్తుల రద్దీ, ట్రాఫిక్ సమస్యల అధిగమించడం, విఐపిలు, సామాన్యభక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గరుడసేవ రోజు అదనంగా భద్రతను కల్పించడం జరుగుతుందని డిజి తెలిపారు. మాఢవీధులు, ఇన్నర్,ఔటర్ రింగురోడ్డుల్లో భద్రతా ఏర్పాట్లు నిరంతరం కొనసాగుతుందన్నారు.



## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్న హిమాన్స్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన నర్సరీ విద్యార్థి బండి హిమాన్స్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించాడు. జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన బండి ఉదయ్-ప్రియాంకల కుమారుడు హిమాన్స్ చేగు విద్యాలయంలో నర్సరీ చదువుతున్నాడు. ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన రైమ్స్ పోటీలలో హిమాన్స్ అత్యుత్తమ ప్రతిభ కనపర్తి అరుదైన రికార్డు సాధించాడు. దీంతో చేగు విద్యాలయ ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు, యాజమాన్య ప్రతినిధులు, విద్యాలయ ఉపాధ్యాయులు, సిబ్బంది హిమాన్స్‌ను అభినందించారు.

## ఢిల్లీ అమృత వనంలో ఇంటింటా సేకరించిన మట్టి వినియోగం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈతకోట తాతాజీ

**తాడేపల్లిగూడెం,సెప్టెంబర్16,ప్రభాతవార్త** ఆజాద్ కా అమృత్ మహోత్సవాల ముగింపు సందర్భంగా చేపట్టిన మన మట్టి-మన దేశం కార్యక్రమంలో ఇంటింటా సేకరించిన మట్టి, బియ్యం ను ప్రధాని నరేంద్ర మోది ప్రభుత్వం నిర్మిస్తున్న అమృత్ వనంలో వినియోగించి దీనిలో అందరినీ భాగస్వాములను చేయడం జరుగుతోందని భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఈతకోట భీమశంకరరావు (తాతాజీ) అన్నారు. బి.జె.పి. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మన మట్టి-మన దేశం కార్యక్రమంలో స్థానిక కొబ్బరి తోట, సీతారాంపేట తదితర ప్రాంతాల్లో ఇంటింటా మట్టి, బియ్యం సేకరించారు. ఈ కార్యక్రమం ద్వారా అందరూ అమర వీరుల స్మారక వనం అమృత వనం నిర్మాణంలో భాగస్వాములయ్యారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోది చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా మంచి స్పందన లభించిందని వివరించారు.

# ప్రజాబలంతో ఆంధ్రప్రదేశ్ హక్కులను సాధిస్తాం

### జై ఆంధ్ర ఉద్యమ వేదిక అధ్యక్షుడు, ప్రముఖ సినీ హీరో నిర్మాత ఎల్ రాంకీ



సమావేశంలో మాట్లాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకుడు ఫణిరాజ్

**విజయవాడ, సెప్టెంబరు 16, ప్రభాతువార్త' :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని పార్టీలు విస్మరించాయని, అభివృద్ధిని కాంక్షిస్తున్న కొన్ని పార్టీలను ప్రజా సంఘాలను కూడగట్టుకుని ప్రజలను ప్రేరిపిస్తామని ప్రజాబలంతో ఆంధ్రప్రదేశ్ హక్కులను సాధిస్తామని జై ఆంధ్ర ఉద్యమ వేదిక అధ్యక్షులు, ప్రముఖ సినీ హీరో నిర్మాత ఎల్ రాంకీ అన్నారు. శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగి జై ఆంధ్ర ఉద్యమ వేదికపై ఆయన మాట్లాడుతూ ముల్కి రూల్స్ కి వ్యతిరేకంగా 1972లో తెన్నేటి విశ్వనాధం, కాకాని వెంకటరత్నం, గౌతు లచ్చన్న వంటి వారి ప్రేరణతో జై ఆంధ్ర ఉద్యమం మొదలయిందని, నాడువిడదీయకుండా, నేడు విడదీసి తీవ్ర అన్యాయం చేశారన్నారు. కొత్త రాజధాని కట్టుకుంటుంటే శంఖుస్థాపనకి వచ్చిన ప్రధాని మోడి పిడికెడు మట్టి ఇచ్చి ఆంధ్రుల నోట్లో మట్టికొట్టారని ఆరోపించారు. ఇటువంటి ప్రధానిని ఇంతకు ముందెన్నడు చూడలేదని, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలుపరచకుండా ఉన్న ఒక స్టీల్ ప్లాంట్‌ని అమ్మేస్తుంటే, ఇక్కడ ఉన్న ప్రధాన రాజకీయ పార్టీల్లో ఏ ఒక పారీకి కూడా కేంద్రాన్ని నిలదీసే దమ్ము లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చెన్నయ్‌తో కలసి వున్న తెలుగువారిని అడుగడుగునా అవమానిస్తుంటే పొట్టి శ్రీరాములు పోరాటం వల్ల ఆంధ్రప్రదేశ్‌గా అవతరిస్తే నిజాం పాలనలో ఉన్న తెలంగాణతో మనల్ని కలిపారని, తెలంగాణ వారు మీరిక్కడ వారు కాదంటే మూట ముల్లె సర్దుకుని అభివృద్ధిని అక్కడ విడిచిపెట్టి ఇక్కవకు వచ్చామన్నారు. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ నాయకులు మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ప్రదాన పార్టీ కూడా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఏమిటని ఆలోచించకుండా కేవలం కుల ఘర్షణలకు తావివ్వడం, ప్రజలను తాయిలాలతో మభ్యపరచడం తప్పించి, అభివృద్ధికి తావివ్వకుండా, భావితరాల భవిష్యత్ గురించి ఆలోచన లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఉద్యమ కార్యాచరణ కోసం, ప్రజలను చైతన్య పరచడం కోసం, భావ స్వారూప్యం కలిగిన ఇతర రాజకీయ పార్టీను అన్ని ఒక తాటిమీదకు తీసుకొచ్చి, కేంద్రం మెడలు వంచుతామని అన్నవారికి సిగ్గువచ్చేటట్లుగా ప్రజలతోనే కేంద్రం మెడలు వంచేటట్లు చేస్తామని, ఈ ఉద్యమం బలపడటానికి దేనికైనా తెగిస్తామని అన్నారు. ఈ వేదికను పంచుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు ఫణిరాజ్ మాట్లాడుతూ 1972 జరిగిన జై ఆంధ్ర ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇప్పుడు ప్రత్యేక హోదా కోసం, విభజన హామీల అమలు కోసం ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు.

# మచ్చలేని చంద్రుడుగా బయటికి రావాలి

### నెట్టికంటి ఆంజినేయస్వామి దేవాలయంలో టెంకాయలు కొట్టిన టిడిపి నేత పిజెఆర్




**అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై శనివారం గుంతకల్లుమండలం కసాపురం ఆలయంలో టిడిపి సీనియర్‌నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి 101 టెంకాయలు కొట్టి వేత పండితులచే పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్‌రెడ్డి అభివృద్దిని మరిచి కక్ష సాధింపులో భాగంగా బాబుని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఎటువంటి ఆధారాలు లేకపోయినప్పటికీ తన సొంత రాజ్యాంగం రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఉపయోగించి అరెస్టు చేయించారన్నారు.

మరో పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజినేయ స్వామి కృప కటాక్షాలతో మచ్చలేని చంద్రుడిగా నారా చంద్రబాబునాయుడు బయటికి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాడికి మండలం నిట్టూరులో మూడు హత్యలు

## కలవరపాటుకు గురైన గ్రామస్థులు



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రి,సెప్టెంబరు16,ప్రభాతవార్త:** తాడిపత్రి పోలీసు సబ్‌డివిజన్ పరిధిలోని యాడికి మండలం నిట్టూరులో శనివారం తెల్లవారు జామున జరిగిన మూడు హత్యలతో అటు గ్రామస్తులు, ఇటు పోలీసులు కలవరపాటుకు గురయ్యారు. పోలీసులు, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా యాడికి మండల పరిధిలోని నిట్టూరులో బాలరాజు(52), సుంకమ్మ(47) దంపతులు రజక వృత్తితో జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి ఇంటి బయట చెట్టుకింద ఆదమరచి నిద్రిస్తుండగా వారి ఇంటి ఎదురుగా ఉన్న ప్రసాద్ కొడవలి (మచ్చుకత్తి)తో బాలరాజుపై హఠాత్తుగా దాడి చేశాడు. మెడపై బలమైన గాయం కావడంతో బాలరాజు ప్రతిఘటించలేకోపోయాడు. పక్కనే పడుకొని ఉన్న సుంకమ్మ తన భర్తను చంపవద్దని కాళ్ళ పట్టుకున్నా కూడా నిర్దాక్షిణ్యంగా ఆమెను కూడా నరికేశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో దంపతులిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. సమీపంలోని మరో వ్యక్తి ఈ అలికిడిని చూసి కేకలు వేయడంతో గ్రామస్థులు పెద్ద ఎత్తున పోగయ్యారు. ఘటనా స్థలాన్ని చూసి, దంపతుల హత్యకు కారణమైన ప్రసాద్‌ను కట్టడి చేయడానికి గ్రామస్థులు చుట్టుముట్టారు. గుమిగూడిన గ్రామస్థులపై కూడా నిందితుడు తిరగబడటంతో తమను తాము కాపాడుకోవడానికి జనం నాపరాళ్లతో దాడికి దిగారు. ఈ సంఘటనలో ప్రసాద్‌కు బలమైన గాయాలు కావడంతో అతను కూడా సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఇంతలో సమాచారం అందుకున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, సీఐ శంకర్‌రెడ్డి, ఇతర ఎస్సైలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం డీఎస్పీ గంగయ్య నిట్టూరుకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను తాడిపత్రి ఆసుపత్రికి తరలించి శవపరీక్షలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆసుపత్రికి చేరుకొని, నిట్టూరు గ్రామస్తులతో సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. ఉదయాన నిద్రలేవకుండానే జరిగిన ఈ హత్యల కలకలంతో ఇటు గ్రామస్థులు, అటు పోలీసులు ఒకింత కలవరపాటుకు గురయ్యారు.

జంట హత్యలకు కారకుడని చెబుతున్న నిందితుడు ప్రసాద్ కొద్దిరోజులుగా మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నాడని, అందుకు చికిత్స కూడా తీసుకుంటున్నాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఇతనితో గొడవపడి తన ఇద్దరు పిల్లలతో కలసి భార్య పుట్టింటికి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ప్రతి అమావాస్యకు తమ కొడుకులో కొంత మార్పు వస్తోందని, అతని కదలికలపై రెండు మూడు రోజులుగా తల్లిదండ్రులు నిఘా ఉంచుతున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. బుధవారం అమావాస్య పూర్తవగా, శుక్రవారం రాత్రి కూడా చాలా సమయం వరకు మేలుకొని ఉన్న తల్లిదండ్రులు ఒకింత కునుకు తీయగానే ఈ ఘోరం జరిగిపోయిందని స్థానికులు చెబుతుండటం గమనార్హం. నిందితుడు ప్రసాద్ గతంలో తన తల్లిదండ్రులతో గొడవపడి తాడిపత్రికి వెళ్లిపోతే..హత్యకు గురైన బాలరాజే వారికి నచ్చచెప్పి ప్రసాద్‌ను తల్లిదండ్రులతో కలిసి ఉండేలా చర్యలు తీసుకున్నాడని కూడా స్థానికులు పేర్కొన్నారు. అలాంటి బాలరాజు దంపతులపైనే ఇలాంటి ఘోరం తలపెడతాడని ఊహించలేదని మృతుల బంధువులు పేర్కొన్నారు. ఈ హత్యలకు గురైన ముగ్గురూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడం విశేషం. బాలరాజు,సుంకమ్మల కుమారుడు సుదర్శన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ హత్యలతో నిట్టూరు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



ప్రచారరథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రోజా, పక్కన ఎమ్మెల్యే బాబు, ఆలయ ఛైర్మన్, ఈఓలు

# హిందూ ధర్మం ఓ అమృత కలశం

### - రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా

**కాణిపాకం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** హిందూ ధర్మం ఓ అమృత కలశమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా అన్నారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ, కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కాణిపాకం దేవస్థానం ప్రచారరథం ప్రారంభోత్సవం, ధర్మప్రచార వైభవోత్సవ సభ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ధర్మప్రచార మాసోత్సవాలల్లో భాగంగా ఈనెల 16 నుండి అక్టోబర్ 15 వరకు కాణిపాకం దేవస్థానం ప్రచారరథం ద్వారా జిల్లాలోని మారుమూల గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల్లో ధర్మ ప్రచారాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నారు. ఈప్రచారరథాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా ప్రత్యేకపూజల అనంతరం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి రోజా స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులతో కలసి స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. అనంతరం స్వామివారికి జరిగిన అభిషేకం సేవలో పాల్గొన్నారు. అలాగే అలంకరించిన సిద్ధి బుద్ధి సమేత ఉత్సవమూర్తులను ప్రధాన ఆలయం నుండి మంగళవాయిద్యాల నడుమ తీసుకువచ్చి రథంపై ప్రతిష్టించి ప్రత్యేకపూజలు నిర్వహించి రధాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఆలయ మాడావీధుల్లో ప్రచారరధాన్ని ఊరేగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హింధూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని తెలిపారు. అటువంటి వాటిని ప్రజలకు తెలియజేసే ఈప్రచార కార్యక్రమకంను తన చేతుల మీదుగా ప్రారంభించడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. హిందువులుగా పుట్టిన ప్రతి ఒక్కరవూ భగవంతున్ని ఆరాధించాలి,పూజించాలి, ధీపారాధన చేయాలి, పదిమందికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఆలయాలకు వెళ్ళాలి, మంచి మనస్సుతో భగవంతున్ని ఆశీస్సులు తీసుకుని పదిమందికి సాయం చేయాలని అన్నారు. నేడు మనుషుల్లో పాప పుణ్యాలు లేకుండా పోయాయని ఈనేపథ్యంలో సీఎం జగన్ ధర్మ ప్రచారాన్ని నిర్వహిస్తుండడం ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రతి పల్లెలో మన సంస్కృతి గురించి, ధర్మం గురించి మన దేవుళ్ళ గురించి దేవుళ్ళకు చేసే పూజల గురించి వివిధ రకాల కళా ప్రదర్శనల నడుమ చేసుకుంటూ పోతున్నామని మంత్రి రోజా తెలిపారు. ఈకార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని భగవంతుని ఆశీస్సులు పొందాలన్నారు. అలాగే దేవుడు, ప్రకృతి, మానవుడు మన హిందూ ధర్మానికి మూలాధారమని తెలిపారు, హిందూ ధర్మం ఓ అమృత కలశమని ఎంతో ఉన్నతమైన హిందూ ధర్మాన్ని తమ భావితరాలకు అందించాల్సిన అవసరం వుందన్నారు.

# మంచి చేసేదెవరో ఆలోచించండి

### - అభిమానం తప్పు కాదు, తాకట్టు పెట్టొద్దు డిప్యూటి సిఎం కొట్టు స్పష్టం

**తాడేపల్లిగూడెం,సెప్టెంబర్16,ప్రభాతవార్త** మావోడు...మనోడు...అని కాదని, మనకు మంచి చేసేదెవరో ఆలోచించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ హితవు పలికారు. అభిమానాన్ని తాను తప్పు పట్టడంలేదని, కాని అదే సమయంలో అభిమానాన్ని తాకట్టు పెట్టొద్దు అని మాత్రం చెబుతున్నానని విస్పష్టంగా పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు మావోడని తెలుగుదేశం పార్టీకి, పవన్ కళ్యాణ్ మనోడని జనసేన పార్టీకి గుడ్డిగా ఓటు వేయవద్దని సూచించారు. మనకు మంచి చేసేదెవరో ఆలోచించాలని కోరారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని చూసాం, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏం చేసాడో చూసాం, నేడు వైకాపా ప్రభుత్వాన్ని చూస్తున్నాం...ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఏమి చేస్తున్నారో చూస్తున్నాం....ఓటు వేసే ముందు ఎవరు జనానికి మేలు చేసారు అనేది ఒక్కసారి ఆలోచించి వేయాలన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం అలంపురం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. గ్రామంలో ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఏర్పరచుకుని పట్టాలు కోసం ఎదురు చూసిన 74 మందికి ఇంటి స్థలం పట్టాలను డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ చేతులు మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లుగా వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ద్వారా ప్రతీ కుటుంబానికి లక్షల రూపాయల్లో ఆర్థిక లబ్ది చేకూర్చారన్నారు. గతంలో ఏనాడైనా ఏ ప్రభుత్వమైనా ఏ ముఖ్యమంత్రి అయినా ఇన్ని పథకాలు ఇచ్చారా, ఇన్ని లక్షల రూపాయలు లబ్ది చేకూర్చారా? అని ఆయన గడప గడపకు కార్యక్రమంలో లబ్దిదారులను ప్రశ్నించగా లేదంటూ వారి నుంచి సమాధానం వచ్చింది. మరి మన కుటుంబాలకు ఇంత మేలు చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని, ఈ ముఖ్యమంత్రిని నిలబెట్టుకుందామా? అంటూ ప్రశ్నించగా నిలబెట్టుకుంటామంటూ వారి నుంచి సమాధానం వచ్చింది. కేవలం ఇంటి స్థలం పట్టా ఇవ్వడమే కాదు, ఇల్లు కట్టుకోవడానికి తమ ప్రభుత్వం రూ.2.25 లక్షలు ఆర్థిక సహాయం చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో యాత్రలు ద్వారా శాంతి భద్రతలు సమస్య సృష్టించాలని తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రయత్నించినా తమ ప్రభుత్వం ఎంతో సంయమనంతో వ్యవహరించిందన్నారు. ధర్మం పక్షాన నిలబడి పేద ప్రజల కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికి భగవంతుడు అన్ని రకాలుగా సహకరిస్తున్నాడన్నారు. తెలుగుదేశంలో ఒరిగిందేమిటి? నేడు వైకాపాలో జరుగుతున్నదేంటి? అనేది ఒక్కసారి ఆలోచించాలని కోరారు. పవన్ కళ్యాణ్ కేవలం తన స్వార్థం కోసం కార్యకర్తలను బలి పశువులను చేస్తున్నాడని విమర్శించారు. జనసేనకు ఓటు వేస్తే చంద్రబాబుకు వేసినట్లు అన్నారు. కులం ముఖ్యం కాదని ఎవరు న్యాయం చేస్తున్నారనేది ముఖ్యమన్నారు. దేశంలోనే ఇవాళ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదర్శ పాలన అందిస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న వారిపై అభిమానం అనేది రోజురోజుకీ ఐస్ ముక్కలా కరిగిపోతుందని, కాని జగన్ పై మాత్రం రోజురోజుకీ అభిమానం పెరుగుతోందన్నారు.

# జగన్ పని అయిపోయింది

### - టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**సూళ్లూరుపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని అయిపోయిందని, ఆయనకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం సూళ్లూరుపేటలో గత ఐదురోజులుగా నిర్వహిస్తున్న నిరాహార దీక్ష శిబిరంలో ఆయన పాల్గొని పార్టీ నేతలకు, కార్యకర్తలకు సంఘీభావం ప్రకటించారు.



చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని దేశంలోని ప్రజలతో పాటు అంతర్జాతీయంగా ఉన్న వారు కూడా తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. ఎప్పుడూ లేనివిధంగా, విజయవాడ, హైదరాబాద్, కర్నాటక ప్రాంతాల్లో ఐటి ఉద్యోగులు రోడ్లుపైకి వచ్చి ఆందోళనలు చేశారన్నారు. లండన్‌లోనూ ఇదేవిధంగా ప్రదర్శనలు చేశారని తెలిపారు. చంద్రబాబునాయుడికి ఉన్న మంచి పేరు, 45 సంవత్సరాల మచ్చలేని రాజకీయ జీవితం ఆయనకు ఇప్పుడు అండగా ఉందన్నారు. కేవలం వ్యక్తిగత కక్షలతో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు జగన్, ఆయనతో పాటు ఉండే బృందం అల్లిన కట్టుకథ అన్నారు. ఇప్పటివరకు జగన్‌మోహన్‌రెడ్డి ఆరు లక్షల కోట్లు చంద్రబాబునాయుడు అవినీతి చెశారని చెప్పుకుంటూ వచ్చారని, ప్రస్తుతం ఆ సంఖ్య 371 కోట్లకు దిగిందన్నారు. అంటే ఆయన ఆరోపణల్లో ఎంతమాత్రం నిజం ఉందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా 2015వ సంవత్సరంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం మూడు సంస్థలతో ఒప్పందం చేసుకొని రెండు లక్షల 70వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి అవినీతి జరగలేదని అణాపైసాలతో సహా ఆ సంస్థలు ప్రస్తుతం లెక్కలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇవేమీ పట్టనట్లు కేవలం చంద్రబాబును జైలుకు పంపాలన్న ఉద్దేశం మాత్రమే జగన్‌లో కనిపిస్తోందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ, జనసేన కలిసి పోటీచేస్తాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించడంతోనే రాష్ట్రంలో ప్రభంజనం మొదలైందన్నారు. ఈ ప్రభంజనం పెనుతుఫాన్‌గా మారి వైసీపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించి వేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అభివృద్ధి చేయకపోగా, బటన్ నొక్కుతూ అర్థంపర్థం లేని అభివృద్ధి చేశానంటూ ప్రకటనలు జారీ చేయడం తప్ప జగన్‌మోహన్‌రెడినడ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ఆరు నెలల్లోనే జగన్‌మోహన్‌రెడ్డి ఇంటికి పోవడం ఖాయమని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పరసా రత్నం, తిరుపతి పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, చిట్టేటి పెరుమాళ్లు, మెస్ రమణయ్య, బండారు ఆంజనేయులు, మాధవనాయుడు, బొమ్మన్ శ్రీధర్, వేనాటి జనార్ధన్‌రెడ్డి, పూడి సెల్వం, బుద్ది విజయలక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ధిక్కరణ కేసులో శ్రీశైలం ఇఓ లవన్న నెల రోజులు జైలు శిక్ష,రూ.2 వేలు జరిమానా

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్16,ప్రభాతవార్త** శ్రీశైలదేవస్థానం ఈఓ గా పనిచేస్తున్న ఎస్.లవన్నకు కోర్టు దిక్కరణ కేసులో ఏపి హైకోర్టు శుక్రవారంనాడు తీర్పు వెలువరించింది.ఈక్రమంలో ఆయన కడప మాజీ మున్సిపల్ కమిషనర్‌గా విధులను నిర్వర్తించినప్పుడు హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికి తన ఇంటిని అక్రమంగా కూల్చాడంటూ కడపకు చెందిన పద్మావతి బాయి హైకోర్టులో కోర్టు దిక్కరణ పిటిషన్ దాఖలు చేసారు.పిటిషనర్ తరుపున ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ కోర్టులో వాదనలు వినిపించారు.ఈ పిటిషన్‌ను న్యాయమూర్తి సత్తి సుబ్బారెడ్డి విచారించారు.అదికారులు తప్పు చేసారని నిర్ధారణ కావడంతో కడప మాజీ మున్సిపల్ కమిషనర్ లవన్నకు జైలు శిక్ష జరిమానా హైకోర్టు తీర్పునిచ్చింది.



## ఢిల్లీలో లోకేష్‌బాబుతో జెసి పవన్‌రెడ్డి భేటీ

**అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా టిడిపి యువ నేత జెసి పవన్‌రెడ్డి రాజకీయాల్లో మౌనం వీడారు. కొన్నేళ్లు రాజకీయాల్లో స్తబ్దతగా ఉంటూ వచ్చిన జెసి పవన్‌రెడ్డి శనివారం ఢిల్లీలో ప్రత్యక్షం అయ్యారు. మళ్లీ రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేందుకు నిర్ణయించుకోవడంతో జెసి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ స్కిల్ డెవలప్‌మెంట్‌స్కాంలో చంద్రబాబునాయుడు అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్న వైసీపీ నాయకుల గురించి ఢిల్లీలోని పెద్దలను కలిసేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు ఢిల్లీ వెళ్లారు. లోకేష్ బాబుతో కలిసి ఢిల్లీ పెద్దలను కలిసే కార్యక్రమంలోభాగంగా ఢిల్లీలో టిడిపి పార్లమెర్ సభ్యులు కమిటీ సమావేశంలో అనంతపూర్ పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ జెసి పవన్‌రెడ్డి కూడా పాల్గొని నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ లోకేష్‌బాబుకి సంఘీభావం తెలిపారు. భవిష్యత్తులో వైసీపీని ఆంధ్రప్రదేశ్ ఓడించేందుకు ప్రజలలో చైతన్యం తేవాలని, జగన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వాన్ని 2024 సార్వత్రిక ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని, ఇతర భవిష్యత్తు కార్యక్రమాలపై టిడిపి ఎంపిలతో చర్చించారు. ముఖ్యంగా జనసేన పార్టీ టీడీపీ పార్టీతోనే కలసి రాష్ట్రంలో వైసీపీ అరాచకాలకు చరమగీతం పాడేందుకు పొత్తుకు సిద్ధం అని తెలిపిన జనసేన పార్టీ పవన్‌కళ్యాణ్‌కి ఈ సందర్భంగా జెసి పవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నిరంకుశ ప్రభుత్వాలకు చరమగీతం పాడేందుకు కార్మికలోకం ఏకం కావాలి

### - ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్

**అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలోని బిజిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎఐటియుసి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 3 రోజులపాటు జరుగుతున్న రాష్ట్రస్థాయి ఉద్యోగ కార్మిక, వైజ్ఞానిక శిక్షణ తరగతులు శనివారం రెండవ రోజుకు చేరాయి. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐజెయు జాతీయ కార్యదర్శి సోమసుందర్ నేతృత్వంలో జరిగిన శిక్షణా తరగతుల్లో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, వక్తలు ప్రొఫెసర్ అంజిరెడ్డి, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, సీనియర్ నాయకుడు రమేష్ ఇతర నాయకులు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రధానంగా కార్మికుల హక్కుల కోసం ఎఐటియుసి చేస్తున్న పోరాటాలు, అసంఘటిత రంగం ప్రాముఖ్యత, కర్తవ్యాలు, సామ్రాజ్య వాద ప్రపంచీకరణ భారతదేశ సామాజిక ఆర్థిక రంగాలపై ప్రభావం, మతం కులం వర్గం, వర్గపోరాటాలు అనే అంశలపై వక్తలు సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఎపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, నాయకులు కృష్ణుడు, రాజు, శ్రీనివాసులు, భాష, నారాయణ, అక్బర్, కృష్ణానాయక్, శివకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites the following tender on "e" Procurement Platfrom for 4 Nos of works with a total ECV of Rs. 1052.24 Lakhs with last dates varying from 19-09-2023, 25-09-2023, 27-09-2023 & 04-10-2023.
For further details please logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA



## ఆసియాకప్ ఫైనల్‌కు ‘తీక్షణ’ దూరం!

**కొలంబో:** టీమిండియాతోఫైనల్‌కు ముందు శ్రీలంకకు షాక్ తగిలింది. లంక స్టార్ స్పిన్నర్ మహీశ తీక్షణ జట్టుకు దూరం అయ్యాడు. ఆసియాకప్ సూపర్‌ఫోర్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో తీక్షణ గాయపడ్డాడు. ఫీల్డింగ్‌చేస్తున్న సమయంలో తొడకండరాలు పట్టేసినా బౌలింగ్ కొనసాగించి తన స్పెల్ పూర్తిచేసాడు. మెరుగైన ఎకానమీతో ఒక వికెట్‌కూడా తీసాడు. అయితే స్కానింగ్ అనంతరం గాయం తీవ్రమైనదిగా గుర్తించినట్లు శ్రీలంక క్రికెట్‌బోర్డు వెల్లడించింద.ఇ అందువల్లనే ఆతడు ఫైనల్‌కు దూరం అయ్యాడు. మహీశతీక్షణ స్థానంలో సహన్ అరాచిగేను జట్టులోకి తీసుకుంటున్నట్లు వెల్లడించింది. తీక్షణను హైపర్‌ఫార్మెన్స్ సెంటర్‌కు పంపిస్తున్నట్లు క్రికెట్‌బోర్డు తెలిపింది. 27 ఏళ్ల అరాచిగే బ్యాటింగ్ ఆల్‌రౌండర్, లెఫ్ట్‌హ్యాండర్. రైట్ ఆర్మ్ ఆఫ్‌బ్రేక్‌బౌలర్. జింబాబ్వేలో వన్డే వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్ సందర్భంగా వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో లంక తరపున అరంగేట్రంచేసాడు. తొలి మ్యాచ్‌లోనే ఐదు ఓవర్లు బౌలింగ్‌చేసి 18 పరుగులు ఇచ్చి వికెట్‌తీసాడు. ఆతడికి బ్యాటింగ్‌చేసే అవకాశం రాలేదు. ఇక క్వాలిఫయర్స్ ఫైనల్‌లో నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో సహన్ చెలరేగిపోయాడు.

## ఫినిషర్ ఆటతీరుపైనే అంతా సస్పెన్స్

**కొలంబో:** బంతితోనూ బ్యాట్‌తోనూ సమానంగా రాణించే అతికొద్దిమందిలో రవీంద్ర జడేజా ఒకడు. ఎడమ,చేతి వాటం బ్యాట్స్‌మాన్ కావడం ఆతడికి కలిసొస్తోంది. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కువచ్చే జడేజాది ఫినిషర్‌రోల్.చకానీ ఏడాదికాలంగా జడేజా బ్యాటింగ్ ఆందోళనకు గురిచేస్తోంది. భారత్ తరపున వన్డేల్లో 200 వికెట్లు తీయడంతో రెండువే లపరుగులుచేసిన రెండో ఆటగాడు జడేజా మాత్రమే. గతంలో కపిల్‌దేవ్‌మాత్రమే ఈరికార్డుసాధించాడు. కానీ ఇటీవలికాలంలో బౌలింగ్‌లో పర్వాలేదనిపించిన జడేజా బ్యాటింగ్‌లోమాత్రం ఇబ్బందిపడుతున్నాడు. ఇలా పేలవమైన ఫామ్‌లో ఉన్న జడేజా వరల్డ్‌కప్‌లో ఏడోస్థానంలో బ్యాటింగ్‌చేయనుండటం ఫ్యాన్స్‌కు ఆందోలన కలిగిస్తోంది.జడేజా బ్యాటింగ్‌ఫామ్ భారత్‌కు సమస్యగా మారిందని దినేశ్‌కార్తీక్ అన్నాడు. వాస్తవానికి జడేజా కంటే అక్షర్‌పటేల్ మెరుగ్గా ఉన్నాడు.2022నుంచి ఆరోస్థానం కంటే దిగువన బ్యాటింగ్‌చేసిన వివరాలను పరిశీలిస్తే అక్షర్‌పటేల్ 12 ఇన్నింగ్స్‌లో 37.12 సగటుతో 109.59 స్ట్రైక్‌రేట్‌తో 297 పరుగులుచేసాడు. 271 బ ంతులు ఆడిన అక్షర్ 16 సిక్స్‌లు 13 ఫోర్లుచేసాడు. ఇదే సమయంలోజడేజా పది ఇన్నింగ్స్ ఆడి 22.576 సగటుతో 56.22 స్ట్రైక్‌రేట్‌తో 158 పరుగులుచేసాడు. 281 బంతులు ఆడిని జడేజా ఒకసిక్స్, తొమ్మిది ఫోర్లుమాత్రమే. ఆసియాకప్‌లో బంగ్లామ్యాచ్‌లో జడేజా విఫలం అయ్యాడు. దీనివల్లనే భారత్ విజయావకాశాలు దెబ్బతీసింది. కేవలం ఏడబు పరుగులుమాత్రమే చేసాడు. ఆ తర్వాత వచ్చిన అక్షర్ 44 బంతుల్లో 42 పరుగులుచేసాడు. జడేజాకంటే అక్షర్‌ను ముందుగా బ్యాటింగ్‌కు పంపి ఉంటే ఫలితం మరోలా ఉండేదని ఫ్యాన్స్ అంటున్నారు. బ్యాటింగ్‌లో పేలవంగా ఉన్నా బంతితోమాత్రం చెలరేగుతున్నాడు. ప్రపంచస్థాయి మేటి ఫీల్డర్‌కూడా. పెద్దమ్యాచ్‌ల్లో రాణించే సత్తా ఉంది. ఐపిఎల్‌లో ఆతడు ఇదే ప్రూవ్‌చేసుకున్నాడు. అందువల్లనే వరుసవెంబడి ఆతడికి అవకాశాలొస్తున్నాయి. మెగా టోర్నీలో ఇపుడు జడేజా మెరిస్తేనే భారత్ మురిసిపోతుంది.





## ఆసియా కప్ టైటిల్‌పోరుకు టీమిండియా రెడీ

### భారత్ శ్రీలంకల మధ్య పోటాపోటీ ఫైనల్

**కొలంబో:** ఆసియాకప్ టైటిల్‌పోరుకు రెండు జట్లు సిద్ధం అయ్యాయి. ఫైనల్ మ్యాచ్‌లో భారత్‌ను ఢీకొట్టేందుకు శ్రీలంక సిద్ధంగా ఉంది. ఈ క్రమంలోనే శ్రీలంక కెప్టెన్ దసున్ షనక మాట్లాడుతూ తమ టీమ్ సరైన సమయానికి ఫామ్‌లోకి వచ్చిందని ధీమా వ్యక్తంచేసాడు. పాక్‌జట్టుపై థ్రిల్లింగ్ విక్టరీసాధించిన ఈ టీమ్ భారత్‌పైనా అదేప్రదర్శనకు సిద్ధం అవుతోంది. బంగ్లాపై ఓటమితో కాన్ఫిడెన్స్ దెబ్బతిన్న టీమిండియా ఈ మ్యాచ్‌గెలిచి ప్రపంచకప్‌ముందు తాము కూడా ఫామ్‌లో ఉన్నామని చెప్పాలనిచూస్తోంది. బంగ్లాపై ప్రధానప్లేయర్లు అందరికీ విశ్రాంతి ఇచ్చిన భ్హారత్ శ్రీలంకపై మళ్లీఫుల్‌టీమ్‌తో బరిలోకి దిగుతోంది. ఈమ్యాచ్‌లో కూడా భారత్‌ఫేవరేట్ అని చెప్పవచ్చు. ఈమ్యాచ్‌కు టీమిండియా ప్రధాన సమస్య అక్షర్‌పటేల్.చబంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లోగాయపడిన ఆతడు ఆసియాకప్ ఫైనల్ ఆడటం అనుమానంగా ఉంది. స్పిన్నర్లు మంచి ప్రభావంచూపుతున్న ప్రేమదాస స్టేడియంలో అక్షర్‌లేకపోవడం భారత్‌కు సమస్యే. ఆతని స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను శ్రీలంక పిలిపించారు. జడేజా కుల్దీప్‌తోపాటు జట్టులోమరోస్పిన్నర్ అవసరమనుకుంటే వాషింగ్టన్‌కు ఛాన్స్ ఉంటుంది. కెఎల్‌రాహుల్, ఇషాన్ కిషన్‌లలో ఒకరినే ఆడించి శ్రేయస్‌కు ఛాన్స్ ఇస్తారా అన్నది చూడాలి. మెడికల్‌టీమ్ అంచనాలప్రకారం శ్రేయస్ అయ్యర్‌కు రెస్ట్ బెటర్ అని తెలుస్తోంది. ఇక తుదిజట్టుపరంగాచూస్తే రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, కెఎల్ రాహుల్, షాన్‌కిషన్, హార్దిక్ పాండ్యా, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్/ వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్, జస్‌ప్రీత్‌బుమ్రాలు ఉంటారని తెలుస్తోంది.

## ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌కు వాషింగ్టన్‌సుందర్



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 ఫైనల్‌కుముందు భారత్‌కు షాక్ తగిలింది. టీమిండియా ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్‌శుక్రవారం బంగ్లాదేశ్ మ్యాచ్ సందర్భంగా గాయపడ్డాడు. గాయంతోనే బ్యాటింగ్‌చేసిన అక్షర్ ఫైనల్‌మ్యాచ్‌నాటికి ఫిట్‌గా రావడంపై అనుమానాలుండటంతో ఆతడిస్థానం భర్తీకి బిబిసిసిఐ మరో స్పిన్ ఆల్‌రౌండర్‌ను పిలిపించింది. అక్షర్‌పటేల్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకోవాలని బిసిసిఐ భావిస్తోంది. ఈనేపథ్యంలోప్రస్తుతం భారత్‌లో ఉన్న వాషింగ్టన్‌సుందర్‌ను శ్రీలంకకు రప్పించనున్నట్లు తెలుస్తోంది. ఆదివారం ఫైనల్‌మ్యాచ్ జరుగుతున్నందున హుటాహుటిన కొలంబో బయలుదేరి వెళ్లాడు. ప్రస్తుతం బెంగళూరుఎన్సీయేలో శిక్షణలో ఉన్నాడు. 23నుంచి ఏసియన్‌గేమ్స్‌లో పాల్గొంటున్న రుతురాజ్‌గైక్వాడ్ జట్టులోసుందర్‌సభ్యుడుగా ఉన్నాడు. స్పిన్‌బౌలింగ్ వేస్తూ ఎడమచేతి వాటం బ్యాటింగ్‌చేసే సుందర్‌సేవలను ఆసియాకప్ ఫైనల్‌లో ఉపయోగించుకోవాలని టీమిండియా భావిస్తోంది. ఫైనల్ జరిగే కొలంబో స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. గాయపడ్డ అక్షర్‌స్థానంలో ఆల్‌రౌండర్ సుందర్‌కు తుదిజట్టులోకి తీసుకోవచ్చని, ఆసియాకప్ ఫైనల్ ఆడినతర్వాత మళ్లీ బెంగళూరు ఎన్సీయేలో చేరతడాడు. ఏసియన్‌గేమ్స్‌కు టీమ్‌తోపాటు చైనా వెళతాడు.




## వరల్డ్‌టూర్‌చేసిన వన్డే వరల్డ్‌కప్‌ట్రోఫీ చెన్నైకి రాక

**చెన్నై:** వన్డే వరల్డ్‌కప్‌కు రోజులు సమీపిస్తున్నాయి. ప్రపంచక్రికెట్‌ఫ్యాన్స్ అందరూ మెగా టోర్నీకోసం చూస్తున్నారు. ఈ క్రమంలోప్రపంచం మొత్తం తిరిగి వచ్చిన వనల్డ్‌కప్‌ట్రోఫీని చెన్నైకి తీసుకువచ్చారు. ప్రపంచకప్ మ్యాచ్‌లు జరిగే నగరాల్లో ఈ ట్రోఫీని ప్రదర్శనకు ఉంచుతారు. ఇక్కడ ఈట్రెఓఫీని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆవిష్కరించారు. ప్రపంచకప్‌ట్రోఫీతో ఆయన కలిసి ఉన్న ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. స్టాలిన్ మాట్లాడుతూ ఈసారి ప్రపంచకప్‌ను భారత్ గెలుస్తుందని ధీమా ప్రకటించారు. మొత్తం భారత్‌లోనే జరకుగుతున్నదని, ఇలా జరగడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి అన్నారు. గతంలో వరల్డ్ కప్ ఆతిథ్య బాధ్యతలను భారత్ ఇతరదేశాలతో పంచుకుంది. కానీ ఈసారి పూర్తిగా దేశంలోనే ఈటోర్నీ మొత్తం జరుగుతుంది. అక్టోబరు ఐదునుంచి మెగా టోర్నీ మొదలవుతోంది. గుజరాత్ నరేంద్రమోడీ స్టేడియంలో మొదటిమ్యాచ్ జరుగుతుంది. గతంలో చివరి మ్యాచ్ ఫైనలిస్టులు అయిన ఇంగ్లండ్,న్యూజిలాండ్‌లమధ్యజరిగే మ్యాచ్‌తోనే మెగాటోర్నీ షురూ అవుతుంది. ఇక భారత్ జట్టు తమ తొలిమ్యాచ్‌ను ఆసీస్‌తో ఢీకొంటుంది.అక్టోబరు 8న చెన్నైలోని చేపాక్ స్టేడియంలో ఈమ్యాచ్‌జరుగుతుంది. భారత్ పాక్ మ్యాచ్ మాత్రం అక్టోబరు 14న మోడీ స్టేడియం వేదికగా జరుగుతున్నది.

## వన్డే వరల్డ్‌కప్‌కు ట్రావిస్ హెడ్ డౌటే!

**జోహాన్స్‌బర్గ్:** ప్రపంచకప్‌కు ముందు ఆసీస్ టీమ్‌కు షాక్ తగిలింది. వికెట్‌కీపర్‌ట్రావిస్ హెడ్‌కు గాయం అయింది. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న నాలుగో వన్డేలో గెరాల్డ్ కోయెట్జీ విసిరన బంతి బలంగా తాకడంతో ఆసీస్ ఓపెనర్ ఎడమచేయి ఫ్రాక్చర్ అయింది. దీనితో ఆతడు వరల్డ్‌కప్‌కు అందుబాటులో ఉండటం అననుమానంగా మారింది. ఒకవేళ వరల్డ్‌కప్ ఆడలేకపోతే ఆసీస్‌కు గట్టిదెబ్బ తగిలినట్లే. కోయెట్జీ బౌలింగ్‌లో ఫుల్‌షాట్ ఆడేక్రమంలో హెడ్ గాయపడ్డాడు. అప్పటివరకూ 11 బంతుల్లో 17 పరుగులుచేసాడు. గాయపడిన వెంటనే ఆసీస్ సిబ్బంది మైదానంలోనే ఆతడికిచికిత్స చేసారు. కానీ మరో మూడు బంతులు ఎదుర్కొన్న హెడ్ నొప్పిని భరించలేక రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. అనంతరం హెడ్‌ను ఆసుపత్రిలో ఎక్స్‌రే తీయగా చేయి విరిగినట్లు కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ చెప్పాడు. హెడ్‌చూపుడువేలికి దెబ్బతగిలిందన్నాడు. వచ్చేనెల ఐదునుంచి వరల్డ్‌కప్‌ప్రారంభం కానున్న నేపథ్యంలో హెడ్‌గాయం విషయంలోక్రికెట్ ఆస్ట్రేలియా ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఇప్పటికే స్టీవ్‌స్మిత్, పాట్‌కమిన్స్, మిచెల్‌స్టార్క్, గ్లెన్‌మ్యాక్స్‌వెల్, కామెరాన్‌గ్రీన్‌లు గాయాలబారినపడ్డారు. యాషెస్‌లో స్మిత్ మణికట్టుకు గాయంకాగా గ్రీన్ దక్షిణాఫ్రికా వన్డేలో తలకు గాయం అయింది.



## రిలయన్స్‌ను కోర్టుకు లాగిన ఒఎన్‌జిసి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ కొత్త చిక్కుల్లో పడింది. ఈ సారి ఏకంగా ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీ రంగంలోకి దిగటంతో వ్యవహారం కోర్టు మెట్లు ఎక్కింది. అంబానీకి చెందిన రిలయన్స్ అక్రమంగా గ్యాస్ దొంగిలించిందంటూ ప్రభుత్వ కంపెనీ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ కోర్టును ఆశ్రయించింది. రిలయన్స్ తన ఆధీనంలోని బ్లాక్ నుంచి అక్రమంగా పక్కనే ఉన్న ఒఎన్‌జిసి భూగర్భ గ్యాస్ బ్లాక్ లోకి బోరింగ్ చేసిందని ఆరోపిస్తూ 2014లో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. అమెరికాకు చెందిన కన్సల్టింగ్ ఏజెన్సీ కూడా ఈ సమస్యను పరిశీలించింది. ఒఎన్‌జిసి గ్యాస్ క్షేత్రాల నుంచి రిలయన్స్ తన కెజి-డి6 బ్లాక్‌కు రూ.11వేల కోట్ల విలువైన గ్యాస్ తరలిపోయిందని నిర్ధారించినట్లు అమెరికా కన్సల్టింగ్ సంస్థ నిర్ధారించింది. ఈ అక్రమానికి పాల్పడినందుకు రిలయన్స్ ప్రభుత్వానికి పరిహారం చెల్లించాలని జస్టిస్ షా కమిటీ సిఫార్సు చేసింది. అయితే 2018లో ఆర్బిట్రేషన్ ప్యానెల్ 1.55 బిలియన్ డాలర్ల పరిహారం కోసం ప్రభుత్వం చేసిన డిమాండ్‌ను తిరస్కరించింది.



ఆర్బిట్రేషన్ ఖర్చుగా అంబానీ నేతృత్వంలోని కన్సార్టియంకు 8.3 మిలియన్ డాలర్లను చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టులోని సింగిల్ జడ్జ్ బెంచ్‌ను ఈ కేసుపై ఆశ్రయించింది. గతంలో మధ్య వర్తిత్వ తీర్పును రద్దు చేయాలని కోరింది. తద్వారా రిలయన్స్ 1.729 బిలియన్ డాలర్లకుపైగా అన్యాయంగా సంపదను కూడబెట్టిందని కోర్టుకు నివేదించింది. జస్టిస్ అనుప్ జైరామ్ భంభానీ మేలో ఈ అభ్యర్థనను తిరస్కరించినప్పటికీ, ప్రభుత్వం మళ్లీ ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేసింది. అయితే ఇప్పుడ కోర్టు విచారణకు అంగీకరించింది.

## వాణిజ్యం


## ఫండ్స్ నామినేషన్‌పై సెబి డెడ్‌లైన్

**ముంబై, సెప్టెంబరు 16:** ఇన్వెస్టర్లు అందరు గుర్తు పెట్టుకోవాల్సిన గడువు ఒకటి ముంచుకొస్తోంది. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి దారులు, డీమ్యాట్ ఖాతా కలిగిన వారు నెల 30వ తేదీ నాటికి తమ పెట్టుబడుల ఖాతాలకు నామినేషన్‌ను ఇవ్వడం తప్పనిసరి. అయితే నామినేషన్ ఇవ్వాలి. లేదంటే నామినేషన్ వద్దంటూ ఆప్ట్ అవుట్ చేసుకోవాలి. లేకపోతే ఆ పెట్టుబడులకు సంబంధించి లావాదేవీలు నిర్వహించడానికి అవకాశం లేకుండా పోతుంది. ఎందుకంటే స్తంభనకు గురవుతాయి. వాస్తవానికి నామినేషన్ గడువు ఈ యేడాది మార్చి 31నే ముగిసింది. వివిధ మార్కెట్ భాగస్వాముల నుంచి వచ్చిన వినతుల మేరకు గడువు పొడిగిస్తూ సెబి నిర్ణయం ప్రకటించింది. ఆన్ లైన్‌లోనే స్టాక్ ట్రేడింగ్ అకౌంట్‌లోకి లాగిన్ అయ్యి ఇన్వెస్టర్లు సులభం గా నామినేషన్ ఇవ్వొచ్చు. డీమ్యాట్ ఖాతాలకు సంబంధించి కూడా స్టాక్ బ్రోకర్లు లేదంటే సిడిఎస్ఎల్, ఎన్ఎస్ డీఎల్ పోర్టల్‌పై నమోదు చేసుకోవచ్చు. నామినీ వద్దనుకుంటే ఆప్ట్ అవుట్ నామినేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. మ్యూచువల్ ఫండ్స్‌కు సంబంధించి క్యామ్స్ కూడా కే ఫిన్ టెక్ ద్వారా ఈ సేవలు పొందొచ్చు.




## మహిళా ఉద్యోగులకు ఏడాది వర్క్ ఫ్రం హోమ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** కరోనా మహమ్మారి తగ్గుముఖం పట్టిన తర్వాత ఉద్యోగులంతా ఆఫీసులకు రావాలని దిగ్గజ కంపెనీలు కూడా ఆదేశించాయి. కానీ ఇవేమీ పట్టించుకోకుండా సిటీ బ్యాంకు ఇండియా మాత్రం మహిళా ఉద్యోగులకు పరిమిత కాలం ‘వర్క్ ఫ్రమ్ హోమ్’ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపింది. ప్రతి స్త్రీ తల్లి అయినప్పుడే ఆ జన్మకు పరిపూర్ణత ఉంటుందని అనాదిగా వింటు న్నాం. అయితే ఆధునిక కాలంలో కొన్ని సందర్భాల్లో భార్య, భర్త తప్పకుండా ఉద్యోగం చేయాల్సి వస్తుంది. స్త్రీ గర్భధారణ నుంచి మాతృమూర్తిగా మారి పిల్లలను చూసుకోవాల్సిన బాధ్యతఉంటుంది. అలాంటి సమయంలో వారు ఆఫీసులకువెళ్లి ఉద్యోగం చేయడం చాలా కష్టంతో కూడుకున్న పని. దీనిని దృష్టిలో పెట్టుకుని సిటీ బ్యాంకు ఇండియా 12 నెలలు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశంకల్పించింది. ఇప్పటికే 6 నెలలు మెటర్నిటీ లీవ్స్ అందిస్తోంది. దానికి తోడు ఇప్పుడు సంవత్సరం వర్క్ ఫ్రమ్ హోమ్ కల్పిస్తోంది. ఇది నిజంగా మహిళలకు గొప్ప వరం అనే చెప్పాలి. మొత్తానికి మహిళా ఉద్యోగులు 21 నెలలు ఆఫీసుకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇలాంటి విధానం తీసుకువచ్చిన మొదటి కార్పొరేట్ బ్యాంకుగా ‘సిటీ బ్యాంకు’ రికార్డు సృష్టించింది. ప్రస్తుతం ఈ విధానాన్ని భారత దేశంలో ప్రారంభించి, ఆ తర్వాత ప్రపంచమంతా విస్తరిస్తామని సిటీ బ్యాంకు ఇండియా అండ్ సౌత్ ఆసియ హెచ్‌ఆర్ ఆదిత్య మిట్టల్ అన్నారు. తల్లిగా మారే మహిళ అటు కుటుంబాన్ని, ఇటు ఉద్యోగాల్ని చేసుకోవ డానికి అవకాశం అందించడం చాలా ఆనందమని వెల్లడించారు. ప్రస్తుతం సిటీ బ్యాంకులో 30వేల కంటే ఎక్కువ మంది ఉద్యోగులుంటే ఇందులో 38శాతం మహిళలున్నట్లు తెలుస్తోంది.



## హోమ్‌లోన్‌పై రూ.33 లక్షల వరకు ఆదా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** హోమ్ లోన్ ఖాతాదారులకు ఆర్‌బిఐ గుడ్‌న్యూస్ అందించింది. ఆర్‌బిఐ అమల్లోకి తేనున్న కొత్త రూల్స్‌తో ఇంటి రుణాల్లో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఫలితంగా రూ.50 లక్షల హోమ్‌లోన్స్‌పై చెల్లించే వడ్డీ రూ.33 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చని తెలుస్తోంది. గతయేడాది ఆర్‌బిఐ వరుస వడ్డీ రేట్లు పెంచుతూ వస్తున్న విషయం విదితమే. అయితే వడ్డీరేటు పెరిగినప్పుడు కస్టమర్లు నెలవారీ చెల్లించే ఈక్వేటెడ్ నెలవారీ వాయిదాల భారం నుంచి కాపాడేందుకు బ్యాంకులు టెన్యూర్ కాలాన్ని పెంచుతున్నాయి. అయితే కొన్నిసార్లు ఈ పొడిగింపులు ఎక్కువ కాలం కొనసాగడంతో రుణాలు చెల్లించే సమయంలో రుణ గ్రహీతలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో రుణగ్రహీతల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, హోమ్‌లోన్లపై రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల కొన్ని రీపేమెంట్ నిబంధనలను రూపొందించింది. అయితే ఆగస్టు 18, 2023న విడుదల చేసిన నోటిఫికేషన్‌లో హౌస్‌లోన్ తీసుకున్న రుణదాతలు ఇఎంఐని పెంచడానికి లేదా లోన్ కాలపరిమితిని పొడిగించడానికి లేదా హోల్ లోన్‌లపై వడ్డీరేట్లను రీసెట్ చేసే సమయంలో రెండు ఆప్షన్లను ఉపయోగించుకోవచ్చని ఆర్‌బిఐ సూచించింది. ఇఎంఐ, టెన్యూర్ ఇలా రెండింటిలో మార్పుకు దారితీసే బెంచ్‌మార్క్ రేట్లలో మార్పుల్ని, వాటి ప్రభావాన్ని బ్యాంకులు ఇంటి రుణాలు తీసుకునే రుణగ్రహీతలకు తెలియచేయాలి. వడ్డీరేసెట్ సమయంలో రుణ గ్రహీతలకు స్థిర వడ్డీరేటుకు మారే అవకాశం ఇవ్వాలి. ఫ్లోటింగ్ నుంచి ఫిక్స్‌డ్‌కి మారడానికి వర్తించే అన్ని ఛార్జీలు లోన్ ప్రాసెసింగ్ సమయంలో వెల్లడించాలి. రుణ గ్రహీతలకు లోన్ కాలపరిమితిని పొడిగించడానికి లేదా ఈఎంఐలలో మెరుగుదలకు ఎంపిక చేసుకునే అవకాశం ఇవ్వాలి. రుణదాతలు ఇంటి రుణంపై చెల్లించే ఇఎంఐ టెన్యూర్ కాలాన్ని పొడిగించడం వల్ల ప్రతికూల ఇబ్బందులు ఏర్పడకుండా చూసుకోవాలి. అంటే రుణాలు తీసుకునే సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకోకుండా బ్యాంకులు రుణాలకు సంబంధించిన అంశాలపై ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోకూడదు. మీరు మీ లోన్ కాలపరిమితిని పెంచుకోవాలనుకుంటే మీ లోన్ ఇఎంఐ రూ.38,765 చెల్లిస్తే, అదేలోన్ 321 నెలలు లేదా 26 సంవత్సరాల 10 నెలల పాటు కొనసాగించాల్సి ఉంటుంది. లోన్ గడువు ముగిసే సమయానికి మీ మొత్తం వడ్డీ చెల్లింపు రూ.88.52 లక్షలు అవుతుంది. ఈ సంవత్సరంలో మీరు అధిక ఇఎంఐకి బదులుగా ఇఎంఐ టెన్యూర్ కాలాన్ని పెంచుకుంటే మీరు రూ.33 లక్షల అదనపు వడ్డీ చెల్లించకుండా ఉపశమనం పొందే అవకాశం లభిస్తుంది.



## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, సెప్టెంబరు 16:** దాదాపు వారం రోజులకుపైగా తగ్గిన పసిడి ధరలు మళ్లీ రెండు రోజుల నుంచి తిరిగి పెరుగుతున్నాయి. పండుగకు కొనాలని ప్లాన్ చేసే వారికి షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి. 22 క్యారెట్ల బంగారం ధర శనివారం 10 గ్రాములకు రూ.200 మేర పెరిగింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాలైన చెన్నైలో రూ.55,300, ముంబైలో రూ.54,900, ఢిల్లీలో రూ.55,050, కోల్‌కతాలో రూ.54,900, బెంగళూరులో రూ.54,900, కేరళలో రూ.54,900, వడోదరలో రూ.54,950, జైపూర్‌లో రూ.55,050, కోయంబత్తూరులో రూ.55,300, సూరత్‌లో రూ.54,950, మంగళూరులో రూ.54,900, నాసిక్‌లో రూ.54,930, మైసూర్‌లో రూ.54,900గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.220 పెరుగుదలను నమోదుచేసింది. దీంతో చెన్నైలో రూ.60,320, ముంబైలో రూ.59,890, ఢిల్లీలో రూ.60,040, కోల్‌కతాలో రూ.59,890, బెంగళూరులో రూ.59,890, కేరళలో రూ.59,890, వడోదరలో రూ.59,940, జైపూర్‌లో రూ.60,040, కోయంబత్తూరులో రూ.60,320, సూరత్‌లో రూ.59,940, మంగళూరులో రూ.59,890, నాసిక్‌లో 59,920 రూపాయలుగా, మైసూర్‌లో రూ.59,890గా ఉన్నాయి. ఇక హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 54,900 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర 59,890 రూపాయలుగా ఉంది. అదేవిధంగా కిలో వెండి ధర 700 రూపాయలు పెరిగి 78,200 రూపాయలుగా ఉంది.



## ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: రంగ రాజన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** భారత్ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ‘అద్భుతమైన విజయం’ అని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ సి.రంగరాజన్ అన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్నటువంటి దేశ తలసరి ఆదాయాన్ని పెంచడానికి మరింత వేగంగా వృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఐసిఎఫ్ఎఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ 13వ కాన్వొకేషన్‌లో పాల్గొన్న ఆయన కొవిడ్ రషా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత భారత్ తన భవిష్యత్తు అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికలు కలిగి ఉండాలి. దీని ద్వారా వృద్ధి రేటు మరింత పెరుగుతుందని అన్నారు. 2020లో దేశ తలసరి ఆదాయానికి సంబంధించి భారత్ ర్యాంకు 197 దేశాల్లో 142గా ఉంది. మెరుగైన స్థానాన్ని పొందాలంటే వేగంగా వృద్ధి చెందడం తప్ప మారే మార్గం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న లెక్కల ప్రకారం, భారత్ రాబోయే రెండు దశాబ్దాలు, ఆ తర్వాత కూడా నిరంతరం 7శాతం వృద్ధిరేటును సాధిస్తే, దేశ ఆర్థిక వ్యవస్థ గణనీయమైన స్థాయికి చేరుతుందని, భారత్ అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ గణనీయమైన అన్నారు. కొత్త సాంకేతికతలతో ఉపాధిని పెంచడంతో పాటు బలమైన ఎగుమతి, తయారీ రంగాలను ప్రోత్సహించాలని వీటి ద్వారా 7శాతం స్థిరమైన వృద్ధి సాధ్యమయ్యే అవకాశం ఉందనిఆర్‌బిఐ మాజీ గవర్నర్ అన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.